

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 279 పేజీలు: 10+4 వెల: 6.50


అమెరికా 'సెకండ్ లేడీ' తెలుగింటి ఆడపడుచు

సెనెట్‌కు తొలిసారి ట్రాన్స్‌జెండర్ ఎన్నిక

5

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయభేరి!

# ట్రంప్. 2.0



మళ్లీ శ్వేతసౌధంలోకి అడుగిడుతున్న ట్రంప్

ఆయనకు మేజిక్ ఫిగర్ 270 దాటిన ఎలక్టోరల్ ఓట్లు

224 మాత్రమే సాధించిన కమలా హ్యారిస్

స్వింగ్‌స్టేట్లలో రిపబ్లికన్ పార్టీకే ఆధిక్యత

మరో 30 ఓట్లు కూడా ట్రంప్‌కే వచ్చే అవకాశం

2

**ట్రంప్‌కు..**

టెక్సాస్ - 40, ఫ్లోరిడా - 30, పెన్సిల్వేనియా - 19, ఒహాయో - 17, నార్త్ కరోలినా - 16, జార్జియా - 16, టెన్నిసి - 11, ఇండియానా - 11, విస్కాన్సిన్ - 10, మిస్సోరి - 10, అలబామా - 9, సౌత్ కరోలినా - 9, కెంటకి - 8, ఒక్లహామా - 7, అర్కాన్సాస్ - 6, అయోవా - 6, కన్సాస్ 6, మిసిసిపి -6, యుటా - 6, వెస్ట్‌వర్జీనియా - 4, మోంటానా - 4, ఐడహో - 4, నార్త్ డకోటా - 3, సౌత్ డకోటా - 3

**హ్యారిస్‌కు..**

కాలిఫోర్నియా - 54, న్యూయార్క్ - 28, ఇల్లినాయిస్ - 19, న్యూజెర్సీ -14, వర్జీనియా - 13, వాషింగ్టన్ - 12, మసాచుసెట్స్ - 11, మేరీలాండ్ - 10, కొలరాడో - 10, మిన్నెసోటా - 10, ఒరెగాన్ - 8, కనెక్టికట్ - 7, న్యూమెక్సికో - 5, హవాయి - 4, న్యూహ్యాంప్‌షైర్ - 4, రోడ్‌ఐలాండ్ - 4, డెలవేర్ - 3, అరిజోనా - 11, మిషిగన్ - 15

## 'పిఎం విద్యాలక్ష్మి'కి కేంద్ర కేబినెట్ ఆమోదం

### వివరాలు వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, నవంబరు 6:** విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

పిఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిస్తూ ఎఫ్‌సిఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు కేబి నెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా యేటా 22 లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూర నుంది. రూ.8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపచేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3 శాతం వడ్డీరాయితీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పిఎం విద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

# కొత్త 'ల్యాండ్ గ్రాబింగ్' చట్టం అమలు


### కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

### జిఎస్టీ చట్ట సవరణ, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ఆమోదం

### సిఆర్‌డిఎ పరిధి అదనంగా 8,352 చ.కిమీ విస్తరణ

### పిఠాపురం, కుప్పం ప్రాంతాల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

### జ్యుడీషియల్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61కి పెంపు



**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం కచ్చితంగా ప్రజాభ్యున్నతిని దృష్టిలో ఉంచుకునే తీసుకుంటామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ప్రభుత్వంలో అప్పటి అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకుపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ల్యాండ్ గ్రాంబింగ్ చట్టాన్ని నూతనంగా అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఎపి జిఎస్టీ 2004 చట్ట సవరణ, 2014-18 మధ్య నీరుచెట్టు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఆ దిశలో మంత్రి మండలి సమావేశంలో కీలకంగా నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఉదయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్యారంగం తదితర అంశాలపై సమావేశం చర్చించింది,ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అజెండా అంశాలు ఆధారంగా మంత్రివర్గంలో చర్చ సాగింది. సమావేశంలో ప్రతిపాదిత అంశాలన్నింటికి ఏకగ్రీవ ఆమోదం లభించింది. పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి శాఖలో పనులకు బిల్లులు చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది.

2014-15 నుంచి 2018-19 సంవత్సరాల మధ్య పూర్తయిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పనుల బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎపి లాండ్ గ్రాబింగ్ ప్రొటెక్షన్ బిల్లు 2024లొ కొత్త ముసాయిదా బిల్‌ను ప్రవేశపెట్టడం కేబినెట్ ఆమోదించింది.ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982బిల్లు ప్రతిపాదనపై కేబినేట్ కీలకంగా చర్చించింది.దీనిపై సమగ్రంగా ఆలోచన చేసిన తరువాత నూతన ల్యాండ్ గ్రాబియింగ్ చట్టాన్ని తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ అక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయినట్లు ప్రభుత్వం గుర్తించింది, ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల్లో భూ అక్రమణలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయని సిఎం చంద్రబాబు నాయుడు సమావేశంలో ప్రస్తావించారు. ఆ స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది,కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ బిల్లు-2024 తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం ముసాయిదాను రూపొందించింది. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆమోదించింది. ఎపి పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1984 సవరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. జ్యూడిషియల్ ఆఫీసర్లు రిటైర్మెంట్ వయసు 60 నుండి 61 సంవత్సరాలకు పెంచేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ఈ సవరణ 2024 నవంబరు 1నుండి అమలులోకి రానుంది, ఎపి గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లు 2024కు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎపి ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024 కేబినెట్ ఆమోదించిన మరో కీలక నిర్ణయాన్ని మంత్రి మండలి తీసుకుంది. దీనిలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024 కూడా ఆమోదం ఇచ్చారు. కుప్పం, పిఠాపురం ప్రాంతాల్లో ఏరియా డెవలప్మెంట్ అథారిటీలను ఏర్పాటుచేసేందుకు కేబినెట్ ఆమోదించింది. కుప్పం డెవలప్మెంట్ అథారిటీ నాలుగు మండలాలను, ఒకమున్సిపాలిటీని కవర్ >>2

## డ్రోన్ పాలసీకి మంత్రి మండలి ఆమోదం

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో డ్రోన్ పాలసీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఆ వెంటనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. రూ.1000 కోట్లు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఈ పాలసీ రూపొందించబడింది. మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంస్థ ఐదేళ్లలో చేపట్టాల్సిన లక్ష్యాలతో రూపొందించిన డ్రోన్ పాలసీ 2024-2029 ముసాయిదా పాలసీపై ఆయన పలు అంశాలను వివరించారు.

రాష్ట్రపెట్టుబడులు, మౌలిక సుదాపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్‌లు ఈ పాలసీ గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రం రూపొందిస్తున్న డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీగాఉండాలని సూచించారు దేశంలో డ్రోన్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ కేంద్రంగా ఉండేలా చూడాలన్నారు. డ్రోన్ తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే సంస్థలకు మంచి ప్రోత్సహకాలు ఇచ్చి ఈ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని చెప్పారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లును డ్రోన్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి >>2

# అమిత్‌షాతో పవన్ భేటీ



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

### రాష్ట్రంలోని తాజా పరిస్థితిపై చర్చలు

### సున్నిత అంశాలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయాలని డిప్యూటీ సిఎంకు అమిత్‌షా సూచించినట్లు సమాచారం

### మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారానికి రావాలని కోరిన అమిత్‌షా

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం పవన్ విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి ప్రత్యేక ఫ్లైయిట్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.అనంతరం ఆయన ముందుగా తీసుకున్న అప్పాయింట్‌మెంట్‌ను అనుసరించి కేంద్రమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.ఈ సమావేశంలో పవన్ కేంద్రమంత్రి అమిత్ షాతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, సహకార శాఖ నుంచి నిధుల కేటాయింపుపైతో మాట్లాడినట్లు సమాచారం.కీలకంగా అమరావతికి, పోలవరానికి నిధుల కేటాయింపు ధన్యవాదాలు తెలిపి, వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలని కోరినట్లు చెబుతున్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల అంశాలు,సామాజిక మాధ్యమాల్లో అనుచిత రాతలు వంటి అంశాల్లో చట్టాల సాకుతో పోలీసులు వారిపై స్పందించని తీరును వివరించినట్లు చెబుతున్నారు.కేంద్రం బాలికలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలపై కఠినమైన చట్టాలు తీసుకుని రావాలని కోరినట్లు తెలిపారు. >>2

## మెగా డిఎస్సీ ప్రకటన వాయిదా

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటన వాయిదా పడింది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం బుధవారం నోటిఫికేషన్స్ ఇవ్వాల్సి ఉంది.అయితే ఈ నోటిఫికేషన్‌ను ఈ రోజు విడుదల కాలేదు. అనివార్యకారణాలతో అధికారులు ఈ ప్రకటనను వాయిదా వేసారు.

మరో నాలుగైదు రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను విడుదల చేసారు.ఈ ఫలితాలు విడుదల సందర్భంలో విద్యామంత్రి నారా లోకేష్ త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. 16,423 వరకు ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా నిర్వహిస్తామని సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే వెల్లడిచేసారు.



నూతన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకి స్వామివారి చిత్రపటం బహుకరిస్తున్న ఆలయ అధికారులు

## భక్తులకు చేసే సేవ పూర్వజన్మ సుకృతం

### టిటిడి కొత్త ఛైర్మన్ బిఆర్ నాయుడు

### బాధ్యతల స్వీకరణ అనంతరం తిరుమలేశుని దర్శనం

**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నప్పటినుండే కాలినడకన తిరుమలకు వచ్చి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేవాడినని, ఇప్పుడు లక్షలాదిమంది భక్తులకు సేవచేసుకునే అరుదైన అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతమని టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్)అన్నారు.

భక్తులకుసేవచేసేందుకు మీడియాతో సహా >>2

# నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదామని సిఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైకాంగ్రెస్ పార్టీ చేస్తున్న సోషల్ మీడియా ప్రచారంపైన సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రభుత్వాన్ని కించపరిచే పోస్టులపై ఉదాసీనత తగదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మొదటిగా ప్రస్తావించినట్లు తెలిసింది. అసభ్య, అవాస్తవ పోస్టులపై ఫిర్యాదులు వస్తున్నా, కొందరు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పవన్‌కల్యాణ్ అన్నట్లు సమాచారం. అంతే కాకుండా సామాజిక మాధ్యమాల్లో తమ కుటుంబసభ్యులపైన చేస్తున్న అసభ్యకర పోస్టింగ్‌లు తట్టుకోలేని పరిస్థితి అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు స్పందిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.

జగన్ ప్రభుత్వంలో క్రియాశీలంగా వ్యవహరించిన కొందరు అధికారులే ఇప్పుడు కీలక పదవుల్లో ఉన్నారనే అంశం చర్చకు వచ్చింది, అందువలనే తాను ఈ విషయంపై స్పందించవలసి వచ్చిందని పవన్ కల్యాణ్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు. గత ప్రభుత్వం నుంచే పోలీసులు ఇలా తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత సైతం పోలీసు ఉన్నతాధికారుల వైఖరిని తప్పుబట్టారు. ఈ వ్యవహారంలో కీలకంగా >>2

## కుటుంబంలో భిన్నాభిప్రాయాలు సహజమే: వైఎస్ విజయమ్మ

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ పూర్వపు గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ మరో పర్యాయం తమ కుటుంబ వివాదాలపై స్పందించారు.కుటుంబాల్లో ఇటువంటి సమస్యలు సహజమేనని ఆమె స్పందించారు. కుటుంబంలో భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. అయితే ఆ తల్లికి కుమారుడు కాకుండా పోతాడా? కొడుక్కి అమ్మ కాకుండా పోతుందా? ఓ అన్నకు చెల్లి కాకుండా పోతుందా? చెల్లికి అన్న కాకుండా పోతాడా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. మంగళవారం ఆమె ఈ మేరకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

మా పిల్లల్ని చాలా సంస్కారవంతంగా పెంచాం. మమ్మల్ని అడ్డం పెట్టుకుని రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతగా దిగజారతారా? మా కుటుంబంపై సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారం బాధ కలిగిస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన నా కారు ప్రమాదానికి నా కుమారుడు >>2



ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో బుధవారం లిబరల్ పార్టీ నేత పీటర్ డట్టన్‌తో చర్చలు జరుపుతున్న విదేశాంగ మంత్రి జయశంకర్

# అమిత్‌షాతో పవన్ భేటీ

>> ఎపిలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగ్‌లపై పవన్ కల్యాణ్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర స్థాయిలో ఓ పరిష్కారం ఉండాలని పవన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా దాదాపు ప్రజా సమస్యలపై ఒక చిత్తశుద్ధి కలిగిన పవన్ స్పందిస్తున్న తీరుపై అమిత్‌షా డిప్యూటీ సిఎం పవన్‌కు పలు సూచనలు చేసినట్లు సమాచారం. పవన్ కొన్ని సున్నిత అంశాలను అంతర్గగత సమావేశాలకే పరిమితం చేయాలని, దీని వలన ప్రభుత్వ చిత్తశుద్ధిపై విపక్షాలు వ్యతిరేకంగా ప్రచారాస్త్రాలు సందించే అవకాశాలున్నాయని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఇదే సందర్భంగా మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారానికి పవన్ రావాల్సిందిగా అమిత్‌షా ఆహ్వానించినట్లు సమాచారం. మహారాష్ట్రల్లో పవన్ కల్యాణ్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. దీనికి తోడు తెలుగువారు అధికంగా ఉండే మహారాష్ట్ర ప్రాంతాల్లో పవన్‌ను ఎన్డీఏ కూటమికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేయాలని అమిత్‌షా పవన్‌ను ఆహ్వానించారు. పుణే, షోలాపూర్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో పవన్ ఎన్నికల ప్రచారం చేయాలని అమిత్‌షా పవన్‌ను కోరినట్లు చెబుతున్నారు. పవన్ కల్యాణ్‌కు అందుకు అంగీకరించారంటున్నారు. ఎపి లో జలజీవన్ మిషన్ అమలు, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీతో సహా పలు అంశాలను పవన్ అమిత్‌షాతో ప్రస్తావించారంటున్నారు. అమిత్‌ను కలుసుకున్న వెంటనే పవన్ ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి, చిరు సత్కారం చేసారు. జ్ఞాపికను అందించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ పాలనావ్యవహారాలు, నిధుల కేటాయింపు అంశాలపై చర్చించేందుకు అమిత్‌షాను ఢిల్లీ వెళ్లి కలుసుకోవడం ఇదే మొదటి సారి అంటున్నారు.



బుధవారం నాగ్‌పూర్‌లోని దీక్షా భూమిని సందర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# ట్రంప్.. 2.0

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయభేరి

**వాషింగ్టన్ నవంబర్ 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనవిజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ని దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. దీనితో దేశమంతా రిపబ్లికన్ల సంబరాలు మొదలయ్యాయి. హోరాహోరీగా సాగిన ఉత్కంఠపోరులో ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ గట్టి పోటీ ఇచ్చినా, కొద్ది తేడాతో వెనుకబడ్డారు. గెలుపుకు కారణమయ్యే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌కు గణనీయంగా ఓట్లు రావడంతో ఆయన విజయపథంవైపు దూసుకుపోయారు. తుది ఫలితాలు తెలియడానికి మరికొంత వ్యవధి అవసరమైనా, ఎలక్టోరల్ కాలేజి ఓట్ల ప్రకారం ట్రంప్‌కే భారీ మెజారిటీ లభించినట్లయింది. కీలకమైన ఏడు స్వింగ్ స్టేట్స్‌లో నాలుగింటిని ట్రంప్ కైవసం చేసుకోగా, మూడుచోట్ల హ్యారిస్‌కు ఆధిక్యత లభించింది. ప్రపంచ ప్రజలందరు ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్లు విజయఢంకా మోగించడంతో ట్రంప్ రెండో పర్యాయం అధికారపీఠం అధిరోహించనున్నారు. తనకు మెజారిటీ రానున్నదని తెలియగానే అమెరికా స్వర్ణయుగంలోకి ప్రవేశించబోతున్న దని ట్రంప్ వ్యాఖ్యానించడం విశేషం. ఇప్పటికి 277 ఎలక్టోరల్ ఓట్లు దక్కించుకున్న ట్రంప్‌కు మరో 30 ఓట్లు లభించే అవకాశాలున్నాయి. రిపబ్లికన్ పార్టీ 315 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకొంటుందని డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ధీమా వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష పీఠం దక్కించుకొనేందుకు కీలక స్వింగ్ స్టేట్స్‌లో జార్జియా, నార్త్‌కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఇప్పటికే ట్రంప్ ఖాతాలో పడ్డాయి. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అయిన కమలాహారిస్ 224 ఓట్లు మాత్రమే సాధించగలిగారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, వాషింగ్టన్, న్యూమెక్సికో, వర్జీనియా, న్యూజెర్సీ తదితర రాష్ట్రాలలో ఆమె ఆధిక్యత సాధించారు.

సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలాహారిస్ వెనుకంజలో ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమొక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలాహారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరోవైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిరు. ఈ విషయాన్ని ఎపి ఓట్‌కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తరఅమెరికాలో అక్రమవలసదారులు పెద్దసమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే వారికి మరణదండన విధిస్తారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్ ర్యాలీలో కూడా ఇదే హామీ ఇచ్చారు. అక్రమ వలసల నిరోధంపైనే రిపబ్లికన్లు ఏకంగా 243 మిలియన్ డాలర్లు వెచ్చించారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయ పడ్డారంటే పరిస్థితి అర్ధమవుతుంది. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌కు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలాకాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమొక్రాట్ల విధానాలను హేళనచేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీలకారణంగా తాము అవస్థలుపడ్డామని చాలామంది ఓటర్లు వెల్లడించారు.

### తెలంగాణలో ప్రారంభమైన
# సమగ్ర కుటుంబ సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు6:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికివెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లుఅతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని తెలుపుతూ సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేస్తున్నారు. 87 వేల 900 మంది సిబ్బంది సమగ్ర ఇంటింటికి సర్వేలో పాల్గొంటు న్నారు. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తైన తర్వాత ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు.

కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులవివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉప ప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. ఏంచదువుకున్నారు? ఏం ఉద్యోగం చేస్తున్నారు? ఎంత సంపాదిస్తున్నారు? మీ కులంఏంటి? తదితరమైనప్రశ్నలు ఉంటాయి. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుం టారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

### రబీ సాగుకు రైతులు సిద్ధం
# జోరుగా వరినాట్లు
## మరోవైపు గంగ నిండా నీరు, మళ్లీ మొదలైన వర్షం

**తొట్టంబేడు, నవంబరు 6 ప్రభాతవార్త:** మండలంలో అన్నదాతలు రబీ సాగుకు సిద్ధమవుతున్నారు. తూర్పుమండలాల్లో ప్రధాన కేంద్రాలుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోనే వరి పంటను సాగుచేస్తారు. గత ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు బాగానే సాగువచ్చినా గిట్టుబాటు ధర మాత్రం అంతంత మాత్రమే. ప్రస్తుతం రబీ సీజన్ గతనెల అక్టోబర్ 5 నుంచి ప్రారంభమైంది. మండలంలో వరి పంట 4425 హెక్టార్లులో ప్రస్తుతం 600 హెక్టార్లలో సాగుచేయగా, వేరుశనగ 81 హెక్టార్లుగా ఉంది. అయితే వేరుశనగ పంట మాత్రం బోనుపల్లి, చిట్టత్తూరు, కొన్ని ప్రాంతాల్లోనే సాగుచేస్తారు. ఇక మండలంలో మొత్తం అన్ని పంటలు కలిపి 4653 హెక్టార్లలోసాగుచేస్తున్నారని వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి తెలిపారు. ప్రస్తుతం కెఎన్ఎం 1638, బిపిటి 5204, ఆర్ఎన్ఆర్‌లు 15408 రకాలు పండించాలని కోరగా, వేరుశనగ పట మాత్రం ట్యాగ్ 25 విత్తనాలు మాత్రమే సాగుచేస్తారు. గత ఖరీఫ్‌లో అన్నదాతలు 1010, 1770 హెక్టార్లలో పండించగా ధరలు మాత్రం బాగానే వచ్చాయని పెట్టుబడులు ఎక్కువవుతుండగా తొట్టంబేడు మండలంలో సాధారణ వర్షపాతం 264.6 మి.మీ కాగా నవంబరు 5వతేదీ వరకు 7.1మి.మీ పడింది. ఈఏడాది సాధారణ వర్షపాతం కంటే మొత్తం 661.3 మి.మీ వర్షపాతం నమోదైంది. అన్నదాతలు సేంద్రీయ వ్యవసాయం చేస్తేనే బాగుంటుందని ఏవైనా అనుమానాలు ఉంటే వ్యవసాయశాఖ కార్యాలయంలో తెలుసుకోవచ్చని ఎఓ వివరించారు.

**గంగ కాలువ నిండా నీరు..**

గంగ కాలువ నిండా నీరు ప్రవహిస్తోంది. మండలంలో మొత్తం 104 చెరువులు ఉండగా వీటిలో 93 మైనర్ చెరువులు, 11 మీడియం చెరువులు ఉన్నాయి. 32 చెరువులు తెలుగుగంగ కాలువ పరిధిలోఉన్నాయి. ఈ చెరువుల కింద సుమారు 6వేల ఎకరాలు సాగునీరు అందుతోంది. ఇక చెరువులకుకూడా గంగకాలువగేట్లద్వారా అన్నదాతలు నింపుకుంటున్నారు. ప్రస్తుతం కార్తీక మాసంకావడంలో ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉంది. దీంతో గంగ కాలువలో నీరు తగ్గిస్తే చెరువులు తెగకుండా ఉంటాయి. చెరువుల కింద మొత్తం 9,100 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఇవి కాకుండా పెద్దకన్నలి, చియ్యవరం, రాంబట్లపల్లి, చేమూరు, మల్లిగుంట, మామిడిగుంట చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు ఇక ఎంఎల్ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాలతో గంగ కాలువ 6వ బ్రాంచి కెనాల్ ద్వారా కొండ్రాజుపల్లి చెరువుకు నీరందిస్తున్నారు.

# గాడిన పెడదాం

>> స్పందించాలని సిఎం చంద్రబాబును కోరారు. మరి కొంత మంది మంత్రులుసైతం సామాజిక మాధ్యమాలో పోస్టింగ్‌గురించి సిఎం వివరించారు. ఈసమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెలరోజుల్లో వ్యవస్థను గాడిన పెడదామని సిఎంస్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులకు ఇకపై ఉపేక్షించేది లేదన్నారు.

# సహజమే

>> జగన్‌కు ముడిపెడుతున్నారు. షర్మిల నా కూతురే కాదంటున్నారు. నా మనవల దగ్గరకు వెళితే అదోకథ. ఇంతగా వ్యక్తిత్వహననానికి పాల్పడతారా? అని విజయమ్మ పేర్కొన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలను మానుకోవాలని కోరారు.

# THE GOVERNMENT OF BODOLAND

Results of 06/11/2024

M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 698179
2nd Prize Rs.7000/- 45831
3rd Prize Rs.3500/-
05160 08344 14603 15007 32800
55294 65207 69453 80991 96929
4th Prize Rs.200/-
0577 0831 1310 2851 6233
6950 6961 7180 7252 8149
5th Prize Rs.100/-
0055 0445 2064 2463 3060
4017 4232 5629 6625 6644
6th Prize Rs.50/-
0035 1435 2599 5297 7189 8565
0135 1486 2647 5352 7290 8575
0151 1646 2650 5402 7577 8611
0228 1678 2658 5407 7662 8658
0336 1684 2662 5574 7728 8903
0488 1735 2771 5579 7735 8990
0600 1758 2943 5632 7845 9050
0813 1762 3279 5663 7892 9056
0848 2001 3554 6076 7900 9104
0907 2138 3902 6116 8014 9309
0929 2142 3909 6382 8113 9487
0936 2177 3993 6456 8194 9515
0945 2292 4082 6711 8301 9588
0971 2324 4293 6829 8316 9922
1068 2439 4437 6953 8336 9953
1169 2477 4771 7008 8391
1363 2597 5100 7113 8558

**SINGAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 474360
2nd Prize Rs.7000/- 01238
3rd Prize Rs.3500/-
14458 16263 18885 24088 41590
44714 47591 73918 86435 91363
4th Prize Rs.200/-
0993 2838 3069 4888 6708
7991 8460 9143 9544 9651
5th Prize Rs.100/-
3265 3280 3700 3807 4506
5500 6123 6482 6538 8633
6th Prize Rs.50/-
0088 1984 3854 5914 8116 9236
0325 2078 3892 5983 8178 9245
0349 2096 3895 6099 8263 9278
0403 2176 3931 6108 8314 9311
0492 2241 4136 6206 8358 9324
0583 2420 4179 6310 8373 9327
0635 2431 4216 6360 8374 9355
0743 2529 4286 6504 8435 9360
0751 2563 4717 6621 8437 9408
0845 2819 4910 6728 8445 9464
0849 2832 5031 7044 8499 9472
0899 2961 5068 7054 8518 9525
0967 2974 5326 7171 8581 9536
1008 2985 5332 7246 8691 9711
1079 3031 5804 7492 8797 9732
1408 3535 5843 7497 9043
1648 3566 5899 8099 9110

**KUIL SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 051869
2nd Prize Rs.7000/- 85250
3rd Prize Rs.3500/-
00146 01956 16824 16826 28246
45335 46251 67988 83094 98476
4th Prize Rs.200/-
2447 2803 2963 3146 3440
4157 4259 4671 5369 8216
5th Prize Rs.100/-
3046 3503 4096 4387 4951
5064 5403 6779 6937 9682
6th Prize Rs.50/-
0007 1721 3383 4507 7104 8749
0030 1748 3502 4518 7513 8833
0121 1826 3505 4763 7773 8887
0160 1899 3567 4796 7825 8900
0261 1926 3585 4850 8002 9016
0467 2087 3587 5150 8060 9148
0556 2147 3597 5331 8121 9247
0634 2368 3835 5370 8175 9293
0658 2539 3862 5526 8181 9302
0717 2600 3914 5821 8222 9594
0906 2733 3943 6089 8235 9662
0913 2777 3967 6247 8313 9694
0970 2960 4050 6308 8595 9836
0996 2994 4088 6435 8602 9924
0997 3022 4114 6474 8604 9975
1275 3079 4155 6734 8722
1492 3175 4389 7081 8747

**ROSA SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 574497
2nd Prize Rs.7000/- 16436
3rd Prize Rs.3500/-
15608 16970 23537 24650 33569
40000 70954 83731 84646 98174
4th Prize Rs.200/-
1295 2039 2275 2501 2649
3905 4506 6923 7851 9785
5th Prize Rs.100/-
1265 2828 2992 3501 4611
6536 7453 8790 9357 9678
6th Prize Rs.50/-
0004 1540 3659 5401 7154 8627
0097 1583 3715 5410 7215 8845
0129 1752 3792 5735 7380 8938
0189 1935 4062 5874 7428 9020
0437 2019 4234 5881 7467 9051
0581 2031 4264 6024 7515 9103
0602 2273 4275 6333 7549 9208
0621 2540 4288 6338 7567 9217
0671 2626 4355 6388 7681 9409
0870 2683 4789 6427 7721 9413
0974 2821 4810 6770 7731 9424
1029 2892 4893 6796 7787 9518
1069 2893 4930 6949 7912 9609
1239 2939 5090 6971 8029 9741
1267 2976 5265 7079 8064 9866
1276 3028 5309 7098 8429
1509 3425 5310 7119 8570

**KUMARAN SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 826430
2nd Prize Rs.7000/- 98364
3rd Prize Rs.3500/-
00414 08018 21376 22374 39350
70167 70540 72216 87120 88269
4th Prize Rs.200/-
0470 0522 0733 1263 2449
6016 6193 7678 7730 9163
5th Prize Rs.100/-
2039 3058 4050 4778 5741
6195 7283 8010 8133 9142
6th Prize Rs.50/-
0027 1415 3213 5013 6860 8517
0028 1426 3250 5203 7025 8619
0177 1474 3280 5515 7039 8651
0318 1593 3699 5530 7116 8730
0382 1730 3707 5581 7151 8806
0494 1758 3876 5730 7181 8857
0712 1907 4026 5782 7185 8880
0739 1995 4048 5822 7448 9171
0960 1997 4087 5844 7480 9202
0971 2018 4101 6319 7636 9561
1054 2045 4116 6320 7810 9569
1116 2208 4125 6397 7970 9794
1178 2282 4188 6436 8121 9893
1233 2349 4189 6439 8152 9926
1256 2437 4463 6495 8163 9991
1299 2852 4470 6521 8283
1312 3017 4645 6848 8307

**VISHNU SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 276676
2nd Prize Rs.7000/- 32413
3rd Prize Rs.3500/-
13920 22251 24775 37115 43170
43356 52830 56031 58056 86344
4th Prize Rs.200/-
0011 1699 1911 3004 3371
3672 5966 6028 7302 8004
5th Prize Rs.100/-
0626 0758 1563 2275 2652
2914 2953 7829 8248 9049
6th Prize Rs.50/-
0173 1997 3972 5419 6915 8494
0259 2038 4238 5427 7012 8729
0474 2080 4337 5492 7029 8842
0547 2129 4410 5894 7042 8911
0584 2223 4508 6116 7350 9155
0591 2283 4546 6246 7497 9353
0666 2402 4638 6248 7581 9531
0828 2528 4657 6327 7617 9581
0870 2944 4694 6357 7668 9603
0910 3000 4797 6407 7708 9734
1032 3111 4820 6451 7720 9754
1520 3646 4973 6498 7724 9883
1539 3652 5053 6579 8028 9931
1590 3711 5060 6798 8224 9981
1727 3869 5247 6815 8286 9992
1853 3890 5301 6873 8350
1885 3927 5331 6908 8377

# THE GOVERNMENT OF BODOLAND

Results of 06/11/2024

M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 976352
2nd Prize Rs.7000/- 21598
3rd Prize Rs.3500/-
05353 13466 33499 34914 40028
50849 66959 71474 74936 99862
4th Prize Rs.200/-
3807 4066 4373 5377 6103
6872 7036 7220 8580 8788
5th Prize Rs.100/-
1385 3538 4603 6762 7334
7338 7468 8180 8246 8837
6th Prize Rs.50/-
0022 1395 4040 5891 7467 8821
0138 1464 4327 6005 7757 9003
0168 1540 4386 6045 7798 9064
0228 1902 4450 6055 7899 9174
0384 1949 4478 6192 7915 9207
0564 1995 4506 6395 7923 9331
0565 2068 4706 6464 8070 9351
0646 2171 4847 6519 8081 9527
0650 2263 5100 6564 8138 9689
0678 2267 5230 6759 8147 9733
0733 2379 5258 6805 8225 9737
0898 2698 5344 6903 8302 9752
0920 2764 5389 6926 8392 9792
0924 3355 5465 7248 8467 9889
1028 3415 5480 7332 8514 9970
1235 3439 5555 7367 8703
1257 3500 5736 7416 8754

**THANGAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 197849
2nd Prize Rs.7000/- 81895
3rd Prize Rs.3500/-
15061 17807 22596 24949 31932
40809 59283 69261 78694 95496
4th Prize Rs.200/-
0344 1236 1688 1725 4893
5440 5630 7103 9191 9547
5th Prize Rs.100/-
0520 2930 5308 5513 5751
5754 6975 9589 9713 9966
6th Prize Rs.50/-
0175 1574 3353 5262 7037 8543
0260 1680 3381 5488 7118 8621
0284 2184 3474 5557 7281 8742
0433 2420 3540 5578 7495 8835
0447 2430 3666 5589 7593 9018
0564 2510 3739 5744 7711 9069
0648 2722 3878 5829 7737 9107
0835 2772 3995 5915 7840 9113
0904 2875 4159 6062 7908 9148
0956 2922 4164 6192 7955 9316
0980 3053 4253 6239 7973 9520
1078 3082 4385 6268 8065 9734
1156 3157 4596 6411 8231 9751
1168 3175 4838 6449 8239 9786
1299 3206 4941 6623 8249 9958
1375 3273 5103 6747 8425
1404 3297 5214 6751 8516

**ABBLE SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 345638
2nd Prize Rs.7000/- 67997
3rd Prize Rs.3500/-
00147 05103 30453 55928 57781
60008 83880 85218 96600 98907
4th Prize Rs.200/-
0641 0727 3900 4190 4580
5510 6149 6418 8053 8358
5th Prize Rs.100/-
0150 1729 2249 2900 3384
3705 5627 5730 5854 5941
6th Prize Rs.50/-
0030 1483 3403 4897 6819 7878
0039 1585 3449 5021 6880 8324
0168 1698 3528 5127 6905 8758
0420 1726 3736 5240 6979 8809
0582 1852 3967 5272 7021 8899
0611 1930 3968 5438 7068 8918
0649 2107 4017 5494 7107 9159
0700 2129 4018 5529 7130 9232
0718 2164 4436 5681 7222 9312
0836 2367 4491 5697 7226 9497
0842 2492 4513 5954 7443 9516
0894 2717 4527 6014 7472 9674
0982 2797 4537 6108 7674 9905
1313 2827 4592 6318 7716 9916
1335 2955 4631 6372 7733 9964
1359 3004 4664 6479 7751
1459 3385 4848 6745 7829

**NALLANERAM SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 619819
2nd Prize Rs.7000/- 91823
3rd Prize Rs.3500/-
13710 25508 38660 49208 59261
66641 72484 78086 95583 98265
4th Prize Rs.200/-
0779 0956 1119 1647 4989
5693 5764 6772 7106 9576
5th Prize Rs.100/-
1258 1721 2665 3512 4074
4636 5816 6671 9336 9522
6th Prize Rs.50/-
0107 2100 3884 5391 6591 8713
0397 2124 4047 5466 6775 8730
0451 2161 4050 5651 6846 8741
0500 2264 4053 5727 6955 8778
0748 2425 4075 5743 6996 8910
1085 2432 4204 5774 7136 8967
1110 2503 4235 5837 7282 9017
1202 2526 4395 5989 7331 9048
1340 2583 4397 6036 7631 9056
1382 2760 4599 6147 7655 9144
1520 2866 4610 6194 7733 9212
1552 3169 4673 6210 7792 9233
1592 3184 4724 6293 7893 9497
1631 3375 4773 6441 8167 9677
1783 3457 4902 6548 8285 9857
1879 3489 5065 6560 8431
1921 3622 5326 6583 8478

**SWARNALAXMI SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 494673
2nd Prize Rs.7000/- 83957
3rd Prize Rs.3500/-
13653 28894 31606 44557 52817
67834 71165 85622 89770 91547
4th Prize Rs.200/-
0761 0871 4047 4986 5367
6124 7873 8295 8533 9861
5th Prize Rs.100/-
0255 0746 3026 3626 3788
5681 7029 8422 9479 9759
6th Prize Rs.50/-
0012 1426 3683 6171 8351 9369
0052 1825 3885 6186 8354 9376
0077 1906 4027 6333 8362 9436
0242 2038 4183 6386 8393 9462
0260 2082 4455 6577 8425 9468
0272 2141 4495 6587 8435 9505
0280 2169 4992 6621 8443 9554
0394 2267 5122 6667 8565 9578
0472 2311 5353 6718 8622 9689
0479 2607 5532 6722 8665 9796
0598 2894 5539 6746 8807 9846
0607 3017 5548 6819 8818 9896
0639 3120 5647 6941 8856 9900
0677 3334 5689 7067 8867 9943
0979 3402 5756 7157 9078 9952
1056 3657 5899 7390 9171
1344 3682 6005 7745 9277

**LION SERIES Dr No:19**
1st Prize Rs.100000/- 725735
2nd Prize Rs.7000/- 18356
3rd Prize Rs.3500/-
17462 28645 39716 41704 56732
69564 72342 86374 91076 99365
4th Prize Rs.200/-
0376 2028 4164 4392 4882
5340 6619 7686 7885 8336
5th Prize Rs.100/-
2250 4778 5412 6057 6143
6567 7476 8683 9022 9841
6th Prize Rs.50/-
0079 2083 3202 5626 7295 8849
0149 2107 3365 5682 7573 8965
0154 2130 3431 5725 7596 9130
0195 2145 3499 5783 7628 9149
0374 2150 3735 5818 7654 9186
0479 2205 3842 5930 7661 9213
0669 2391 4377 6139 7695 9219
0727 2417 4469 6349 7711 9255
0758 2468 4503 6366 7774 9340
1043 2499 4555 6556 7980 9373
1062 2549 4558 6702 8076 9516
1403 2897 4667 6721 8145 9650
1464 3014 4679 6975 8229 9825
1679 3080 4808 7003 8415 9871
1765 3086 5134 7102 8560 9930
1895 3123 5186 7168 8587
2016 3141 5428 7220 8799

# పూర్వజన్మ సుకృతం

>> ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని ఆయన కోరారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు సేవచేసుకునే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యంగా కల్పించేలా, రానున్న రోజుల్లో ఏలాంటి కార్యాచరణ అమలుచేస్తే బావుంటుందనే ఆలోచన చేస్తామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి 54వ ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్‌నాయుడు బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు.

తొలుత క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ వరాహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠం 1 క్యూకాంప్లెక్స్ నుండి ఆలయ మహా ద్వారం వద్దకు వచ్చారు. ఇక్కడ టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఛైర్మన్ ఆనందనిలయంలోనికి వెళ్ళారు. అక్కడ శ్రీవేంకటేశ్వరస్వామిమూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్ శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహుకరించారు. 2025 నూతన సంవత్సరం క్యాలండర్, డైరీలను అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుమలలో గతనెలలో జరిగిన దేవదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించి భక్తుల నుండి అభినందనలు అందుకున్న టిటిడి అధికారులను ప్రత్యేకంగా నూతన ఛైర్మన్ నాయుడు అభినందించారు.

# మంత్రి మండలి ఆమోదం

>> తగిన పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల రంగంలో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేలా పాలసీలో విధాన రూపకల్పనలుండాలన్నారు. డ్రోన్ తయారీ సేవల రంగానికి సంబంధించి ఎపిలో ఒక మంచి వాతావరణం ఉండేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వీలైనన్ని చోట్ల వీలైనంత మేర డ్రోన్ సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో డ్రోన్లు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై ఆయా శాఖల్లో అవగాహన కల్పించాలని తద్వారా ఆ శాఖలు కూడా డ్రోన్ల వినియోగాన్ని పెంచుకోవడానికి దోహదపడాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ల రంగానికి సంబంధించి రీసెర్చి అండ్ డెవలప్‌మెంటు పరంగా కూడా ఏపీలో తగిన అనుకూల వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు. ఒక మంచి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా డ్రోన్ తయారీ పరిశ్రమలన్నీ కూడా ఎపి వైపు చూసేలా చేయొచ్చనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దేశంలోనే డ్రోన్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చేయాలని ఆ దిశగా కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. డ్రోన్ పాలసీ 2024-29 వరకు అమలులో ఉండే విధంగా రూపొందించబడింది. ఈ రంగంలో 40వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఎపి ఉంటుంది. డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లు ఉంటుంది. 25వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో 20రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసారు

# చట్టం అమలు

>> చేస్తూ స్థాపించబడింది. సిఆర్డీఎ పరిధి విస్తరణను మంత్రి మండలి చేసింది. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, పల్నాడు జిల్లాలకు చెందిన 92 గ్రామాలు, బాపట్ల జిల్లా 62 గ్రామాలను తిరిగి సిఆర్డీఎ పరిధిలోకి చేర్చేలా కేబినెట్ నిర్ణయించింది. మంత్రి మండలి తాజా నిర్ణయంతో సిఆర్డీఎ (క్రీడా) పరిధి అదనంగా 8,352 చదరపు కిలో మీటర్లుకు పెంచినట్లు అయింది. సిఆర్డీఎ పరిధిలో పల్నాడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి 154 గ్రామాలు కలుస్తాయి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ను విద్యార్థుల కళాశాల బ్యాంకు అకౌంట్లో నేరుగా జమ చేయాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయడం సాధ్యం అవుతుంది. 2024 జూన్ 24 నుండి అక్టోబరు 23 వరకు తీసుకున్న మంత్రివర్గ నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులపై కేబినెట్‌లో చర్చ జరి గింది. మంత్రి మండలిలో చర్చించిన ప్రతి అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుంటున్నామన్నారు.

# వారం - వర్జ్యం

తేది : 07-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
షష్ఠి రా. 12.35
పూర్వాషాఢ ఉ.11.46
వర్జ్యం : రా. 7.52-9.29
దు.ఉ.10.05-10.51, 2) మ.2.39-3.25
శుభసమయం: ఉ.7.50-8.30
2) సా.3.30-4.30
రాహుకాలం - మ.1.30-3.00

# వార్తాఫలం

**మేషం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. వాహనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఏర్పడుతాయి.

**వృషభం:** రాజకీయ, కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మిథునం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వ్యవహారాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** ఆరోగ్యం వాహనాల విషయంలో తొందరపాటు వద్దు. మెలకువ పాటించండి. స్వల్పధనలాభం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం మంచిది. మిత్రుల నుండి కీలక సమాచారం.

**తుల :** వివాహ యత్నాలు సాగిస్తారు. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. కుటుంబ సమస్యలు చికాకుపరుస్తాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.

**మకరం:** రహస్య విషయాలు బయటపడి మనస్తాపం పొందుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కుంభం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో చురుకుగా పాల్గొంటారు. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మీనం :** నూతన ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వర్రాతో బోర్లపడిన ఎస్పీ



**సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రులపై అసభ్యకరంగా పోస్ట్ పెట్టారన్న ఆరోపణలతో వర్రాను అదుపులోకి తీసుకున్న చిన్నచౌకు పోలీసులు**

**41 నోటీసుతో అరెస్టు చేసి వదిలేసిన వైనం**

**ఎంపీ అవినాష్‌రెడ్డి ఫోన్‌తో వదిలేశారన్న ఆరోపణలు?**

**సస్పెన్షన్‌కు గురైన చిన్నచౌకు సీఐ తేజోమూర్తి**

**4 నెలలు గడవక ముందే బదలీ వేటు పడ్డ ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

**ఇన్‌ఛార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**

**కడప క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితలపై అసభ్యకర పోస్టులు పెట్టారన్న నెపంతో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసి వదిలేసిన వైనంలో జిల్లా ఎస్పీ బొక్కా బోర్ల పడ్డాడు. వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసి ఎలాంటి చర్యలు తీసుకోకుండా కకేవలం 41 నోటీసుతోనే సరిపెట్టారన్న నెపంతో రాష్ట్ర అధినాయకత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. 24 గంటలు గడవకముందే ఎస్పీపై వేటు పడింది. ఆయన్ను బదిలీ చేస్తూ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ఉత్తర్వులుజారీ చేశారు. ఈ మేరకు ఆయన్ను డీజీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన స్థానంలో ఎవరినీ నియమించకపోగా ఇన్‌ఛార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును ప్రభుత్వం తాత్కాలిక ఎస్పీగా నియమించింది. ఈ డ్రామా వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. పులివెందులకు చెందిన వర్రా రవీంద్రారెడ్డి పులివెందులలోని నారాయణ స్కూలు సమీపంలోని మైత్రీ లేఅవుట్‌లో నివాసం ఉంటున్నాడు. ఈయన స్వస్థలం వేముల మండలం. అయితే వైసీపీలో సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి అనితలపై గతంలో ఈయన సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టాడన్న ఆరోపణలపై కేసు నమోదైంది. స్వయానా సీఎం, డిప్యూటీ సీఎంలపై పోస్టులు పెట్టినా పోలీసులు పట్టించుకోకపోవడంతో అధినాయకత్వం సీరియస్ అయింది. పార్టీ ఆదేశాల మేరకు అతన్ని రవీంద్రారెడ్డిని జిల్లా ఎస్పీ ఆదేశాలతో చిన్నచౌకు సీఐ తేజోమూర్తి వారి సిబ్బంది మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అయితే అతనిపై కేసులు పెట్టి చర్యలు తీసుకోకుండా కేవలం 41 నోటీసుతోనే విచారించి వదిలేశారన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుపై బదిలీ వేటు పడింది. ఈ వ్యవహారంలో చిన్నచౌకు సీఐ తేజోమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది. దీనికి సంబంధించి పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫోన్ చేసి రవీంద్రారెడ్డిని వదిలేయాల నడంతోనే సీఐ తేజోమూర్తి అతన్ని వదిలేశాడని తెలుస్తోంది. సాక్షాత్తు సీఎం డిప్యూటీ సీఎంలపై పోస్టులు పెట్టినా చర్యలు ఏంటని పలువురు ప్రశ్నించడంతో పాటు కిందిస్థాయి వారు పార్టీ కోసం ఎన్నో కేసులు పెట్టించుకొని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడిన కార్యకర్తల మాటేంటని ఎస్పీపై టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. అంతేకాకుండా సోమవారం జరిగిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు బలంగానే ఆయనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తి ఇన్‌ఛార్జి మంత్రికి ఆయనపైన తమ గోడును వినిపించారు. తమ మాట వినకపోవడంతో పాటు గతంలో తమపై దాడులు చేసి కేసులు పెట్టిన వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని పలువురు ఎమ్మెల్యేలు ఆరోపించారు. ముఖ్యంగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన అంజాద్‌బాషా సోదరుడు తనను మహిళ అని కూడా చూడకుండా అసభ్యపదజాలంతో దూషించి తన ఇంటిపై దాడి చేస్తానని బెదిరించిన విషయంలో ఫిర్యాదు చేసినా ఎస్పీకి చీమకుట్టినట్లు కూడా లేదని ఇన్‌ఛార్జి మంత్రి ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. 24 గంటలు గడవకముందే రవీంద్రారెడ్డి విషయంలో ఎస్పీ ప్రవర్తించిన తీరు తీసుకున్న నిర్ణయంపై ఎట్టకేలకు ఎస్పీ ఈతతంగంలో బోర్లా పడ్డాడు. ఆయనతో పాటు సీఐ తేజోమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది. సీఐ గతంలో బదిలీపై వస్తున్న తరుణంలో పలు ఆరోపణలు వినిపించాయి. ఈయన అవినీతి తారా స్థాయికి చేరిందని అతనికి ఇక్కడ సీఐగా ఎలా ఇస్తారని గత ప్రభుత్వానికి చెందిన ఓ పత్రికలో ఇతనిపై పలు రకాల కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ ప్రస్తుత తెదేపా నాయకుల అభ్యర్థనతో తేజోమూర్తికి చిన్నచౌకు పీఎస్‌లో పోస్టు దక్కింది. అయినప్పటికీ ఆయన వైసీపీ నాయకులకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు ఆరోపనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులను కూడా మంగళవారం ఉదయం స్థానిక రూరల్ పీఎస్‌లో ఉంచి సాయంత్రం విచారించి ఆయనను వదిలేశారు. ఈ వ్యవహారంలో ఎస్పీకి బదిలీతో పాటు చిన్నచౌకు సీఐ తేజోమూర్తి సస్పెన్షన్‌తో ముగిసింది.

# కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సుకు ఎంపీ పురందేశ్వరి



కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో ఎంపీ పురందేశ్వరి

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సదస్సులో చర్చిస్తున్న అంశాలపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి జరుపుకోవడం ఎం తో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారిత కోసం మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశంలో చేపడుతున్న సానుకూల కచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సద స్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని ఆమె పేర్కొన్నారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్‌లో పాల్గొని 11న స్వదేశానికి తిరిగి రానున్నారు.

# విజయనగరం స్థానిక సంస్థల వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన అప్పలనాయుడు



పార్టీ నేతల,కార్యకర్తల సమావేశంలో వైఎస్ జగన్

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం స్థానిక సంస్థల వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడిని ఆ పార్టీ నేత వైఎస్ జగన్ ప్రకటించారు. విజయనగరం జిల్లా వైకాంగ్రెస్ పార్టీ నేతల సమావేశంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన అప్పల నాయుడు 4సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. పార్టీ నాయకులు వ్యక్తం చేసిన ఏకాభిప్రాయాన్ని అనుసరించి శంబంగిని అభ్యర్ధిగా నిర్ణయిం చమన్నారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత బొత్సకు అవకాశం కల్పించా మన్నారు. ఈసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన అప్పల నాయుడు పార్టీ నేతలంతా బలపరిచినందున ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. అనుభవం, సామాజిక వర్గం రీత్యా అప్పలనాయుడు పేరు ప్రకటించామన్నారు. అప్పలనాయుడు అనుభవజ్ఞుడు సీనియర్ అయి నందున అందరి గౌరవాన్ని పొందుతారన్నారు. సమిష్టి కృషితో విశాఖపట్నం ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచామని వెల్లడించారు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని కూడా అదే స్ఫూర్తితో గెలుచుకోవాలన్నారు. విజయనగరం జిల్లాల్లో స్థానిక సంస్థలకు చెందిన మొత్తం ప్రతినిధుల సంఖ్య 753 అని ఇందులో 592 మంది వైఎస్సార్సీ స్థానిక సంస్థల ప్రతినిధులుగా గెలుపొందిన వారు ఉన్నారన్నారు. ఇక సమావేశంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగ్‌లపైన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. ఎవ్వరో పెట్టిన పోస్టింగ్‌లపై తమ పార్టీ కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం దారుణ మన్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తా మన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, పార్టీలో న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

# మందకృష్ణ వినతిపత్రంపై సిఎం చంద్రబాబు సానుకూలం



**విజయవాడ, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బుధవారం కలిశారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ సహా పలు అంశాలపై సిఎంకు వినతిపత్రం సమర్పించారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని సిఎం చంద్రబాబు మంద కృష్ణకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ స్టేట్ ప్రెసి డెంట్ ఎలీషా మాదిగతో పాటుపలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతిని కాపాడడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి

## ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి

**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 6 ప్రభాతవార్త:** ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి అన్నారు. బుధవారం న్యూఢిల్లీలో జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కను




బుధవారం న్యూఢిల్లీలో జాతీయ సెమినార్‌లో ప్రసంగిస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్రష ఉపాధ్యక్షులు వాబ యోగి

మరుగవుతున్న ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన తెలిపారు. సమాజానికి దూరంగా నాగరికత ప్రపంచానికి దూరంగా కొండల్లో కోనల్లో జీవిస్తున్న ఆదివాసీలు వారి యొక్క ఆచార వ్యవహారాలపై ప్రభుత్వాలు అధ్యయనం చేయాలని వారు సంస్కృతిని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు జీవన విధానం మెరుగుపరిచే విధంగా ఉండాలని వారికి కావల్సిన మ్యూజియం, ఇన్వెస్టెమ్మెంట్స్ పరికరాలు ప్రభుత్వం అందజేయాలని, అడవుల్లో కొండల్లో స్వేచ్ఛగా జీవించే ఆదివాసీల మనుగడకు ఎటువంటి ఆటంకం కల్పించకూడదని అప్పుడే ఆదివాసీల స్వేచ్ఛాయుతంగా తమ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడగలుగుతారని ఆయన తెలిపారు. ఆదివాసీలు వారంతా ఆదిమానవులకు పోలి ఉన్నవాళ్లు మూల వాసీలు వారు సంస్కృతి సాంప్రదాయాలు ఏ మతానికి సంబంధం లేదు. ఆదివాసీల జీవన విధానం ఒక ప్రత్యేకత కలిగి ఉంది. ఇవాళ ఆదిఆసీల మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లు కోసం అగ్ర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానం చేయడంవల్ల నిజమైన ఆదివాసీలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని భవిష్యత్తులో ఆదివాసులకు మ్యూజియంలో చూడవల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలని చెప్పి జాతీయ సెమినార్‌లో వాబ యోగి నొక్కి చెప్పారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సెమినార్‌లో ప్రొఫెసర్స్ బి.కె.పాణిగ్రాహి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఐఐటి ఢిల్లీ, ప్రొఫెసర్ ధర్మేంద్ర రౌత్‌లాల్ బహుదూర్ శాస్త్రి, నేషనల్ సాంస్క్రిట్ యూనివర్శిటీ న్యూఢిల్లీ, గంగా సహాయ్ మీనా అసిస్టెంట్ ప్రొఫెసర్ సీ.ఐ.ఎల్.జె.ఎస్.యు పాల్గొన్నారు.

# ఇండో-యుఎస్ సంబంధాలు మరింత బలోపేతమవ్వాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే ప్రక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదట పదవీ కాలంలో ఇండో యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేతమయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింపజేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్ర బాబు పేర్కొన్నారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ట్రంప్‌కు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారందర్నీ బాలకృష్ణ అభినందించారు.

# మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఎదురుదెబ్బ బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీఎంపీ నందిగం సురేశ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తుళ్లూరు మండలం వెలగపూడిలో 2020 డిసెంబర్‌లో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లు రువ్వుకున్న ఘటనలో వెలగపూడికి చెందిన మరియమ్మ మృతి చెందారు. ఆమె కుటుంబం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో తుళ్లూరు ఠాణాలో కేసు నమోదు చేశారు. ఈ కేసులో నందిగం సురేశ్‌ను పోలీసులు 78వ నిందితుడిగా చేర్చారు. బెయిలు మంజూరు చేయాలని చేసిన అభ్యర్థనను గుంటూరు కోర్టు తోసిపుచ్చడంతో ఆయన హైకోర్టును ఆశ్రయిం చారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సురేశ్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఉండ్రాజవరం మండలంలో వారం వ్యవధిలో

# 12 మంది అగ్ని బాధిత మృతులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలో గత వారం రోజుల వ్యవధిలో అగ్ని సంబంధిత ప్రమాదాల వల్ల 12 మంది మృతి చెందడం జరిగింది. అక్టోబర్ 30వ తేదీ బుధవారం పసలపూడి గ్రామంలో సాయి ఫైర్ వర్క్స్‌లో పిడుగు పడటం వల్ల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఐదుగురు చికిత్స నిమిత్తం ఏలూరు ఆశ్రమం హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన రోజున వేగిరోతు శ్రీవల్లి (36), గుమ్మడి సునీత (35), మృతి చెందారు. హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న విప్పర్తి వెంకటేశ్వరరావు (50), నవంబర్ 2వ తేదీన మృతి చెందారు.కడియం కుమారి (48), శీలం లక్ష్మి (47), 4వ తేదీన, మందలంక కమలరత్నం (47), 5వతేదీన చుక్క పెద్దింట్లు (45), 6వతేదీ బుధవారం మృతి చెందారు. క్షతగాత్రులు అందరూ వరుసగా మృతి చెందడం దురదృష్టకరం. ఇదిలా ఉండగా దీపావళి రోజున గురువారం వెలగదురు గ్రామంలో యాతం వెంకటరత్నం (31), టపాసులు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు చేతిలో పేలి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నవంబర్ 1వ తేదీ శుక్రవారం మృతి చెందాడు. నవంబర్ 4వ తేదీ సోమ వారం తెల్లవారుజామున తాడిపర్రు గ్రామంలో ఫ్లెక్సీ కడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై బొల్లా వీర్రాజు (26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ (20) అనే నలుగురు యువకులు మృతిచెందారు. ఈ విధంగా ఉండ్రాజవరం మండలంలో వారం రోజులు వ్యవధిలో వరుసగా అగ్ని సంబంధిత ప్రమాదాలు వలన 12 మంది మృతి చెందడం జరిగింది. ఇలా మండలంలో వరుస అగ్ని సంబంధిత మరణాలు సంభవించడం ఒక దురదృష్టకర సంఘటనగా మిగిలింది.



సమస్యలు పరిష్కరించాలంటూ కలక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు, అరెస్టు చేస్తున్న పోలీసులు

# పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

## మంత్రి వర్గంలో విద్యా రంగ సమస్యలపై చర్చించాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు

**అనంతపురం, నవంబరు 6 ప్రభాతవార్త బ్యూరో:** పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. కొద్దిసేపు విద్యార్థి సంఘం నాయకులు పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఓతూరు పరమేష్, సిద్దులు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంలో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారాలోకేష్ హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు అవుతున్నా పెండింగ్‌లో ఉన్న 3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయలేదన్నారు. దాంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు తెచ్చి కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా కెవిఎస్ఆర్.జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనాలు నిర్మించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు అమలు చేయలేదని ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3వేలకు పెంచానలి, మండల కేంద్రాల్లో ఏపి మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తల్లికి వందనం కింద ఇస్తానన్న 15వేల రూపాయలు వెంటనే విడుదల చేయానలి డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేసి పిజి చదివి విద్యార్థులందరికీ ఫీజు రీయెంబర్స్ మెంట్ వర్తింప చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఛలో అసెంబ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ స్పందిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, మ ఇగిలిన సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్, అధికారులతో రెండు రోజుల్లో చర్చలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.టి.రమేష్, రజిత, బంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు శంశీ, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకటేష్, రాచపల్లి సూర్య ప్రకాష్, శివ, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు సోము, గణేష్, మహేష్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'పంచ్ ప్రభాకర్'పై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ.సీఎం పవన్ కల్యాణ్‌పై దూర్భాషలాడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పెట్టిన ప్రభాకర్‌రెడ్డి చీనేపల్లి అలియాస్ పంచ్ ప్రభాకర్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసారు. విజయ వాడ మొఘల్రాజుపురానికి చెందిన డి.రాజు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. పంచ్ ప్రభాకర్ తన ఛానల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ.సీఎంపవన్ కల్యాణ్‌ల ఫోటోల ను పెట్టి అసభ్యంగా తిడుతూ పోస్టింగ్‌చేసాడు. వి.బాయి జయంతి అనే ఎక్స్ సామాజిక మాధ్యమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ.సీఎం పవన్‌కల్యాణ్‌లను మార్ఫింగ్‌చేసి అనుచిత పోస్టు లను పెట్టాడు. సాదిరెడ్డి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వి.బాయి జయంతిపై కేసును నమోదుచేసారు. డీ.సీఎం పవన్ కల్యాణ్‌పై ఎక్స్ లో అసభ్యకరంగా పోస్టులుపెట్టిన వ్యక్తిపైనున్న పోలీసులు కేసు నమోదు చేసారు. ఈకేసులో పాతపాయకాపురానికి చెందిన జనసేననాయకుడు రాధా కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# దుర్గమ్మ హుండీ ఆదాయం రు.2కోట్ల 83లక్షలు

## 11 నుండి భవానీ దీక్షల ప్రారంభం

## వైదికయుక్తంగా కార్తీకమాస పూజలు



హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబరు 6, ప్రభాతవార్త:** ఈనెల 11 నుండి భవానీ దీక్షాపరుల మాలధారణలు ప్రారంభవుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్థమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 కలశజ్యోతి మహోత్సవం, డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**హుండీ లెక్కింపుల్లో రు.2కోట్ల 83లక్షలు:** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించగా రు.2కోట్ల 83లక్షల 53వేల ,460లు లభించినట్లు డిప్యూటి ఇఓ రత్నరాజు తెలిపారు. మొత్తం 15 రోజులకు గాను వచ్చిన ఈ నగదుతో పాటు బంగారం 431 గ్రాములు, వెండి 6కెజిల 450 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు 324, యుఎఇ 25దిర్హమ్స్, ఇండోనేషియా 30వేల రూపాయలు, యూరప్ 10 యూరోలు, ఒమన్ 1 రియాల్ 400 బైంసాలు, కెనెడా 40 + 200డాలర్లు, సౌదీ 6 రియాల్స్, ఇంగ్లాండ్ 30 డాలర్లు, ఆస్ట్రేలియా 25 డాలర్లు, కతార్ 144 రియాల్స్ ఆన్‌లైన్ ద్వారా రు.89,633లు కానుకలు లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీసులు, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు బుధవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చుఅని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.


**దుర్గమ్మ సన్నిధిలో తోలుబొమ్మలాట:** దుర్గమ్మ ఆలయంలో బుధ కాకినాడకు చెందిన శ్రీ సాయి నిలయం చర్మ చిత్రకళా ప్రదర్శన కమిటీ వారితో తోలుబొమ్మలాట ప్రదర్శన నిర్వహించారు.



సహస్రదీపాలంకరణ సేవలో భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

# ద్రాక్షారామంలో మహిళా అఘోరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామిని మహిళ అఘోరి నాగ సాధు దర్శించుకున్నారు. అఘోరిని చూసేందుకు ప్రజలు తరలి వచ్చారు. ఆమె రాకతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం ద్రాక్షారామం నుంచి కాకినాడ శ్రీ పీఠంకు వెళ్లారు.



వార్త

ఒక వ్యక్తి పేదరికాన్ని సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదనగాని, ఆదాయం గాని కాదు. అతడి ఆదాయానికీ, ఖర్చుకీ మధ్యలో ఉన్న వ్యత్యాసమే.

-డేనియల్

# 'ప్రైవేటు'కు రక్షణ ఛత్రం!

ప్రైవేట్ ఆస్తులపై ప్రభుత్వాల అధికార పరిధి అంశంపై సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తాజాగా చారిత్రాత్మక తీర్పు నొకదానిని వెలువరించింది. ఇలాంటి తీర్పులు స్వాగతించదగినవి. సామాన్య ప్రజానీకాన్నుంచి వేర్వేరు కారణాలతో ప్రభుత్వ అవసరాల పేరిట ప్రభుత్వాలు స్వాధీనం చేసే భూములకు నష్ట పరిహారం ఇచ్చినా, సరైన పద్ధతులు పాటించనప్పుడు అవి చెల్లుబాటు కావు. 'ప్రైవేటు ఆస్తి సమాజ వనరు' కాదని సాక్షాత్తు సుప్రీంకోర్టే స్పష్టం చేశాక ప్రైవేట్ ఆస్తులకున్న రక్షణ స్థాయి ఏమిటో అర్థమవుతుంది. ప్రైవేట్ యాజమాన్యాలకు చెందిన ఏ ఆస్తినైనా నష్టపరిహారం చెల్లించినా ఉమ్మడి ప్రయోజనాల నేపథ్యంలో సర్కారు వారు స్వాధీనం చేసుకోలేరు. ప్రస్తుత సమాజ అవసరాలు, జాతి శ్రేయస్సు దృష్ట్యా తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే ప్రైవేట్ ఆస్తులు సహజ వనరులా? సమాజ వనరులా? అనే మీ మాంసను తేల్చిచెప్పడంలో ఉన్నత ధర్మాసనం విశేషమైన కసరత్తే చేసింది. 8:1 మెజార్టీతో తీర్పు వెలువడింది. 193 పేజీల తీర్పులో రాజ్యాంగ అధికరణం 39(బి), 31(సి) నిబంధనలపై చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ స్పష్టతనిచ్చారు. 1950లో అప్పట్లో జాతీయికరణ ప్రధానంగా ఉంటే ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహారణ కీలకంగా పరిణమిస్తోంది. అలాంటప్పుడు కొత్త భాష్యాల కోసం న్యాయస్థానాలు ఆలోచించాల్సిందేనని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. తొమ్మిది మంది న్యాయమూర్తులుండే ధర్మాసనంలో ఒక న్యాయమూర్తి సుధాంశు ధూలియా మాత్రం సమాజ ఉమ్మడి వనరులు, ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల విషయంలో మెజార్టీ సభ్యుల అభిప్రాయంతో ఏకీభవించలేదు. ప్రైవేట్ ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులేనన్న జస్టిస్ కృష్ణయ్యర్ 1978లో ఇచ్చిన తీర్పులోని అంశాలను, ఆలోచనలను ఈ ధర్మాసనం విభేదించింది. ఆనాటి పరిస్థితుల రీత్యా రాజ్యాంగ అధికరణం 39(బి) మేరకు కృష్ణయ్యర్ తీర్పు చెప్పగా ప్రస్తుత ధర్మాసనం మాత్రం మారిన కాలమాన పరిస్థితుల రీత్యా ఆనాటి భాష్యాలు చెల్లవని తీర్పు పాఠంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. వ్యక్తిగత ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాకపోయినప్పటికీ రాజ్యాంగ అధికరణం 31 (సి) ప్రకారం చట్టపరంగా రక్షణ ఉంటుంది. అందుకే ప్రైవేటు ఆస్తులను సమాజ ఉమ్మడి వనరుగా భావించలేమని ప్రధాన న్యాయమూర్తి తన తీర్పు పాఠంలో వివరించారు. వ్యక్తిగత ఆస్తుల విషయంలో జస్టిస్ బి.వి నాగరత్న ఉమ్మడి వనరులు, ప్రభుత్వ అధికారాల విషయమై జస్టిస్ కృష్ణయ్యర్ వాదనను వ్యతిరేకించరాదని మాత్రమే చెప్పారు. సుధాంశు ధూలియా మాత్రం సంజీవ్ కోక్, జస్టిస్ చిన్నపరెడ్డిలు గతంలో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టడం తగదని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరివర్తన చెందిన దశలో కాలదోషం పట్టిన సిద్ధాంతాల అన్వయం సరిపోదని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 1977లో రంగనాథరెడ్డి వర్సెస్ కర్ణాటక కేసులో ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులను సామాజిక ఆస్తుల పేరిట సేకరించే అధికారం ప్రభుత్వాలకు లేదని 4:3మెజారిటీతోరాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. దీనిని ఆసరాగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల మీద ప్రభుత్వానికి పరోక్షంగా అధికారం దఖలుపడింది. అయితే తాజా పరిస్థితుల దృష్ట్యాఎలాంటి ప్రైవేట్ ఆస్తినైనా ఉమ్మడి ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు ఏమేరకు ఉంటుందనే విషయంపై సుప్రీం న్యాయమూర్తులు తర్జనభర్జనపడ్డారు. చివరికి అందులోనూ మినహాయింపులుంటాయని ధర్మాసనం స్పష్టీకరించడంతో ప్రైవేట్ ఆస్తులకున్న రక్షణ తక్కువేమీ కాదని తేలింది. ఈ తీర్పుతో రాజకీయ కక్షతో పాలకులు చేసే వ్యక్తిగత భూస్వాధీన చర్యలకు రాజ్యాంగ రక్షణ ఉందనేది స్పష్టమైంది. దీంతో అలాంటి అనుచిత చర్యలకు అడ్డుకట్ట వేసినట్లే. ప్రైవేట్ ఆస్తులను ఉమ్మడి ప్రయోజనాల సాకుతో స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదన్నది సుప్రీంకోర్టు తీర్పు సారాంశం. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రైవేట్ ఆస్తుల సేకరణపై ప్రభుత్వానికి హక్కు ఉంటుందని జస్టిస్ కృష్ణయ్యర్ తీర్పు ఇచ్చారని, ఇప్పటి పరిస్థితులకనుగుణంగా తాజా తీర్పు సబబేనని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. అంతేతప్ప కృష్ణయ్యర్ ఆర్థిక సిద్ధాంతం రాజ్యాంగ విశాల స్ఫూర్తికి హానికరమని జస్టిస్ వైవి చంద్రచూడ్ విమర్శించడాన్ని ఆమె తప్పుపట్టారు. ముంబాయిలోని పురాతన భవనాలపునరుద్ధరణ అంశంపై ఏర్పడిన మీమాంసపై ప్రభుత్వ జోక్యం చేసుకున్న కేసులో రెండు దశాబ్దాల తర్వాత ఈ తీర్పు వెలువడడం విశేషమే. కాగా దేశంలోని ఆర్థిక సంస్కరణల కారణంగానే ఆనాటి భావనలు తాజాగా మారినందున ఈ రకం కొత్తభాష్యానికి అవకాశమేర్పడింది. ఈ తీర్పులోని అంశాలపై విభిన్న వాదనలు ప్రస్తుత కాలానుగుణంగా చేసినవే. ఈ తీర్పు నేపథ్యంలో సమాజహితం, ఉమ్మడి ప్రయోజనాలు, సామాజిక పంపిణీ నిమిత్తం ఏ ప్రైవేట్ ఆస్తినైనా స్వాధీనం చేసుకునే అధికారాన్ని ప్రభుత్వం కోల్పోతుంది. అయితే కొన్ని మినహాయింపులున్నాయనే క్లాజ్‌ను బట్టి పరోక్షంగా ప్రభుత్వం తమ ఆలోచనలు, అవసరాలకనుగుణంగా ప్రయివేటు యాజమాన్యంలోని భూసేకరణ చేయవచ్చు. కాగానష్టపరిహారం విషయంలో ఆ ఆస్తి గల యజమానుల్ని సంతృప్తి పరచాల్సి ఉంటుంది. 39(బి) ప్రకారం కొన్ని ప్రైవేటు ఆస్తులు మాత్రం సామాజిక వనరులు, సమాజ హితం పరిధిలోకి వస్తాయి. అలాంటి నిర్దిష్ట అవసరాలకైతే ప్రభుత్వాలు ఆయా ఆస్తులను సేకరించవచ్చు. తీర్పు వలన ప్రైవేట్ ఆస్తులుగల యాజమానులకు కొంత ఊరడింపే!



ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నీ వినియోగించుకోవడమే వివేకం.

మహాత్మాగాంధీ



కష్టానికీ సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.

వివేకానందుడు

## ప్రజావాక్కు



### మంత్రులు చురుకుగా పని చేయాలి!

గత ప్రభుత్వబాధ్యతారాహిత్య పాలనతో పోలీసు శాఖతో సహా అన్ని రాష్ట్రప్రభుత్వశాఖల్లో అలసత్వం ఆవహించింది. ఐ.ఎ.ఎస్. ల నుంచి గ్రామ సచివాలయ కార్యదర్శి వరకు జవాబుదారీ తనం లోపించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంశాఖ పనితీరుపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తపరిచారు. వారి వ్యాఖ్యలు సహేతుకమైనా బహిరంగంగా అలా స్పందించడం సరికాదు. ప్రభుత్వ పాలనలో మంత్రులందరికీ సమిష్టి బాధ్యత ఉంది. ఏమైనా లోపాలు ఉంటే క్యాబినెట్ సమావేశంలో చర్చించుకోవాలి. పలు గ్రామాల్లో ఇప్పటికీ కలుషిత నీరు సరఫరా అవుతాంది. పలువురు అతిసార వ్యాధిన పడి ఆసుపత్రుల పాలవుతున్న వార్తలు వస్తున్నాయి. ఈ దుస్థితికి ఎవరిని తప్పు పట్టాలి? వేదికలపై నుంచి విమర్శలు, ఆదేశాలతో సమస్యలు పరిష్కారం కావు.

-గరిమెళ్ల రామకృష్ణ,ఏలూరు, ఏలూరు జిల్లా

### తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనా పాలనా చూడాల్సిన కొడుకులు తల్లిదండ్రుల అవసరం తీరాక, ఆస్తి పంపకాలు అయినతరువాత ఇక తల్లితండ్రులతో పనేముంది అని వారిని భారంగా భావించి వదిలించుకుంటున్నారు. అసలు తమ పుట్టుకకు కారణమై విద్యాబుద్ధులు నేర్పిన తల్లిదండ్రులకు తోడుగా నిలవాల్సిన తనయులు బాధ్యత మరచి మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్న కన్న తల్లిదండ్రులను పసిపిల్లలుగా సాకే వారే అసలైన బిడ్డలు, అలాంటివారినే భగవంతుడు మెచ్చుతాడు అని తెలుసుకుంటే బాగుంటుంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### తూకాలలో మోసాలు ఆగేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలోభారీ మోసాలు జరుగుతున్నాయి. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టెతూకం బాట్లు కిలో వుండడంలేదు. ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### విధి నిర్వహణలో లోపాలు

ఈ మధ్యన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓసభలో మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడంలో అలసత్వం చూపిస్తున్నారని పోలీసుల మీద విరుచుకుపడ్డారు. మూడేళ్ల పాపను మానభంగం చేసి చంపేసిన కిరాతకులను అరెస్టు చేయడానికింత సంకోచం ఎందుకని ప్రశ్నించారు. కులం, మతం, నేరస్తులకుండవని గట్టిగా చెప్పారు. నేనే హోమ్ మినిష్టరయితే ఈ పరిస్థితులు ఇంకోలా ఉండేవన్నారు. ప్రస్తుత హోమ్ మంత్రి గారినుద్దేసించి అలసత్వం కూడదని సలహాయిచ్చారు. దీన్ని తప్పుగాభావించి అప్పుడే కొంతమంది వ్యతిరేక వ్యాఖ్యానాలుచేసారు. సి.యమ్. చంద్రబాబు నాయుడు కూడాకొంతమంది మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.ల విధినిర్వహణలో లోపాలను సరిచేసుకోవాలని సూచించడం జరిగింది. అదే విధంగా పవన్ కళ్యాణ్ కూడా సూచన చేయడం జరిగింది.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### పనిచేయని చట్టాలెందుకు?

ఉపా వంటి అతి క్రూరమైన చట్టం ఇంకా ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు ఎందుకని అది మనిషి స్వేచ్ఛను కాలరాస్తుంది ట్రయల్ లేకుండా ఎన్ని రోజులైనా మనిషిని నిర్బంధించే హక్కు ప్రభుత్వానికి ఉన్నదా అనేది అడగవలసిన అవసరం అయిన ప్రశ్న చూడండి ఉపా పేరుతో అనుమానాల ఆధారంగా మనుషులను నిర్బంధించడం ,లేదా చికిత్స కల్పించకపోవడం జీవించే హక్కును స్వేచ్ఛ పూరిత హక్కును సంచార స్వేచ్ఛను అక్రమ శిక్షలకు వ్యతిరేకంగా రక్షణ వంటి అంశాలను వారికి దూరం చేయబడుతున్నాయి. ఒక స్తాన్‌స్వామి, సుధా బరత్వాజ్, షామా సేన్‌గౌతమ్ వంటి వారిని అక్రమంగా శిక్షించడమే కాకుండా ఈ అక్రమశిక్షలవల్ల స్తాన్‌స్వామి చనిపోయారు.

-భారత అవినాష్, జనగామ

### ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

ప్లాస్టిక్ కవర్ల వాడకం పూర్తిస్థాయిలో తగ్గలేదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్లాస్టిక్ కవర్‌ల వాడకం తగ్గాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను తయారు చేసే కంపెనీలను పూర్తిగానిషేధించాలి. వాటి స్థానంలో బట్టసంచుల, జూట్ బ్యాగులు తయారు చేసే ఫ్యాక్టరీలను ఎక్కువగా ప్రోత్సహించాలి. అలాగే మహిళా సంఘాలద్వారా బట్టసంచులుతయారు చేయించాలి. ప్లాస్టిక్‌వాడేదుకాణాలపై చర్యలుతీసుకొని జరిమానావిధిం చాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కొరత!

**ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈవిధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిననిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.**



మోటె చిరంజీవి

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారత దేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి, ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. సరస్వతీ మాత కొలువై ఉండేటువంటి యూనివర్సిటీలలో చదువుకోవడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. దానికి ప్రధాన కారణం నిధుల కొరత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికిసరిపైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు వారి భావాజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసిన ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం అనేక అల్లర్లతో అట్టుడికిపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. రాష్ట్రంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పూర్వ వైభవాన్ని, ప్రతిష్టను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించినటువంటి నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్ ) 2024 ర్యాంకింగ్ లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికిని ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్‌పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024 లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్‌నెహ్రూ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొర నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలున్నాయి. ప్రస్తుతం చేసిన స్కిల్ యూనివర్సిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు కలిపి 2024, 2025 బడ్జెట్లో కనీసం రూ.1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదనేటువంటి విమర్శలున్నాయి.



విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోను లేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడంవల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులులేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. గతంలో బడ్జెట్‌ను గనుక చూస్తే 2017-2018 లో రూ.420 కోట్లు, 2018-2019లో రూ.210కోట్లు, 2019-2020లో రూ.480.52కోట్లు కేటాయించగా, 2020-2021 బడ్జెట్‌ను పరిశీలిస్తే రూ. 536.36 కోట్లు కేటాయించగా నిర్వాహణకు ఇచ్చింది మాత్రం రూ. 533.36 కోట్లు. 2023-2024లో రూ. 835.94 కోట్లు ప్రతిపాదించి, రూ.784.64 కోట్లు కేటాయించగా, ఈ యేదాది రూ. 500 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో ఉస్మానియా, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ.100 కోట్లు చొప్పున కేటాయించగా మిగిలిన రూ.300కోట్లు ప్రతిపాదించారు. నిర్వహణ పద్దు కింద రూ.956.34కోట్లను ప్రతిపాదించారు. ఇందులో ఉస్మానియాకు రూ.492కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ. 134.94 ,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రూ.17.95 కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.42.09 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.43.37 కోట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి రూ. 30.77 కోట్లు, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ. 14.31 కోట్లు, పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.11.74 కోట్లు, జేఎన్టీయూకు రూ.52.69కోట్లు, జేఎన్ఏ ఫైన్ఆర్ట్స్‌కు రూ. 28.75 కోట్లు కేటాయించారు. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడంవల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ట మసకబారుతుంది. ఈ విధంగా అరకొర నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంవల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో మనవిశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ల చరిత్ర కలిగి ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5వేలకు పైగానేఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండి పడింది. ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈవిధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదిశగా తగిననిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి. ●

# నవజాత శిశు సంరక్షణకు చర్యలు ఏవి?

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశుఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే"ను ప్రతి ఏటా 07 నవంబర్‌న ప్రపంచవ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశుమరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశుసంరక్షణ దినం పాటించడం జరుగుతోంది. ఈ యేడాది శిశు సంరక్షణ దినం 2024 థీమ్‌గా మన భవిష్యత్తును రక్షించుకుందాం (ప్రొటెక్టింగ్ అవర్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సం రక్షణ దినం వేదికగా పిల్లలభద్రత, క్రమపద్ధతిలో పెంపకం, నవజాత శిశుహక్కులను కాపాడడం, అన్నిరకాలైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించడం లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలి. తల్లితండ్రులు ఆదర్శజీవన విధానాలను పాటించడం, పిల్లల నిద్రను నియంత్రించడం, సమయానుకూలంగా పాలు పట్టించడం, చిన్నారుల భౌతిక క్రియలకు లేదా ఆటలకు ఆస్కారం ఇవ్వడం, పోషకాహారం అందించడం, వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా తీసుకొని పాటించడం లాంటి టిప్స్ పాటిస్తే నేటి శిశువులు రేపటి ఆరోగ్యకరతరంగా మారతారని నమ్మాలి. తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని




తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధపడితే ఏ తల్లితండ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షలవరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసు పత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమ యాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశుమరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకుతగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతియేటా నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. తల్లి ఆరోగ్య ప్రభావం పిల్ల లపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచడం, శిక్షణ పొందిన మంత్ర సానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువునువెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యంచేయించడం, ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాదివరకు తల్లిపాలతోనే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లితండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా శిశు సంరక్షణ దినం" వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. శిశు సంరక్షణదినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం, మన చిన్నారుల ఉజ్వలభవితకు అవసర పోషణనిద్దాం. ●

# దళిత బంధు పథకం కొనసాగేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దళితుల ఆర్థిక పురోగతి కోసం ప్రవేశ పెట్టిన "దళిత బంధు పథకం" కొనసాగేనా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. దళిత బంధు పథకం ఉన్నట్టా లేనట్టా అన్న భావన ఆ వర్గాల్లో నెలకొంది. ఆర్థికంగా చితికిపోయి జీవన స్థితిగతులలో మార్పు నోచుకొని దళితులు, దళిత శ్రామిక కులాల్లో వెలుగు నింపేందుకు గత ప్రభుత్వం హట్టహాసంగా దళిత బంధు పథకం ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఉపాధి ఉద్యోగావకాశాలు లేక శ్రమను నమ్ముకొని బ్రతుకు బండి లాగుతున్న దళితులకు ఉపాధి కల్పించేందుకు గత ప్రభుత్వం 10 లక్షల ఆర్థిక సహాయానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 మాసాలు గడిచిన దళిత బంధు పథకం అమలు చేస్తామని విధాన ప్రకటన చేయలేదు. పథకం కొనసాగేనా అన్న అనుమానాలు బలంగా వ్యక్తం అవుతున్నాయి. 2021 హుజారాబాద్ ఎన్నికల నేపథ్యంలో దళితులు ఎక్కువగా వున్న క్రమంలో దళిత బంధు పథకం పేరుతో పథకాన్ని ప్రవేశ పెట్టింది. దళితుల సాధికారితే లక్ష్యంగా చెప్పుకుంటూ ప్రతి దళిత కుటుంబానికి 100 శాతం గ్రాంటుతో రూ 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. 2021-22, 2022-2023 ఫిబ్రవరి నాటికి 38వేల 328 కుటుంబాలకు దళిత బంధు పథకం క్రింద రూ.10లక్షల లబ్ది చేకూరింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 59 కులాలు ఎస్.సి. జాబితాలో ఉన్నాయి. జనాభాలో 23 శాతం ఉండేగా, 15శాతం రిజర్వేషన్లు అమలు అవుతోంది. అయ్యావార్లు దాసరి, బంబాల, కాటికాపరులు, గుర్రలవాళ్లు, మాదిగ బైండ్ల, డక్కలి, దొమ్మరి, పాముల, సింధు మాదిగ, వంటి దళిత కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి దయనీయ జీవితాలు సాగిస్తున్నారు. 80 లక్షల మంది దళితులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్లు అంచనా. ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశపెట్టిన రాజకీయ ప్రయోజనం ఉంటుందని దళితుల ఆత్మ గౌరవం పెరగాలంటే 'భూమిని జాతీయం' చేయాలని భారతరత్న రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ ఏనాడో పేర్కొన్నారు. 118 నియోజక వర్గాల్లో 1110 దళిత కుటుంబాల చొప్పున అంటే 1,29,800 కుటుంబాలకు ఈ పథకం క్రింద రూ



10 లక్షలు అందిస్తామని గత ప్రభుత్వం ప్రటించింది. కాని ఎప్పటిలోగా అందిస్తామన్న విషయంపై నాటి ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. రెండవ దశలో 8శాతం దళిత కుటుంబాలకు లబ్ది చేకూరుస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. 17 లక్షల దళిత కుటుంబాలకు లబ్ది చేకూరాలంటే ఎన్ని ఏళ్లు పడుతుందో ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 17 లక్షల 700 కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్లో కేటాయించింది. అన్ని కోట్లు కేటాయించిన దళిత బంధు పథకం కింద దళితులు రూ. 10 లక్షలు లబ్ది చేకూరలేదు. దళితులకు 10 లక్షల లబ్ది చేకూరగా ప్రజా ప్రతినిధులు 30 శాతం దండుకున్నారన్న ఆరోపణలు అప్పట్లో బలంగా వినిపించాయి. 27 ఎప్రిల్ 2023జరిగిన విస్తృత సమావేశంలో పాల్గొన్న నాటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్.కొందరు శాసన సభ్యులు 30శాతం తీసు కున్నట్లు తన దృష్టికి వచ్చిందని బహాటంగా ప్రకటించారు. పథకం దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టినప్పటికీనఈ లక్ష్యాలు పూర్తిస్థాయిలో సాధించలేదని చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ 9న అధికారాన్ని చేపట్టింది. 10 నెలలు గడిచిన దళితబంధు పథకాన్ని కొనసాగిస్తామని దళితుల ఆర్థిక పురోభివృద్ధికి పాటు పడుతామని అధికారికంగా ప్రకటన చేయలేదంటే పథకం అమలుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో 17,700 కోట్లు కేటాయించినా దళితులకు 10 లక్షల అందచేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 తాత్కాలిక బడ్జెట్‌ను గత ఫిబ్రవరిలో ప్రవేశ పెట్టినప్పటికి దళిత బంధు పథకం కోసం కేటాయింపులు చేయలేదు. జూలై 23 నుంచి ఆగస్టు 2 వరకు జరిగిన అసెంబ్లీ సమా వేశాల సందర్భంగా 2024-25సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు కోసం నిధులు కేటాయించలేదు. దీంతో పథకం అమలు కొనసాగే పరిస్థితి కనిపించడం లేదన్న ఆందోళనలో మునిగిపోయారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న 18 వేల కోట్ల రూపాయల ఆదాయం జీత భత్యాలకు అప్పుల వడ్డీలకు ఇతర సంక్షేమ పథకాల అమలు కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నెల వస్తుందంటే నిధులు ఎలా సమాకూర్చుకోవాలన్న ఆందోళన ప్రభుత్వ పెద్దలకు తలనొప్పిగా మారింది. దళితబంధు పథకం అమలుపై నీలి నీడలు అలుముకున్నాయి. దళిత బంధు కొనసాగేనా తమ జీవితాల్లో వెలుగులు నిండేనా అనుమానాలు ఆ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. ●

# అమెరికా 'సెకండ్ లేడీ' తెలుగింటి ఆడపడుచు

## ఉపాధ్యక్షుడు కానున్న జెడి వాన్స్ 'ఆంధ్రా అల్లుడు'

### ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయభేరితో ఎపిలో ఆనందోత్సాహాలు



**వాషింగ్టన్, నవంబర్ 6:** అమెరికాకు 47వ అధ్యక్షుడిగా రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టనున్నారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ వ్యవహరించనున్నారు. అంటే ఆంధ్రా అల్లుడు అగ్రరాజ్యానికి ఉపాధ్యక్షుడు కానున్నారన్నమాట. ఆయన భార్య ఉష తెలుగమ్మాయి కావడం ఇందుకు నేపథ్యం. ఆమె అమెరికాకు సెకండ్ లేడీగా వ్యవహరించబోతున్నారన్నమాట. ఒహాయో రాష్ట్ర సెనేటర్‌గా జెడీ వాన్స్‌ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ట్రంప్ ఎంపి చేసుకున్నప్పటి నుంచే ఉష పేరు మార్మోగింది. ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం వేళ ఆమె పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. తల్లి లక్ష్మి మాలిక్యులర్ బయాలజీ, బయో కెమిస్ట్రీరంగ నిపుణురాలు. ప్రస్తుతం ప్రొఫెసర్‌గా విధులు నిర్వరిస్తూనే శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో కీలకమైన అడ్మినిస్ట్రేటివ్ పదవిలో ఉన్నారు. తండ్రి రాధాకృష్ణ క్రిష్ చిలుకూరిగా అందరికీ పరిచయం. ఆయన ఏరో స్పేస్ ఇంజనీర్, యునైటెడ్ టెక్నాలజీస్ ఏరోస్పేస్ సిస్టమ్స్ ఏరోడైనమిక్స్ స్పెషలిస్ట్‌గా పనిచేశారు. ఆపై కాలిన్స్ ఏరోస్పేస్‌లో అసోసియేట్ డైరెక్టర్‌గానూ వ్యవహరించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టి పెరిగారు. యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీపొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. న్యాయ సంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. పటిష్టమైన విద్యా నేపథ్యమున్న ఆమె యేల్ విశ్వవిద్యాలయంలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గా, యేల్ లా జర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. నాలుగేళ్లపాటు అదే విశ్వవిద్యాలయంలో ఆమె అనేక కార్యక్రమాల్లోచురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్ వింగ్, లిబ రల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జెడివాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జరగడం విశేషం. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలబడ్డారు. ఒహాయో సెనేటర్‌గా పోటీచేస్తున్నసమయంలో ప్రచారంలో ఉష కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను దీటుగా తిప్పికొట్టారు. తన కెరీర్‌లో అడుగడుగునా వెన్నుతట్టే తన అర్ధాంగి తన మనసుకు తనకంటే లోతుగా చదవగలదని ఓ పాడ్‌కాస్ట్‌షోలో చెప్పుకొచ్చారు వాన్స్.



డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీకరచాలనం (ఫైల్)

# కంగ్రాట్స్ మై ఫ్రెండ్..

## డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది. ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్లుగా భారత్, యుఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచశాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు. ఇదిలా ఉంటే ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అదిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజతలు తెలియచేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను అని అన్నారు.

# నిరుద్యోగులకు టోకరా

## ఇద్దరిని అరెస్టుచేసిన సిఐడి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** విదేశాల్లో మంచి వర్సిటీలలో ఉన్నత చదువులతో పాటు బడా కంపెనీల్లో ఉద్యోగాల పేరిట అమాయకుల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేసి, బిచాణా ఎత్తేసిన హైదరాబాద్‌కు చెందిన గోల్‌మాల్ కంపెనీకి చెందిన ఇద్దరు మోసగాళ్లను సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. నగర శివార్లలోని బాచుపల్లికి చెందిన ఘంటా అనిల్ కుమార్, ఘంటా సునీల్ కుమార్, కొట్టు సాయి మనోజ్ శుభం, వంశీ, చీకటి నవ్యశ్రీ తదితరులు హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి విజయవాడ, ఢిల్లీలలో 'అబ్రాడ్ స్టడీ ప్లాన్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టన్సీ' పేరిట కార్యాలయాలు ఏర్పాటు చేసి మాల్టా సహా పలు దేశాలలో మంచి వర్సిటీలలో చదువులతో పాటు బడా కంపెనీల్లో మంచి వేతనంతో కూడిన ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకు చెందిన వంద మంది నుంచి ఐదు లక్షల రూపాయలు మొదలుకుని అంత కన్నా ఎక్కువగానే వసూలు చేసి వారిని నిండా ముంచారు. వీరిని నమ్మిన కరీంనగర్‌కు చెందిన కమలాకర్ ఎనిమిది లక్షల రూపాయలు చెల్లించి మోసపోయాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు మొదట స్థానిక పోలీసులు కేసు నమోదు చేయగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించారు. ఈ కేసులో నిందితులు ఎ3గా వున్న గంటా సునీల్ కుమార్, ఎ12గా వున్న చీకటి నవ్యశ్రీలను సిఐడి అధికారులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రూ.16 కోట్ల ఇంజక్షన్!

**కోల్‌కతా, నవంబరు 6:** అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన దిన్‌ముమహ్మద్ అనే చిన్నారి గత కొద్దికాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యువ్యాధితో బాధపడుతున్నాడు.

చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్న ప్పుడే అతని చేతులు, కాళ్లు కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చో వడం కష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్ల నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఎ.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధానలక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది.

# దేశవ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు

## రైల్వే పెన్షనర్లకు గొప్ప వరం

### ప్రచార సామాగ్రిని విడుదల చేసిన పిఎఫ్ఎ వివేకానంద

**గుంతకల్లు రైల్వే,నవంబరు 6,ప్రభాతవార్త :** భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మద్య రైల్వే, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్, పెన్షనర్లు వెల్ఫేర్) సహకారంతో తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో ఈ నెల 1 నుండి 30వ తేదీ వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 3.0ని నిర్వహిస్తున్నట్లు తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రధాన ఆర్థిక సలహాదారు యస్ వివేకానంద తెలిపారు. ఇందుకు సంబంధించి పింఛన్‌దారులకు అవగాహన కల్పించేందుకు నిమిత్తం దక్షిణ మద్య రైల్వే రూపొందించిన సందేశాత్మక ప్రచార సామాగ్రిని పోస్టర్లు, బ్యానర్లను ఆయన తన సహచర అధికారులు పి కోటేశ్వర్‌రావు, డిసి దివాకర్‌లతో కలిసి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యానర్లు, పోస్టర్లు పింఛన్‌దారుల సమాచారం కోసం బ్యాంకులు, పోస్టాఫీసులు, పెన్షనర్స్ అసోసియేషన్‌ల వద్ద ఇందుకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ప్రదర్శిస్తున్నామన్నారు. పించనుదారులు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లను సక్రమంగా సమర్పించడానికి అనుకూలంగా కొంతమంది బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని కేటాయించడం ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ల సమర్పణను ప్రోత్సహించడానికి బా ్యంకులు, పోస్టాఫీసులకు లేఖల ద్వారా సూచనలను పంపామని తెలిపారు.



డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచార సామాగ్రిని విడుదల చేస్తున్న తెలుగు రాష్ట్రాల రైల్వే పిఎఫ్ఎ వివేకానంద

పెన్షనర్లు తమ పెన్షన్ పంపిణీ కార్యాలయాలకు పెన్షనర్లు వ్యక్తిగతంగా వెళ్లకుండానే లైవ్ సర్టిఫికేట్ ఆధార్, ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియ ద్వారా "ఫేస్ అథెంటిఫికేషన్" ద్వారా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చన్నారు.

# ఎల్ఎంవి లైసెన్స్‌తో రవాణా వాహనాన్ని నడపొచ్చు

## స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 6:** లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీంకోర్టు ఓ కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవి లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వ్యాపారం చేసుకునే వ్యక్తులు, ఆటోలు, క్యాబ్‌లు నడిపే వారు ఎల్ఎంవి లైసెన్స్‌తో 7,500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటెల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ట బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవి లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టేసింది. మోటారు వాహనాల చట్టం కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7,500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహ నాలను నడపాలనుకునే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. ఇది డ్రైవర్ల జీవనోపాధికి సంబం ధించిన సమస్య కాబట్టి చట్టానికి సవరణలు తీసుకువచ్చి వారికి ఒక మార్గాన్ని చూపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ సవరణలు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లోఉన్నాయని అటార్నీజనరల్ ఆర్.వెంకట రమణి న్యాయస్థానానికి తెలియజేశారు. సరైన సమయంలో వాటిని నోటిపై చేస్తామన్నారు.

# సెనెట్‌లోకి తొలిసారి ట్రాన్స్‌జెండర్



**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓ ట్రాన్స్‌జెండర్ చరిత్ర సృష్టించారు. సెనేట్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. తొలిసారి అధికారికంగా సెనేట్‌లోకి అడుగుపెట్టనున్న ట్రాన్స్ జెండర్‌గా రికార్డులకెక్కారు. డెమోక్రటిక్ పార్టీ తరఫున డెలావర్ నుంచి సెనేట్‌కు పోటీ చేసిన సారా మెక్ బ్రైడ్ ఈ ఘనత సాధించారు. ఓటర్లు ఆమెకు పట్టం కట్టారు. మూడింట్ రెండొంతుల మంది ఓటర్లు ఆమెకే ఓటేశారు. ప్రత్యర్థి, రిపబ్లికన్ అభ్యర్థి జాన్ వాలెన్ 3పై ఆమె సునాయాస విజయాన్ని సాధించారు. సెనేటర్‌గా గెలిచిన తర్వాత సారా మెక్ బ్రైడ్ సోషల్ మీడియాలో స్పందించారు. పునరుత్పత్తి విషయంలో స్వేచ్ఛను పరిరక్షించేందుకు అమెరికా కట్టుబడి ఉంటుందనే విషయాన్ని డెలావర్ ఓటర్లు గట్టిగా చాటి చెప్పారు. అమెరికన్లుగా మనకందరికీ కావాల్సిన ప్రజాస్వామ్యం ఇదే అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను గెలిస్తే చైల్డ్‌కేర్‌కు సంబంధించిన ఖర్చులు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకుంటానని, ఉద్యోగస్తులకు పెయిడ్ ఫ్యామిలీ, మెడికల్ లీవ్ సౌకర్యం కల్పిస్తానని, హౌసింగ్, హెల్త్‌కేర్ విషయాల్లో మెరుగైన వసతులు కల్పిస్తానని సారా హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు పాటుపడతానని, సభలో వారి తరఫున గళం వినిపిస్తానని సారా మెక్ బ్రైడ్ తెలిపారు.

# ట్రంప్‌ను అభినందించని పుతిన్!

**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినట్లు ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్‌కు ప్రపంచ దేశాల అధినేతలందరి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ మాత్రం తమకు ట్రంప్‌ను అభినందించే ఆలోచనేమీ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఉక్రెయిన్‌తో వైఖరి విషయంలో రష్యా, యుఎస్ మధ్య సంబంధాలు చాలా క్షీణించి ఉన్నాయి. ఈ ఎన్నికల్లో తాను ఎన్నికైతే ఉక్రెయిన్‌లో పోరాటాన్ని 24 గంటల్లో ముగిస్తానని ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ గెలిస్తే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలను తగ్గించగలడు కానీ, అదే దేశం ఇప్పుడున్న పరిస్థితులకు మరింత ఆజ్యం కూడా పోయగలదు అని క్రెమ్లిన్ ప్రతినిధి ఒకరు అన్నారు. అయితే అమెరికా తమకు మిత్ర దేశమే అయినప్పటికీ ట్రంప్‌ను అభినందించాలనే విషయంలో పుతిన్ నిర్ణయం గురించి తనకు తెలియదని అతను తెలిపాడు. 2020 ఎన్నికల విజయంపై జో బైడెన్‌ను అభినందించిన చివరి నాయకులలో పుతిన్ ఒకరు, ఓటువేసిన ఆరు వారాల తర్వాత తన అభినందన సందేశాన్ని పంపారు.

# 'గడియారం' గుర్తుపై అజిత్ పవార్‌కు 'సుప్రీం' డెడ్‌లైన్

**ముంబయి, నవంబరు 6:** మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఇచ్చింది. ఎన్నికల్లో గడియారం గుర్తు వినియోగంపై క్లారిటీ ఇచ్చింది. అయితే ఈ వివాదం ఇంకా కోర్టు పరిశీలనలో ఉన్నట్లుగా 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. అజిత్ పవార్ వర్గానికి గడియారం గుర్తును ఎన్నికల కమిషన్ కేటాయించడాన్ని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపి, ఎస్పీ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. గతంలో కోర్టుఇచ్చిన ఆదేశాలను అజిత్ పవార్ వర్గం ఉల్లంఘించిదని, వివాదంపై స్పష్టత ఇవ్వకుండా గడియారం గుర్తు వినియోగాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ వర్గానికి కొత్త ఎన్నికల గుర్తు కేటాయించాలని బుధవారం సుప్రీంకోర్టులో మళ్లీ వాదించింది. కాగా, న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇరు వర్గాల వాదనలు విన్నది.

అజిత్ పవార్ వర్గం తమ ఆదేశాలను పాటించలేదని బెంచ్ గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయన వర్గానికి డెడ్‌లైన్ విధించింది. గడియారం గుర్తు వివాదం ఇంకా సుప్రీంకోర్టు పరిశీలనలో ఉందంటూ 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. మరాఠీ, హిందీ, ఇంగ్లీష్ వార్తాపత్రికల్లో పబ్లిక్ నోటీసులు జారీ చేసి కోర్టుకు చూపించాలని పేర్కొంది. గడియారం గుర్తును అజిత్ పవార్ వర్గం వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను నవంబర్ 13కు వాయిదా వేసింది. అయితే నవంబరు 20న ఒకే దశలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# మేనిఫెస్టో విడుదల చేసిన ఎన్సీపి

**ముంబయి, నవంబరు 6:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపి మేనిఫెస్టో విడుదల చేసింది. బారామతిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్‌ను అందచేస్తామని అజిత్ పవార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వ్యవసాయ సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సునీల్ తట్కరే ముంబయిలో, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ గోండియాలో మేనిఫెస్టోను విడివిడిగా ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2.5 మిలియన్ల ఉద్యోగాల కల్పన, లడ్కీ బహిన్ పథకం నెలవారీ సాయం రూ.1,500 నుంచి రూ.2,100కు పెంపు, వరి రైతులకు హెక్టార్‌కు 25 వేల బోనస్, వృద్ధాప్య పింఛను రూ.1,500 నుంచి రూ.2,100కు పెంపు, షెట్కారీ సన్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.15,000, గ్రామీణ ప్రాంతాల్లో 45,000 'పనంద్' రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీలు, ఆశావర్కర్‌లకు రూ.15,000 నెలవారీ జీతం, సౌర, పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత, విద్యుత్తు బిల్లుల్లో 30 శాతం తగ్గింపు, 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం బిజెపి, శివసేన, ఎన్సీపిలతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ



అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపి, శివసేనలతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.

# 370 అధికరణం పునరుద్ధరణపై జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో తీర్మానం ఆమోదం



**శ్రీనగర్, నవంబరు 6:** జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను పునరుద్ధరించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు జరపాలని కోరుతూ జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని బుధవారం ఆమోదించింది. విపక్ష బిజెపి సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళంమధ్య ఎలాంటిచర్చ లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి సురిందర్ కుమార్ చౌదరి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఉపముఖ్యమంత్రి చౌదరి మీడియాతో మాట్లాడుతూ, 2019లో జమ్మూకశ్మీర్ నుంచి ఊడలాక్కున్న ప్రత్యేక ప్రతిపత్తి గురించే తాము మాట్లాడుతున్నామని, బిజెపికి నార్కో టెస్ట్ జరిపితే వాళ్లు కూడా ఇదేమాట అంటారని ఆ పార్టీపై మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో బయట నుంచి వచ్చిన వారు ఆస్తులు కొనుగోలు చేస్తుండటంతో కేంద్రపాలిత ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. బయట నుంచి వచ్చిన వారు ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. జమ్మూకశ్మీర్ ప్రజల భవిష్యత్తును పరిరక్షించేందుకు తాము ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని బిజెపి ప్రామిస్‌చేసింది. వాళ్లు రాముడి పేరు తెచ్చారు. వాళ్లకు మేము చెప్పదలచుకున్నది ఒకటే. ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి. జమ్మూకశ్మీర్‌కు స్పెషల్ స్టేటస్ కావాలి. లెఫ్టినెంట్ గవర్నర్ హయాంలో రాజౌరి, చినాబ్ వ్యాలీ, కథువా, సాంబలో ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టారా? అని చౌదరి ప్రశ్నించారు. జమ్మూ కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను తొలగించడం ఏకపక్షమని జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం పేర్కొంది. జమ్మూకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృత, హక్కుల పరిరక్షణకు రాజ్యాంగ పరమైన హామీలను ప్రత్యేక ప్రతిపత్తి కల్పించింది. దీని ప్రాధాన్యతను మరోసారి లెజిస్లేటివ్ అసెంబ్లీ బలంగా చాటుతోంది.

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను ఏకపక్షంగా తొలగించడంపై ఆందోళన వ్యక్తంచేస్తోంది అని ఈతీర్మానం పేర్కొంది. కాగా, ఈ తీర్మానాన్ని బిజెపి విపక్ష నేత సునీల్ శర్మ సహా ఆ పార్టీ సభ్యులు వ్యతిరేకించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని సునీల్ శర్మ అన్నారు.

లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగంపై చర్చఅని తమకు చెప్పి సభలో ఈ తీర్మానం ప్రవేశ పెట్టడం ఏమిటని నిలదీశారు. విపక్ష సభ్యులు మాట్లాడటానికి ముందుకు రాకపోతే ఓటింగ్‌కు పెడతానని స్పీకర్ పేర్కొ నడం, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో మూజువాణి ఓటుకు స్పీకర్ ఆదేశించారు. 2019లో నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణను రద్దుచేసి, జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

## తిరుమల సమాచారం



# మిశ్రమ పదార్థాల బయోగ్యాస్ అన్నప్రసాదాల తయారీకి వినియోగం

## ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై భక్తుల అవసరాలకు తగ్గట్లు వినియోగిస్తున్న అన్నప్రసాదాల తయారీకి అవసరమైన బయోగ్యాస్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం స్వతహాగా ఉత్పత్తి చేసుకోనుంది. ఇందుకోసం శేషాచలకొండల్లోని కాకులమానుతిప్ప వద్ద అవసరమైన బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి బుధవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భూమిపూజ చేశారు. ఇక్కడ 2.22ఎకరాల్లో బయోగ్యాస్ ప్లాంట్‌ను ఐఒసిఎల్ నిర్మించనుంది. 0.17ఎకరాల్లో కంపోస్టు నిల్వ కేంద్రాన్ని నిర్మించనున్నారు. రోజుకు 40టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ బయోగ్యాస్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంటు నిర్మాణాన్ని 12.85కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రూపొందించగా 7.05కోట్ల రూపాయలతో ఐఒసిఎల్, 5.80కోట్ల నిధులను టిటిడి సమకూర్చుతుంది. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, ఐఒసిఎల్ ఈడిఎస్‌హెచ్ బి.అనిల్‌కుమార్, సిజిఎంలు వైవి రమణరావు, ఎంఆర్‌వి బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సేవకులం!

## సామాన్యభక్తులకు మరింత సౌకర్యాల దిశగా కార్యాచరణ

## పలువురు బోర్డు సభ్యులు ప్రమాణం

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు..కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వచ్చే స్వామి



వారి భక్తులకు తాము సేవకులుగా పనిచేస్తామని ,వారికి మెరుగైన సౌకర్యాల కల్పనకు చూస్తామని టిటిడి నూతన ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. ఛైర్మన్ బిఆర్ నాయుడు నాయకత్వంలో తామంతా సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సభ్యులుగా నియమితులైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్‌గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎంఎస్ రాజు, నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగ, ఆనంద్‌సాయి, జానకీ దేవి, డాక్టర్ ఆదిత్ దేశాయ్, నరేశ్‌కుమార్, శాంతారామ్, దర్శన్, తమ్మిశెట్టి,దేవాదాయశాఖ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. కుటుంబసభ్యులు, అనుచరులుతో కలసి ఏడుకొండల వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అభివృద్ధితోబాటు సామాన్య భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామి వారికి, భక్తులకు సేవచేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



హుండీల కౌంటింగ్‌లో పాల్గొన్న ఇఓ బాపిరెడ్డి, పక్కన డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి

# శివయ్య హుండీ రాబడి రూ.1.94కోట్లు, 607 కిలోల వెండి

**శ్రీకాళహస్తి నవంబరు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీ రాబడి ఏ నెలకా నెల పెరుగుతోంది. ఆలయంలో బుధవారం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో చేపట్టిన హుండీల్లో కరెన్సి రూ.1కోటి 87లక్షల64 వేల 526లు వచ్చినట్లు వివరించారు.అలాగే చిల్లర నాణేములు రూ.6లక్షల 77వేల 55లు వచ్చినట్లు దేవస్థానం ప్రకటించింది.మొత్తం సొమ్ములు రూ.కోటి 94లక్షలు దాటింది. ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాపిరెడ్డి బాధ్యతలు తీసుకున్న మూడో రోజూ హుండీలను లెక్కించారు. ఆదాయం గతం కన్నా రూ.20లక్షలు అధికంగా వచ్చింది. బాపిరెడ్డి పరిపాలనా ప్రస్తానం మొదట హుండీల్లో అధిక ఆదాయంతోనే ప్రారంభం అయ్యింది. ఇక హుండీల్లో భక్తులు రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్న వెండి నాగపడగల రూపంలో 607కిలోలు సమర్పించారు. ఇక ఆలయానికి ఇటీవల కాలంలో విదేశీ భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు.ఈ నేపథ్యంలో అమెరికాకు సంబంధించిన డాలర్లు 35 మలేషియాకు చెందిన కరెన్సి65 నోట్లు వచ్చాయి.కాగా నాణ్యాలుప్రత్యేకంగా లెక్కించారు.

**సంస్కరణలు సత్ఫలితాలు:**

శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా గెలిచిన వెంటనే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలను అలాగే ఆయన లోచనలకు తగ్గట్లు పరిపాలించుటకు 40రోజుల పాటు ఇక్కడ పని చేసిన తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అమలు చేసిన విధానాలు, పరిపాలనా ప్రక్షాళన, దళారులకు చెక్, పూజలు,సేవల్లో సంస్కరణలు రాహుకేతుదోష నివారణ పూజల్లో సంభావనలకు బ్రేక్, స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద తట్టల సంప్రదాయాలకు స్వస్తి చెప్పారు.అంతేకాక నిత్యం పరిపాలనా సంస్కరణలతో జవాబుదారి తనంతో శివయ్య ఆదాయాలు పెరిగాయి. ఆయన చేపట్టిన సంస్కరణలతో హుండీల్లో ఆదాయం ఒక్కసారిగా నెలకు రూ.20లక్షలు పెరిగింది. ఇక పార్కింగ్ వసూళ్లు మూడు రోజుల్లో రెండున్నర లక్షలు వచ్చింది. ఇక్కడ 40రోజుల్లో సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయని శివయ్య ఆదాయాలు గణనీయంగా పెరిగాయని చెప్పవచ్చు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశ దీపం ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి,నవంబరు 6 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపం ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం ఓ వైపు వర్షం కురుస్తున్నా స్థానిక ఆచారం, సంప్రదాయం మేరకు ఆకాశ దీపం ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తూ పూజలు జరిపారు. ఆలయానికి చెందిన సురేష్‌రెడ్డి బుధవారం ఆకాశ దీపాన్ని ఆధిరోహింపజేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ ఎస్‌ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సుబ్రమణ్యంలు పాల్గొనగా భక్తి శ్రద్ధలతో ఆకాశదీపాన్ని ఆవిష్కరింపజేసారు.



ఆకాశ దీపానికి పూజలు నిర్వహిస్తున్న అధికారులు

# పవిత్రతకు తొలిప్రాధాన్యం

## భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు

## శ్రీవాణిట్రస్ట్‌పై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు

## టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందుభక్తుల విశ్వాసమైన తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు) స్పష్టం చేశారు. తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టిటిడి అధికారులు సమిష్ట కృషిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరిగితే చర్యలు తప్పవనఅ అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణపై విజిలెన్స్ నివేదికలు వస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి 54వ ఛైర్మన్‌గా ఆలయంలోని రంగనాయకుల మండపంలో బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, డిప్యూటీ ఇఒలు భాస్కర్, హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం శేషారెడ్డి, ఇతర విభాగాధిపతులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాప్రతినిదులతో మాట్లాడుతూ తిరుమలలో పలు రకాల సవాళ్ళను ఎదుర్కొనేందుకు ప్రస్తుత నూతన ధర్మకర్తలమండలి సిద్ధమవుతుందన్నారు.

రానున్న రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, అభివృద్ధిపనులు, అధికారుల పనితీరు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ,అన్నప్రసాదాలు, విజిలెన్స్ వింగ్, వైద్య, విద్యవిభాగాల పనితీరు గురించి ఇఒ,అదనపు ఇఒ నుండి సమాచారం సేకరించారు. నిబద్ధతతో పనిచేసి దేవుని చెంత భక్తులకు సేవాభావంతో సేవలందించాలన్నారు. రానున్న ధర్మకర్తల మండలి సమావేశంలో ఇంకా పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నామని ఛైర్మన్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఆయన గతంలో టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలు, నిధుల దుర్వి నియోగం, ఇంజనీరింగ్ పనులు అప్పగించడం, టెండర్లు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సోదాలు, హోటళ్ల పనితీరు. అన్నప్రసాదాలు, టిటిడి ఆస్తులు, ఆదాయ వనరులు పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# సెమీ కండక్టర్ల రంగానికి ప్రోత్సాహం: సీఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రభుత్వం మొదటి సారి ప్రత్యేక విధానాన్ని అమలు చేయనున్నది. ఈ పాలసీకి సంబంధించిన ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసింది. 2024-29 మధ్య అమలులో ఉండేలా దీనిని రూపొందించారు.ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు వివరించారు.అమెరికా యూరప్ దేశాలకు సంబంధించిన పలు సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు గుజరాత్ కర్ణాట , మహారాష్ట్రల్లో ఏర్పాటయ్యాయి. ఆయా రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు కేంద్రంతోపాటు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. ఈ దృష్ట్యా చిప్‌లు సెమీకండక్టర్ల తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు డిస్క్రీట్ సెమీకండక్టర్లు, ఆప్టోఎలక్ట్రానిక్స్, సెన్సర్ల మార్కెట్ 2023 లో రూ.4458 లక్షల కోట్లు కాగా ఇది వచ్చే దశాబ్ద కాలంలో రూ.7822 లక్షల కోట్లకు విస్తరించే అవకాశం ఉంది. ఈ రంగంలో ఏటా 6.5 శాతం మేర అభివృద్ధి ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. సెమికాన్ ఇండియా పథకం కింద సెమీకండక్టర్ల తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రోత్సాహకాల కింద రూ.60 వేల కోట్లు అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం కింద సెమీకండక్టర్ ఫ్యాబ్ , డిస్‌ప్లే ఫ్యాబ్, కాంపౌండ్ ఫ్యాబ్/ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ అసెంబ్లీ , టెస్టింగ్ మార్కెటింగ్ అండ్ ప్యాకేజింగ్ రంగాల్లో పెట్టుబడులకు కేంద్రం అవకాశం కల్పించింది. అందుకు అనుగుణంగా ప్రోత్సాహకాలను ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన పతకం కింద తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాకర్చరింగ్ కార్పొరేషన్ సంస్థ చిప్‌లు ఇతర ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో చిప్‌ల తయారీలో అతి పెద్ద సంస్థగా పీఎస్‌ఎంసీ గుర్తింపు పొందింది. ఆ సంస్థ గుజరాత్‌లో రూ.9251.80 కోట్ల పెట్టుబడులు పెట్టింది.



# వైఎస్సార్సీకి షాక్.. రఘురాజు బ్యాక్

**విజయనగరం, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలనం జరిగింది. రఘురాజుపై మండలి ఛైర్మన్ వేసిన అనర్హత వేటుని రాష్ట్ర హై కోర్టు రద్దు చేసింది. గతంలో రఘు రాజు తనపై మండలి ఛైర్మన్ వేసిన అనర్హత వేటుపై హై కోర్టును ఆశ్రయించారు.. ఈవేళ దానిపై విచారణ జరిగింది. దీనిపై న్యాయ స్థానం తీర్పు వెలువరించింది. కొద్ది గంటల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏం చేయాలో టీడీపీ ఓ నిర్ణయం తీసుకోకముందే వైసీపీ అభ్యర్థిని ప్రకటించేసింది. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుని అధికారికంగా కూడా ప్రకటించారు. విశాఖలో బొత్సలాగానే శంబంగి కూడా ఎమ్మెల్సీ అవుతారని అందరూ అనుకున్నారు.ఆ తర్వాత జరిగిన పరిణామం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంఅయింది. రాష్ట్ర హైకోర్టు తీర్పుతో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.

# సిబిఐ నేతృత్వంలోని 'సిట్'వచ్చేస్తోంది!



## లడ్డూ కల్తీనెయ్యి ఘటనపై మళ్లీ దర్యాప్తు పునఃప్రారంభం

## ఎవరిమెడకు కల్తీపాపం చుట్టుకుంటుందో!?

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యివినియోగించారనే అభియోగాలను తేల్చడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో నియమితులైన సిబిఐ నేతృత్వంలోని సిట్ త్వరలోనే తిరుమలకు చేరుకోనుంది. ఈ సిట్ బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్‌లోని ఏజెన్సీ జాయింట్ డైరెక్టర్ ఎస్పీ వీరేష్‌ప్రభు , విశాఖపట్నంలోని సిబిఐ ఎస్పీ మురళీరంభ, పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖ డిఐజి గోపీనాథజెట్టీ నియమితులైన విషయం విదితమే. ఇంకా ఎఫ్ఎస్ఎస్ఎఐ నుండి ఇక అధికారి నియమితులు అయ్యారు. వీరంతా కలసి త్వరలోనే తిరుమలకు చేరుకుకొంటారని బుధవారం రాత్రి టిటిడికి అందిన సమాచారం. క్షేత్రస్థాయిలో విచారణ,దర్యాప్తుకు ఈ బృందం త్వరలో తిరుమలకు,తిరుపతికి చేరుకునే సూచనలు ఉన్నాయి. దేవుని లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై గత టిటిడి ధర్మకర్తలమండళ్ళు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తుకు సుప్రీంకోర్టు ధర్మాసనం గతనెలలోనే"స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్"(సిట్)ను నియమించి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.గత కొద్దిరోజులుగా సైలెంట్‌గా ఉన్న ఈ సిట్ బృందం అధికారులు త్వరలోనే తిరుమలకు చేరుకుని చేపట్టనున్న దర్యాప్తు కీలకంగా మారనుంది. అసలు దేవుని ప్రసాదం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కల్తీనెయ్యి వినియోగించారనేది ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ల్యాబ్‌లకు పంపి చేపట్టిన పరీక్షల్లో ఆధారాలతో తేల్చారు. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో విశ్వాసాలు సన్నగిల్లేలా చేశాయి. దీనిపై గత ఐదురోజుల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా లడ్డూలకు జంతువుల కొవ్వుకల్తీచేసిన నెయ్యి వాడారనేది వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఈ వివాదం దేశవ్యాప్తంగా పెద్దదుమారం రేపింది. సామాన్యభక్తుల నుండి ఎన్‌డిఎ కూటమిలోని అధికార పార్టీల ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రజాసంఘాలు చివరకు సినిమారంగప్రముఖులు తీవ్రస్థాయిలో ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు గుప్పించారు. చివరకు శ్రీవారికి నైవేద్యాలకోసం వినియోగించిన నెయ్యిలోనూ, లడ్డూల తయారీ నెయ్యిలోనూ కల్తీజరిగిందనేది ప్రధాన ఆరోపణ, దీనిపై వాస్తవాలు నిగ్గుతేల్చేందుకు సిబిఐ నేతృత్వంలోని సిట్ బృందం బాధ్యతలు చేపట్టి , తిరుమల ఆలలయంలో గత ఐదేళ్ళలో జరిగిన కల్తీ నెయ్యి ఘటనలపై,కేసులపై విచారణ పునఃప్రారంభంచేయనుంది.

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటి నుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారనేది టిటిడి వర్గాల్లో ఇప్పుడు చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో కీలకంగా గత టిటిడి ధర్మకర్తలమం డలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేస్తారనేది సంచలనంగా మారింది. మరీ సిబిఐ ఆధ్వర్యంలోని సిట్ బృందం వీరందరికీ నోటీసులు ఇస్తే ఎంతవరకు విచారణకు హాజరై సహకరిస్తారనేది చూడాల్సిందే.

## తెలంగాణ సిఎం సహాయనిధికి సహకార అపెక్స్ బ్యాంక్ పాలకవర్గం

## రూ.కోటి 51 లక్షల విరాళం అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** ముఖ్యమంత్రి సహాయనిధికి తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ పాలకవర్గం రూ.1,51,01,116 విరాళం అందజేసింది. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి చెక్‌ను పాలకవర్గం అందజేసింది. టిజిసిఏబీ ఛైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ ఛైర్మన్ కె.సత్తయ్య, డైరెక్టర్లు హాజరయ్యారు.

# అపార్ నమోదుకు అష్టకష్టాలు..

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒకే దేశం ఒకే విద్యావిధానం లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆటోమేటెట్ ఐడీ పర్మినెంట్ ఎకాడమిక్ అకౌంట్ రిజిష్టర్(అపార్) పేరుతో విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తుంది. జిల్లాలో అపార్ నమోదు కార్యక్రమం నత్తనడకన సాగుతుంది. ఇంత వరకు 50శాతం కూడా పూర్తి చేయలేకపోయారు. అపార్ నమోదులో భాగంగా ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకుంటున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. జిల్లాలోని 38 మండలాల్లో 3104పాఠశాలలో 3,20,179 మంది విద్యార్థులు ఉండగా మొత్తం లక్ష 90వేలకు పైగా విద్యార్థుల సంఖ్య జనరేట్ అవక ఇంకా లక్షా 30వేలకు పైగా విద్యార్థులు జనరేట్ కావాల్సి ఉన్నట్లు నివేదికలు ఉన్నాయి. ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థుల సంఖ్య కొంత మేర వేగంగా ఉన్నా మిగతా 6, 10 తరగతుల విద్యార్థుల సంఖ్య నత్తనడకన సాగుతుంది. వీరందరికి గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు మండల స్థాయి విద్యాశాఖ అధికారులకు 15నిబంధనలతో కూడిన మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈ మేరకు విద్యా సంస్థతో పాటు అధికారులు, సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థి వివరాలకు వారి ఆధార్ నమోదు సందర్భంలో సమర్పించిన వివరాల నడుమ తేడాలుండటంతో ఇబ్బంది తలెత్తుతుంది. విద్యార్థులు పాఠశాలలో చేరే సమయంలో రిజిష్టర్‌లో వివరాలు నమోదు చేస్తారు. దీనికి తోడు ప్రతి విద్యార్థి వివరాలు యు-డైస్‌ప్లస్ యాప్‌లో నమోదు చేశారు. అపార్ నమోదుకు ఆధార్‌లోని వివరాలు, పాఠశాలలోని రిజిస్ట్రేషన్‌లోని వివరాలు యు-డైస్ ప్లస్‌లోని వివరాలు ఒకేలా ఉండాలి. చాలా మంది వివరాలు తేడాలు ఉన్నాయి. తండ్రి పేరు, విద్యార్థి పేరు ఒక్కో విధంగా ఉంది. ఒక అక్షరం తేడా ఉన్నా ఆధార్‌లో సరిచేసుకోవాల్సి ఉంటుంది. అందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల చుట్టు తిరగాల్సి వస్తుంది. రెండు మూడు పర్యాయాలు వెళ్తే తప్పా మార్చడం వీలవడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అలా మార్చిన తరువాత యు-డైస్ ప్లస్‌లో నమోదు ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. ఈ యాప్‌లో ఒక సారికి ఒక అక్షరం మాత్రమే మార్చడానికి అవకాశం ఉంది. ఎన్ని అక్షరాలు తేడా ఉంటే అన్ని సార్లు నమోదు చేయాలి. చాలా చోట్ల అంతర్జాలం సరిగ్గా పనిచేయడం లేదు. జిల్లాలో 3,20,211 మంది విద్యార్థులకు ఇంత వరకు 1.90లక్షలకు పైగా విద్యార్థులకు మాత్రమే పూర్తయింది. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను దూరంగా ఉంచాలని, ఇటువంటి పనులకు సిబ్బందిని నియమించాలని, ఇటీవల విద్యార్థులకు బోధించాల్సిన అమైల్యమైన సమయం వృధా అవుతుందని, ఇటువంటి పనులకు ఒక పాఠశాలకు ఒక గుమస్తాను నియమించాలని ఉపాధ్యాయ యూనియన్ నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థుల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేక ఐడీ నెంబరు కేటాయించి అపార్ కార్డులు జారీ చేస్తారు. విద్యార్థి ఒక చోట నుంచి మరో చోటకి బదిలీ అయినప్పుడు ఈ కార్డును నమోదు చేయగానే పూర్తి వివరాలు తెలుస్తాయి. ఎలాంటి దృవపత్రాలు సమర్పించకుండానే నేరుగా పై తరగతికి అప్‌డేట్ అయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. ఇప్పటి వరకు చాలా మంది ఒకే సంవత్సరంలో రెండేసి డిగ్రీలు చేసే వారు ఇక వీలుండదు. ఆధార్‌లో తప్పులను సవరించుకోవడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు జనన దృవీకరణ పత్రాల కోసం నానా అగచాట్లు పడుతున్నారు. గతంలో మంజూరు చేసిన దృవీకరణ పత్రాలు ఉన్నా అందులో తప్పులు కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రెవెన్యూ కార్యాలయాల ద్వారా జనన దృవీకరణ పత్రాలు పొందగా వాటిలో వివరాలు చేతి రాతతో ఉన్నందున ఆధార్ వివరాలు మార్పుకు అంగీకరించడం లేదు. అలాగే జనన దృవీకరణకు సంబంధించి పాఠశాల స్టడీ సర్టిఫికేట్‌పై గెజిటేడ్ అధికారి సంతకం ఉన్నా అంగీకరించడం లేదు. ఏడు ఎనిమిది సంవత్సరాల కింద ఆదార్ తీసుకున్న వారి వివరాల్లో పెద్ద ఎత్తున తప్పులు ఉన్నాయి. ప్రస్తుత అపార్ కార్డును ప్రాధాన్య అంశంగా పరిగణించాలని చెప్తున్నారు. దీంతో ఆధార్ కార్డులోని తప్పులను సరిచేసుకోవాల్సి ఉంది. ఇందుకోసం ఆధార్ కేంద్రాల చుట్టు తిరగాల్సి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. కొన్ని గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. కొన్ని చోట్ల ఆధార్ కేంద్రాలు సచివాలయాల్లో పెడుతున్నట్లు అధికారులు ప్రకటనలు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో అవి ఆచరణకు నోచుకోలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో వేరే గ్రామాలకుపట్టణాలకు వచ్చి ఆధార్ తప్పులను సరి చేసుకోవాల్సిన పరిస్థితి. చిన్న చిన్న మార్పులను మాత్రమే ఆధార్ కేంద్రాల్లో సరి చేస్తున్నారు. దీంతో గ్రామీణ విద్యార్థులు పడే అవస్థలు వర్ణణాతీతం.

## సామాన్యభక్తులతో కలసి తొలిరోజే అన్నప్రసాదం స్వీకరణ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొన్నిగంటల్లోనే బిఆర్‌నాయుడు కుటుంబంతో కలసి సామాన్య భక్తుల్లాగా అన్నప్రసాదాలు స్వీకరించారు. బుధవారం రాత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌కు కుటంబసభ్యులతో కలసి సామాన్యభక్తుల్లాగే వచ్చారు. ఇక్కడ భక్తులతో కలసి సమానంగా అన్నప్రసాదాలు స్వీకరించారు. అక్కడ సిబ్బంది కూడా తమదైన రీతిలో సేవలందించారు. భక్తులు అన్నప్రసాదాల రుచి, నాణ్యత తెలిపారు.



## అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

### ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన టిజిఎస్ఆర్టీసీ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** కార్తీకపౌర్ణమి సందర్భంగా అరుణాచలేశ్వరుని గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులకు టీ ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. ఈ ప్యాకేజీలో కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామితో పాటు వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించే అవకాశాన్ని సైతం సంస్థ కల్పిస్తోంది. తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి కాగా, 13 నుంచి ఆయా ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయల్దేరతాయి. కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం తరువాత కార్తీక పౌర్ణమి పర్వదినం నాడు అరుణాచలానికి చేరుకుంటాయి. అరుణాచల గిరి ప్రదక్షిణ ప్యాకేజీని టీజీఎస్ఆర్టీసీబస్.ఇన్ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్లలో సంప్రదించవచ్చని టీజీఎస్ఆర్టీసీ బుధవారం వెల్లడించింది.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

## విద్యావేత్త విజయ్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### ప్రజా సంఘాల జెఎసి డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సామాజిక బాధ్యత కలిగిన ప్రజాపక్ష విద్యా వేత్త ఆరేపల్లి విజయ్‌కుమార్‌పై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే బేషరతుగా ఎత్తివేయాలని, ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జెఎసి కన్వీనర్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, పివోడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు వి.సంధ్య, జెఎసి కో-కన్వీనర్లు అంబటి నాగయ్య, కన్నెగంటి రవి తదితరులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడిగా విజయ్‌కుమార్ పనిచేస్తూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, జెఎసి ఛైర్మన్‌గా ప్రజా ఉద్యమాలకు సంఘీభావం తెలుపుతున్నందుకు విద్యాశాఖాధికారులు ఈ నెల 2న విధుల నుంచి సస్పెండ్ చేయడం అన్యా యమని, వారు తీవ్రంగా ఖండించారు. ఆయనను అనుమతి లేకుండా నిర్మల్ నుంచి బయటకు వెళ్ళటానికి అనుమతి లేదంటూ పెట్టిన ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విస్సా కిరణ్‌కుమార్, బి.కొండల్‌రెడ్డి, కరుణాకర్ దేశాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ గురుకులంలో 12 మంది విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురైన సంఘటనలు కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీటిని గుర్తించిన గురుకుల సిబ్బంది హుటాహుటిన వారిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. కాగా రాష్ట్రంలోని భువనగిరి జిల్లా గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ప్రశాంత్ (13) అనే విద్యార్థి మరణించడం సంచలనం అయింది. అలాగే ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబరు 31వ తేదీ దీపావళి రోజున ఫుడ్ పాయిజన్ జరిగింది. మొదట 30 మంది విద్యార్థినులు తదుపరి మరో రెండు రోజుల్లో ఇంకో 30 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతలకు గురయ్యారు. స్థానిక ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించారు. అయితే వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. ఓ విద్యార్థినికి వెంటిలేటర్‌పై వైద్యం అందిస్తున్నారు.

## సూపర్ హ్యాట్రిక్ వరల్డ్‌రికార్డ్‌తో శ్రీచైతన్య మరో మైలురాయి

### 20 రాష్ట్రాల నుండి 10,000 మంది విద్యార్థులు

### 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠనం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** భారతదేశంలో ప్రముఖ విద్యాసంస్థలుగా పేరు ప్రఖ్యాతి పొందిన శ్రీచైతన్య విద్యాసంస్థలు మరో మైలురాయిని అధిగమించాయి. నవంబర్ 6న ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో 20 రాష్ట్రాల నుండి పదివేల మంది శ్రీచైతన్య విద్యార్థులు పాల్గొని 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులు 3 నుంచి 10 సంవత్సరాలలోపు చిన్నారులే కావడం విశేషం. ఈ ఈవెంట్‌కు గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగా నిలిచి ప్రతిభ కనపరిచిన చిన్నారులకు అభినందనలు తెలియజేసి



ప్రశంశా పత్రాలు అందజేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ పథకాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుత ఘట్టటమని చిన్నారుల ప్రతిభను కొనియాడారు. 2018లో, రెండున్నర నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల 100 మంంది విద్యార్థులు 100 దేశాల మ్యాప్‌లను పఠించి, భౌగోళిక అవగాహనలో సాధించిన అద్భుతమైన ఫీట్ గురించి, 2022లో, 601 మంది విద్యార్థులు 118 అంశాలను పఠించి, 10 రాష్ట్రాలలో పరమాణు చిహ్నాలతో కూడిన ఆవర్తన పట్టికను ప్రదర్శించిన విద్యార్థుల గురించి, 2023లో, 2,033 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 1 నుండి 100 వరకు గుణకార పట్టికలను పఠించిన నాటి ప్రపంచ రికార్డులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇది కేవలం 100 రోజుల్లో మా అధ్యాపకులు ఇచ్చిన అంకితభావంతో కూడిన శిక్షణకు నిదర్శనమని అన్నారు. ఈ ఏడాది సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ శ్రీచైతన్యయ విద్యార్థులు సాధించినందుకు మేము గర్వపడుతున్నాము. ఇది మన విద్యా వ్యవస్థకు నూతన ఉత్సాహాన్ని, ప్రేరణను అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేసారు. 39 సంవత్సరాలకు పైగా జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలలో విజయాలను సొంతం చేసుకోవడంలో శ్రీచైతన్యయ స్కూల్ స్థాయి నుండే సమగ్ర శిక్షణ పద్ధతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు ఆధునిక వనరులు విద్యారంగంలో ఎన్నో మైలురాళ్లలను అదిగమించేలా చేశాయన్నారు. అంతేకాకుండా ఒలింపియాడ్స్, అత్యుత్తమ శిక్షణ ఇస్తూ మెయిన్, అడ్వాన్స్ పరీ క్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్‌లను సాధించి తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొని జాతి గర్వించే విశ్వవిజేతలను అందిస్తోంది శ్రీచైతన్య అన్నారు. ఈ సూపర్‌హ్యాట్రిక్ వరల్డ్‌రికార్డ్ మా విద్యాసంస్థ ప్రతిభ, కృషికి గుర్తింపు అన్నారు.

# సైబర్ నేరాల నివారణకు సమష్టిగా కృషి చేయాలి

### సైబరాసురుల కట్టడిలో పోలీసుల పనితీరు భేష్

### మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రపంచంలోని అన్ని దేశాలను కలవరపెడుతున్న సైబర్ నేరాల నివారణకు నిపుణులు కలిసికట్టుగా కృషి చేయాలని ఐటి, ప రిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే ఐదేళ్లలో సైబర్ నేరాలు ఇప్పుడున్నదానికంటే మరింత భారీగా పెరిగే ప్రమాదం వున్నందున ఇప్పటి నుంచే న ష్ట నివారణ చర్యలు చేబట్టాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల కట్టడి, బాధితులకు చేయూతనందించడంలో తెలంగాణ పోలీసుల పనితీరు భేషుగ్గా వుందని ఆ యన కితాబునిచ్చారు. నగరంలోని సోమాజిగూడలో గల ఓ హోటల్‌లో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైద రాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ 2024ను మంత్రి శ్రీధర్ బాబు బుధవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పలు రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు ఐటి కంపెనీలు, సైబర్ నిపుణులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రతిరోజు ఏడు వేల సైబర్ నేరాలు నమోదవుతున్నాయని, రాబోయే రోజుల్లో ఇది మరింత పెరగనుందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయని, వీటిని నివారించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌స్టంట్ లోన్, డిజిటల్ అ రెస్టు నేరాల గురించి అందరు అప్రమత్తంగా వుండాలని శ్రీధర్ బాబు కోరారు. సైబర్ భద్రత అనేది ప్రస్తుతం ఎంతో ముఖ్యమైన అంశంగా మారిందని ఆయన అన్నా రు. నేడు అన్ని రంగాలు డిజిటల్‌లో మారతున్నాయని, ఈ క్రమంలో సైబర్ భద్రత మరింత ముఖ్యమని ఆయన తెలిపారు. కృత్రిమ మేధస్సు అందుబాటులో వచ్చిన తరుణంలో సైబర్ నేరగాళ్లు టెక్నాలజిని వాడి రెచ్చిపోతున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుదల, నేరగాళ్ల వరుసగా నేరాలకు పాల్పడుతున్న క్రమంలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ 2024 జరగడం ఎంతో మంచి పరిణామమని ఆయన అ న్నారు. ఈ సమ్మిట్‌లో పలు రాష్ట్రాలకు చెందిన ఐటి కంపెనీల అధిపతులు, సైబర్ నేరాల నివారణలో అనుభవం వున్న పోలీసు అధికారులు, ఐటి రంగ నిపుణులు పాల్గొనడం ఎంతో ఆనందంగా వుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో నిపుణులంతా ఒక వేదికపై సైబర్ నేరాల నివారణ, నేరగాళ్ల కట్టడికి ఎలా వ్యూహా త్మకంగా వ్యవహరించాలనే దానిపై చర్చించి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఇక తెలంగాణ వరకు వస్తే రాష్ట్రంలో సైబర్ నేరాల నివారణకు పోలీ సులు చేబట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇవ్వడం సంతోషకరంగా వుందని తెలిపారు. సైబర్ నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని, బాధితులకు 35.8 కోట్ల రూపాయలను అందజేయడం మంచి పరిణామమని



హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ 2024 ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో సిటీ కొత్వాల్ ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ తదితరులు

ఆయన తెలిపారు. ఒక్క సైబర్ నేరాలే కాకుండా ఇతర నేరాల నివారణలోనూ రాష్ట్ర పోలీసుల పనితీరు ఆ మోఘంగా వుందని ఆయన కితాబునిచ్చారు. సిటీ కొత్వాల్ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ అయిన సి.వి ఆనంద్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అంద రు మరింత జాగ్రత్తగా వుండాలని కోరారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారినపడుతూ కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్న వారిలో ఎక్కువ మంది ఉన్నత విద్యావంతులేనని ఆయన తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని ఆ యన తెలిపారు. ఇదే సమయంలో ఆర్థిక నేరాలు 11 శాతం, మహిళలపై నేరాలు నాలుగు శాతం పెరగగా ఒక్క సైబర్ నేరాల పెరుగుదల మాత్రం ఎక్కువగా వుండడ ం ఆందోళన కలిగించే అంశమని ఆయన తెలిపారు. సైబర్ నేరాలలో ఎక్కువగా జాబ్ ఫ్రాడ్, డిజిటల్ నేరాలు ఎక్కువగా వున్నాయని, ఈ విషయంలో ప్రజలు అప్రమ త్తంగా వుండాలని ఆయన కోరారు. రాజస్తాన్, గుజరాత్‌లోని మారుమూల ప్రాంతాలలో 28 మంది కరుడుగట్టిన సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసేందుకు తాము నానా తంటాలు పడ్డామని, వీరిపై దేశ వ్యాప్తంగా 240 కేసులున్నాయని, ఇందులో తెలంగాణలో 28 వున్నాయని ఆనంద్ అన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సైబర్ బాధి తులకు 38.50 కోట్ల రూపాయలను తిరిగి చెల్లించామని ఆయన తెలిపారు. అంతకు ముందు సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై మంత్రి శ్రీధర్ బాబు రెండు వీడి యోలను విడుదల చేశారు. సైబర్ నేరగాళ్ల కార్యకలాపాలు ఎలావుంటాయి...? వీటిని ఎలా నివారించాలి అని అందులో వుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూకిటీ డిజి శిఖా గోయల్, మహారాష్ట్రకు చెం దిన అదనపు డిజి బ్రిజేష్ సింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ శేఖర్ రెడ్డి, నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ కులంతో బిజెపికి ఏం పని?

### మతతత్వ రాజకీయాలు చేయడమే ఆ పార్టీ వైఖరి

### అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### గాంధీభవన్‌లో 130 విన్నపాలు స్వీకరించిన మంత్రి



**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ కులంతో బిజెపికి ఏం పని కుల పత్రంలో బిజెపి రాహుల్ ఇంటికి వెళ్ళండని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన ప్రజలు విన్నపాలు సమర్పించారు. కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించే అవకాశం ఉండటంతో ఆమె జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు ఫోన్ లు చేస్తూ ప్రజల సమస్యలను వివరిస్తూ వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని కొండ సురేఖ సదరు అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, అటవీ భూముల సమస్యలు, ఆరోగ్య సమస్యలు, భూ సమస్యలు, ఉద్యోగ, ఉపాధి సమస్యలపై వినతులు అధికంగా ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గతంలో మంత్రు లకు కూడా ముఖ్య మంత్రి వద్ద అపాయింట్ మెంట్ కూడా ఉండేది కాదు అన్నారు. ఇప్పుడు ప్రతి వ్యక్తికి ముఖ్యమంత్రి మంత్రులు అందు బాటులో ఉంటు న్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని ఆమె కోరారు. నేను ఈరోజు కార్యకర్తల సమస్యలు పరిష్కరించడానికి వచ్చాను..పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌మంచి సంప్రదాయానికి నాంది పలికారు..ఇది కొనసాగాలి..ప్రపంచంలోనే ఎక్కడ లేదు అని ఆమె అన్నారు. ఇండియా లోనే కులవివక్ష ఉంది అని రాహుల్ గాంధీ అన్నారని ఆమె తెలిపారు.

కుల వివక్షని పోగొట్టడానికే కులగణన సర్వే చేస్తున్నామని సురేఖ అన్నారు. కులగణన తో దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలబడుతుంది ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులంతో బీజేపీ కి ఎం పని అని ఆమె నిలదీశారు. సమాజంను విభజనచేయడమే బిజెపి తత్వం అని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ కులం తెలియాలంటే దేశం లో కుల గణన చెయ్యండికుల పత్రం తో బీజేపీ రాహుల్ గాంధీ ఇంటికి వెళ్ళండి అని సలహా ఇచ్చారు..అప్పుడు ఆయనే చెప్తాడు అని ఆమె అన్నారు. మతతత్వ రాజకీయాలు చేయడమే బీజేపీ పని కొన్నికులాలకు మాత్రమే న్యాయం చేయాలనే దృక్పథం వారిదని సమాజంలోని అన్ని కులాలను ఆర్థికంగా బలోపేతం చేసి కులరహిత సమాజం నిర్మించాలనే సిద్దాంతం కాంగ్రెస్‌దని ఆమె చెప్పారు.

మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో 130 విన్నపాలు స్వీకరించారు. వివిధ మంత్రులకు సంబంధించిన 63విన్నపాలను వారికి వెంటనే ఎండార్స్ చేశారు. 37 ఇతర అంశాలు 30 ఆరుగ్యారెంటీలకు సంబం ధించినవి వినతులు వచ్చాయి.

## రాహుల్‌ది ఏ కులం, ఏ మతం?

### రాజకీయ లబ్ధి కోసం కులగణన

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన రాజకీయ లబ్ధి కోసమే చేపడుతున్నారని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తాము కులగణనకు వ్యతిరేకం కాదన్నారు. కుల గణనపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా? అన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన 21 హామీలు నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు ఇస్తామని చెప్పిన మీరు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. న్యాయస్థానం పేరు చెప్పి బీసీ రిజర్వేషన్ పెంచకుండా తప్పించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని అన్నారు. 42 శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బిసిలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బిసి సామాజిక వర్గం మిమ్మల్ని క్షమించదన్నారు. మంత్రి పదవుల్లో ఎంతమంది బిసిలు మంత్రులుగా ఉన్నారు? ముఖ్యమంత్రి చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని, మైనార్టీ వర్గానికి నాలుగు శాతం ఇచ్చి, బిసి సామాజిక వర్గానికి అన్యాయం చేశారన్నారు. మైనార్టీలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేసే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అన్నారు. మైనార్టీకి ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల బిసి లకు అన్యాయం జరుగుతోందన్నారు. బిసిలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, మైనారిటీలపై ఉన్న రిజర్వేషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

## విగ్రహాల విధ్వంసంతో ప్రభుత్వంపై కుట్రలు : కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్



**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** విగ్రహాల విధ్వంసంతో రాష్ట్రప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్ని స్తున్నాయి ఆయన ఆవేదన చెందారు. తెలంగాణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు..విగ్రహాల రక్షణ కు పోలీసులు చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంపై చర్చ జరగకుండా జరుగుతున్న కుట్ర ఇది అని ఆయనఅభివర్ణించారు. రాహుల్‌గాంధీ ది బ్రాహ్మణ కులం, హిందూ మతం అని బీజేపీ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. అణగారిన వర్గాల లెక్కలు తీసి కులరహిత సమాజం నిర్మాణం కోసం ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి, విమర్శలు దేనికి చేయడం అని ఆయన నిలదీశారు.

## గురుకులాల మూసివేతకు రేవంత్ యత్నం

### దళిత, పేదవర్గాలకు ఉన్నతవిద్యను దూరం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమా?

### గురుకుల విద్యార్థులకు కోడింగ్ విద్య అందని ద్రాక్షే

### కేవలం ఆరుగురు ఉపాధ్యాయులతో 546 మందికి విద్యాబోధన ఎలా?

### బిఆర్ఎస్ రాష్ట్ర నేత డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్



గురుకుల కోడింగ్ పాఠశాలను సందర్శించిన డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు.

**మొయినాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దళిత పేద వర్గాలకు విద్యను దూరం చేయడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారని, పేదవర్గాలకు విద్యను దూరం చేయడమే కాంగ్రెస్ లక్ష్యామా? అని బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు, బుధవారం ఆయన మొయినాబాద్ మండలంలోని గురు కుల కోడింగ్ పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు గత వారం రోజుల నుండి ధర్నాలు, నిరసనలు చేస్తూ తన వద్దకు వచ్చి గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఘోరాలు వివరించడంతో పాఠ శాలను సందర్శించాన న్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, గురుకుల పాఠశాలలో చదివే నిరుపేదలకు, విద్యను దూ రం చేయాలని చూస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపంతో విద్యార్దులకు కనీస వసతులు దూరంచేస్తూ, గురుకులాల్లో విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ నాడు ఇలా జరగలేదన్నారు. గతంలో కేసిఆర్ ఇచ్చినటువంటి బడ్జెట్‌తో గురుకులాలను ఎంతో అద్భుతంగా నడిపించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంబంధిత అధికారులు ఏ ఒక్కరూ గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవన్నారు. 546 మందికి కేవలం 6 మంది ఉపాధ్యాయులతో ఎలా భోదన చేస్తున్నారో ఈ ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. రాష్ట్రవాప్తంగా కోడింగ్ కోసం ఎంచుకోబడిన విద్యార్థులకు ఎయిర్ కండిషన్ క్లాసురుములో పెట్టాలి కాని కనీస వసతులు లేకుండా ఉన్నామన్నారు.

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కన్నీటి గాథ ఒక్కసారి ప్రభుత్వ చూడాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అన్నంతరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవమోల్ల అంజనేయులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షుడు జేవంత్, మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ దప్పురాజు, మండల యువ నాయకులు, శాబాద్ ప్రవీణ్, పరమేష్, సునీల్, సంజీవ్, డేవిడ్, పుల్లగళ్ల సురేష్ తధితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసిలకే సీట్లు కేటాయించాలి

### కేటాయించని పార్టీలను బొంద పెడతాం: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే సీట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు సీట్లు కేటాయించకుండా తీవ్రంగా అన్యాయం చేశాయని, అర్థబలం, అంగబలం ఉన్న అగ్రకులాల వారికే కేటాయించాయని ఆరోపించారు.

కనీసం ఎమ్మెల్సీ ఎన్నికల్లోనైనా బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సి.రాజేందర్ అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. బిసిలు కూడా ఆర్థికంగా బలంగా ఉన్నారని, బిసి ఉపాధ్యా యులు, విద్యా ర్థుల నుంచి తీవ్రంగా వత్తిడి వస్తున్నదని, ప్రజా స్వామ్యంలో అన్ని కులా లకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలని, బిసిలను రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యం త్రాలుగా చూస్తూ న్నాయే తప్పా, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయని, సీట్లు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. బిసిలకు ఏ రాజకీయ పార్టీ సీట్లు కేటాయిస్తే ఆ పార్టీ అభ్యర్థిని తాము గెలిపించుకుని తీరుతామని, సీట్లు కేటాయించని పార్టీలను బొందపెడతామని ఆయన హెచ్చరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినప్పటికి రాజకీయ పార్టీలు బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించలేదని, రాజకీయ, ఉద్యోగ రంగాలలో చాలా అన్యాయం జరిగిందన్నారు. చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ప్రత్యేకంగా కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను కేటాయించాలని, ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, నాయకులు అనంతయ్య, రాజ్‌కుమార్, బాలయ్య, రాందేవ్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కోర్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య

## రెండు రాష్ట్రాల నీటి వాటాలపై కాదు.. ఆపరేషన్ ప్రోటోకాల్‌పైనే సాక్షిని

### కెఆర్ఎంబి ముందు క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఎకె గోయల్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** పోలవరం నిర్మాణం పూర్తైయి గోదావరి జలాలు ఉపయోగించుకొంటే కృష్ణాడెల్టాలకు వచ్చే 80టిఎంసిల నీటిని నాగార్జునసాగర్ ఎగువన వినియోగించుకొనేందుకు ఉమ్మడి రాష్ట్రంలోనే నిర్ణయం జరగిందని కెఆర్ఎంబి ముందు క్రాస్ ఎగ్జామినేషన్‌లో అనిల్‌కుమార్ గోయల్ వాగ్మూలం ఇచ్చారు. బుధవారం కెఆర్ఎంబి ముందు ఆంధ్రప్రదేశ్ సాక్షిగా హాజరైన అనిల్‌కుమార్ గోయల్‌ను సీనియర్ అడ్వెకేట్ ఉమాపతి క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఎకెగోయల్ ఈ సందర్భంగా ఆయన సమాధానం ఇసూనత ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అనుసరించి కృష్ణా నదిజలాల వివాదాల ట్రిబ్యునల్ 1, కెడబ్ల్యుడిటి -2 మార్గనిర్ధేశాలను అనుసరించి సాక్షిగా డాక్యుమెంట్ దాఖలు చేశానని ఆయన తెలిపారు. విభజన చట్టంకు పూర్వం ఎప్పుడు కూడా బెసిన్‌వారిగా నీటి పంపకాలు జరగలేదని ఆయన తెలిపారు.

కెడబ్ల్యుడిటి-1కెడబ్ల్యుడిటి-2 కొన్ని ప్రాజెక్టులు రక్షించబడ్డాయని ఆయన తెలిపారు. కెడబ్ల్యుడిటి -1 అనుసరించి ఎన్‌బ్లాక్ అలాట్‌మెంట్ సుప్రీంకోర్టుచేసినపుడు తాను తిరస్కరించానని తెలిపారు. ప్రాజెక్టులవారిగా కేటాయింపుల్లో ఇరు రాష్ట్రాలకు ఆపరేషన్ ప్రోటోకాల్ ఆధారంగా నీటికేటాయింపులు ఉందని ఇప్పటికీ ఏమార్పులు జరగలేదని ఆయన తెలిపారు. 2015 ప్రాజెక్టువారిగా కాకుండా 50:50 నీటినిపంపిణీచేయాలని మాత్రమే తెలంగాణకోరుతున్నదని ఆయన తెలిపారు. నీటి కేటాయింపులు నా సాక్ష్యం కాదని ఆపరేషన్ ప్రోటోకాల్ మాత్రమే అని ఆయన తెలిపారు.

జూరాల నుంచి 342టిఎంసిల నికరజాలలు వస్తాయని 75శాతం డిపెండబెల్ వాటర్ శ్రీశైలం జలాశయం నుంచి ఇతర బేసిన్‌లకు వెళ్లుతాయని అది పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో చేసిన నిర్ణయంగా ఆయన క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఆంధ్రప్రదేశ్ తరుపున సాక్షిగా హాజరై తెలిపారు.

# ‘లగ్గం టైమ్’ ఫస్ట్ లుక్ లాంచ్



టాలీవుడ్ ఇండస్ట్రీలో తరచుగా కొత్త నిర్మాణ సంస్థలు లాంచ్ అవుతుంటాయి. మంచి కథలు దొరకగానే వెంటనే తెలుగు ప్రేక్షకులను అలరించడానికి ఇవి సిద్ధమవుతుంటాయి. తాజాగా కొత్త నిర్మాణ సంస్థ తమ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మొదటి చిత్రానికి లగ్గం టైమ్ అని టైటిల్ పెట్టినట్లు వెల్లడించింది. అంతేకాదు, ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రాజేష్ మేరు, నవ్య చిత్యాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నెల్లూరు సుధర్శన్, ప్రీతి సుందర్, ప్రణీత్ రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తూ కథకు బలం చేకూర్చుతున్నారు. ఈ చిత్రానికి ప్రజోత్ కె వెన్నం కథ అందించడమే కాకుండా డైరెక్ట్ చేస్తున్నారు. కె.హిమ బిందు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, పవన్ గుంటుకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం కూడా పవనే అందిస్తున్నారు. ఈ మూవీ మ్యూజిక్ రైట్స్‌ను ఆదిత్య మీడియా సంస్థ కొనుగోలు చేసింది.

లగ్గం టైమ్ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌నుప్రముఖ దర్శకుడు సాగర్ కె చంద్ర ఆవిష్కరించారు. సాగర్ కె చంద్ర భీమ్లా నాయక్ చిత్రంతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. లగ్గం టైమ్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపిన సాగర్ కె చంద్ర, ఈ చిత్రం ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు. వివాహం నేపథ్యంలో సాగే ఈ మూవీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే ఓ మంచి కథతో రానుందని అంటున్నారు. ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి ఎంజాయ్ చేసే సినిమాలా దీనిని తీస్తున్నామని మూవీ మేకర్స్ వెల్లడించారు. లగ్గం టైం చిత్రం గురించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడనున్నాయి. ఈ చిత్రం ఎప్పుడు విడుదల అవుతుంది, కథ ఏమిటి అనే విషయాలను తెలియజేస్తూ చిత్ర బృందం త్వరలోనే ప్రకటన చేయనుంది. లగ్గం టైమ్‌మూవీ కోసం ఆడియన్స్ ఎదురు చూడటం మొదలు పెట్టేశారు. కొత్త కథ, కొత్త నటీనటులతో ఇది కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని పలువురు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. టెక్నికల్ టీమ్: కథా రచయిత, దర్శకుడు: ప్రజోత్ కె వెన్నం, నిర్మాత: కె. హిమ బిందు, ప్రధాన నటులు: రాజేష్ మేరు, నవ్య చిట్యాల. సహాయ నటీనటులు: నెల్లూరు సుదర్శన్, ప్రీతి సుందర్, ప్రణీత్ రెడ్డి, మ్యూజిక్ కంపోజర్, సినిమాటోగ్రాఫర్: పవన్ గుంటుకు, పిఆర్‌ఓ డిజిటల్: మమత రెడ్డి, ఫణి.

# ‘తండేల్’ రిలీజ్ డేట్ ప్రెస్‌మీట్

యువ సామ్రాట్ నాగ చైతన్యహీరోగా, చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్ విడుదలకు సిద్ధమవుతోంది. అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మకమైన గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాస్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రొడక్షన్ పూర్తికావస్తుండగా, రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. తండేల్ ఫిబ్రవరి7, 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. వాలెంటైన్స్ డే కి ముందు సినిమా రిలీజ్ కావడం, సీజన్‌లోని రొమాంటిక్ మూడ్‌ను క్యాపిటలైజ్ చేసుకునే పర్ఫెక్ట్ ఆపర్చునిటీ. రిలీజ్ డేట్ పోస్టర్‌లో లీడ్ పెయిర్ నాగ చైతన్య మరియు, పల్లవి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. ఇది అందమైన సముద్ర నేపథ్యంలో సెట్‌చేయబడింది. ఈ పోస్టర్ వారి పాత్రలు మధ్య డీప్ లవ్‌ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందన రావడంతో సినిమాపై భారీ బజ్ ఏర్పడింది. బ్లాక్‌బస్టర్ హిట్ లవ్ స్టోరీ తర్వాత నాగ చైతన్య, సాయి పల్లవి జోడిని మరోసారి తెరపై చూడటానికి అభిమానులు ఎంతగానో ఎదురుచుస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని డి మచ్చిలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఈ మూవీని రూపొందిస్తున్నారు. లవ్, యాక్షన్, డ్రామా, అడ్రినలిన్ రష్ మూమెంట్స్ బ్లెండ్‌తో ఈ సినిమా అద్భుతంగా వుండబోతోంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ శామ్‌దత్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. ఆర్ట్ విభాగానికి శ్రీనాగేంద్ర తంగాల నేతృత్వం వహిస్తున్నారు. రిలీజ్ డేట్ ప్రెస్ మీట్‌లో హీరో నాగ చైతన్య మాట్లాడుతూ, ప్రేక్షకులకు, అభిమానులకు అందరికీ నమస్కారం. నా కెరీర్‌లో ఇప్పటి వరకు రిలీజ్ డేట్‌ను ముందుగా అనుకొని దాన్ని బట్టి సినిమా పూర్తిచేసేవాడిని. సినిమా మొత్తం పూర్తయ్యాక రిలీజ్ డేట్ చెబితే బాగుండేదని అనుకునేవాడిని. ఒక యాక్టర్‌కి రిలీజ్ డేట్ ఎప్పుడు అని తెలుసుకోవాలని వుంటుంది. అరవింద్‌కి రిలీజ్ డేట్ గురించి అడిగాను. ఆయన ముందు సినిమా చూపించండని అడిగారు. నేను



అనుకున్న సినిమా అక్కడ కనిపిస్తే రిలీజ్ డేట్ చెప్తాను అన్నారు.వారి కష్టం దేశం అంతా షేక్ చేసింది. మేము ఎడిట్ చూశాం. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేసినా అది పండగే అవుతుంది. ఫిబ్రవరి7 డేట్ పై నేను చాలా సంతోషంగా నన్ను తెరపై నెక్స్ట్ లెవల్‌లో చూపించాలని డైరెక్టర్ చందూ చాలా కష్టపడ్డారు అన్నారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకని చూస్తుంటే ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ లా అనిపిస్తుంది. ఈ సినిమా చేసినప్పుడు కంటే ఇప్పుడు చాలా పెద్ద కాన్వాస్ అయింది. గీత ఆర్ట్స్ అల్లు అరవింద్, బన్నీ వాస్ నాకు ఎలాంటి అవార్డు వచ్చినా, నా సినిమా విజయమైనా ఎంతగానో గౌరవించి, సన్మానిస్తారు. ఒక కూతురులా చూసుకుంటారు. దానికి నేను థాంక్యూ తప్ప ఇంకేంచెప్పలేను. మంచి కంటెంట్ ఎప్పుడు వస్తుందో జనాలకి అప్పుడు నచ్చేస్తుంది. ఫిబ్రవరి 7న ఈ సినిమా రావడం చాలా ఆనందంగా ఉంది చాలా బ్యూటిఫుల్ డేట్ అది. ఈ సినిమా అందరికీ నచ్చాలని కోరుకుంటాను అన్నారు.నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ.. అరవింద్ నా మీద చాలా పెద్ద బాధ్యత పెట్టారు. డిసెంబర్ 20న ఈ సినిమా ఎందుకు రాలేదో వివరణ ఇవ్వమని నాకు చెప్పారు.

## ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ‘ఆదిపర్వం’

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం "ఆదిపర్వం". ఈ సినిమాలో మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా ఆదిపర్వం చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. "ఆదిపర్వం" సినిమా ఈ నెల 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. 500కుపైగా థియేటర్స్‌లో "ఆదిపర్వం" సినిమా ప్రేక్షకులను అలరించబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు సంజీవ్ మేగోటి.



దర్శకుడు సంజీవ్ మేగోటి

రచన, సంగీతం మీద చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉండేది. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగి. చిన్నప్పుడు పద్య నాటకాలు చూసేవాడిని. ఇంట్లో ఉన్న పెడల్ హార్మోనియం వాయించేవాడిని. అలా మ్యూజిక్ పట్ల చిన్నప్పుడే అవగాహన ఏర్పడింది. రచన, సంగీత జ్ఞానం చిత్ర పరిశ్రమలో నా కెరీర్‌కు ఉపయోగపడ్డాయి. 1994లో మధు ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో స్టూడెంట్స్ చేరడం ద్వారా చిత్ర పరిశ్రమలో నా జర్నీ మొదలైంది. శ్రీకాంత్, పూరి జగన్నాథ్ నా ముందు బ్యాచ్, వినాయకుడు ఫేమ్ కృష్ణుడు నా క్లాస్ మేట్. 1995లో ప్రొడ్యూసర్‌గా ఒక సినిమా చేశాను. నాకు అప్పుడు 21 ఏళ్లు. 97లో సింధూరం సినిమా చూసి రవితేజను కలిసి నువ్వు పెద్ద హీరో అవుతావు అని చెప్పి అడ్వాన్స్ ఇచ్చి కథ చెప్పాను. ఆ మూవీ పలు కారణాలతో పట్టాలెక్కలేదు. 14 సినిమాలకు మ్యూజిక్ చేశాను, తమిళ, తెలుగు, కన్నడ కలిపి 10 సినిమాలకు డైరెక్షన్ చేశాను. 42 సీరియల్స్‌కు స్క్రిప్ట్ రాశాను. కొన్ని సినిమాలకు మ్యూజిక్ చేశాను.

# ‘మిస్టర్ ఇడియట్’ లిరికల్ సాంగ్ రిలీజ్

మాస్ మహరాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా "మిస్టర్ ఇడియట్". ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ "మిస్టర్ ఇడియట్" సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. బ్లాక్ బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సోషల్ మీడియా ద్వారా "మిస్టర్ ఇడియట్" సినిమా నుంచి 'కావాలయ్యా..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. కావాలయ్యా.. సాంగ్ కంపోజిషన్, పిక్చరైజేషన్ చాలా బాగుందన్న తమన్..హీరో మాధవ్ తో పాటు ఎంటైర్ మూవీ టీమ్‌కు బెస్ట్ విశెస్ అందించారు. కావాలయ్యా.. పాటను అనూప్ రూబెన్స్ మంచి బీట్ తో కంపోజ్ చేయగా భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. గాయని మంగ్లీ ఎనర్జిటిక్‌గా పాడారు. కళ్లల్లోకి కళ్లు పెట్టి అదోలా చూశావయ్యా, మాటల్లోనే మనసుకు మందే పెట్టావయ్యా, తస్సాదియ్యా, తస్సాదియ్యా, పచ్చి పచ్చిగ చెప్పాలంటే పిచ్చిగ ఫిదా అయ్యా, పూవుల్లోటి పొట్లం గట్టి మేరె దిల్ దియా, చూస్కోవయ్యా, తీస్కోవయ్యా, కావాలయ్యా, నువ్వే కావాలయ్యా.. అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. నటీనటులు మాధవ్, సిమ్రాన్ శర్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: డైలాగ్స్ శ్యామ్, వంశీ, సంగీతం: అనూప్ రూబెన్స్, లిరిక్స్: శివశక్తి దత్తా, భాస్కరభట్ల, కాసర్ల శ్యామ్, కొరియోగ్రఫీ: భాను, జిత్తు, వెంకట్, పృథ్వీ.







# ఓ తల్లి జీవిత గమ్యం ‘తల్లిమనసు’

రచిత మహాలక్ష్మి, కమల్ కామ రాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్ర ధారులు. దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయ మవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మిస్తున్న చిత్రమిది. నిర్మాణా నంతర కార్యక్రమాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ చిత్రం గురించి నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, "ఆ మధ్య షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డబ్బింగ్‌తో పాటు రీ రికార్డింగ్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని, తుది మెరుగులు దిద్దుకుంటోంది. త్వరలోనే తొలి కాపీ



సిద్ధమవుతుంది. అటు పిమ్మట సెన్సార్ పూర్తి చేయించి, ఈనవంబర్ నెలలోనే విడుదల చేస్తాం. డబ్బింగ్, రీ రికార్డింగ్ దశలో ఈ చిత్రానికి పనిచేయని కొందరు ఈ చిత్రాన్ని చూసి, ఓ మంచి చిత్రాన్ని తీశారని చప్పట్లు కొట్టి, ప్రశంసించడం ఆనందంగా ఉంది. సంగీత దర్శకుడు కోటి సైతం చాలా మంచి చిత్రాన్ని తీశారని అభినందించారు" అని చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, "మంచి కథ, కథనాలు ఒక ప్లస్ పాయింట్ అయితే, వాటిని తెరపైన తీర్చిదిద్దిన విధానం మరొక ప్లస్ పాయింట్. మొత్తం మీద మాకు చాలా సంతృప్తినిచ్చిన ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకులను అలరింపచేస్తుందన్న నమ్మకం ఉంది" అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, ఓ మధ్య తరగతి తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురయ్యిందన్న అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా తెరకెక్కించామని చెప్పారు. నిర్మాత అభిరుచి కూడా చిత్రం చాలా బాగా రావడానికి దోహదం చేసిందని చెప్పారు. ఈచిత్రంలోని ఇతరముఖ్య పాత్రలలో, రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంత కుమార్.

# ‘ధూం ధాం’ ప్రీ రిలీజ్ ఈవెంట్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ధూం ధాం. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా హైదరాబాద్‌లో ధూం ధాం ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ ధూం ధాం సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ రామ్ కుమార్‌కి, డైరెక్టర్ సాయికిషోర్‌కి థ్యాంక్స్ అన్నారు. నటుడు నవీన్ మాట్లాడుతూ నటుడిగా నాకు ధూం ధాం సినిమా పునర్జన్మ లాంటిది. కొన్నేళ్ల కిందట యాక్సిడెంట్ అయి సినిమాలకు దూరమయ్యాను. ఈ సినిమా చేస్తున్నప్పుడే అనిల్ రావిపూడి భగవంత్ కేసరిలో, శ్రీను వైట్ల విశ్వం సినిమాలో అవకాశాలు ఇచ్చారు. ఈ సినిమా నాకు మరింత పేరు తెస్తుందని ఆశిస్తున్నా అన్నారు.

నటుడు ప్రవీణ్ మాట్లాడుతూ ధూం ధాం సినిమా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. నటిస్తున్నప్పుడు మేము ఎంతగా ఎంజాయ్ చేశామో సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులు కూడా అంతే ఎంజాయ్ చేస్తారు. తప్పకుండా ఈ నెల 8న మా మూవీ థియేటర్స్‌కు వెళ్లి చూడండి అన్నారు.నటుడు బెనర్జీ మాట్లాడుతూ ధూం ధాం సినిమాకు వర్క్ చేయడాన్ని మేమంతా ఎంజాయ్ చేశాం. తండ్రీ కొడుకుల మధ్య ఉండే మంచి అనుబంధాన్ని ఈ మూవీలో చూస్తారు. అలాగే రామ్ కుమార్ ఈ సినిమాతో వాళ్ల అబ్బాయి చేతన్‌కు మంచి గిఫ్ట్ ఇవ్వబోతున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ రామ్ కుమార్ నాకు బాగా తెలుసు. వాళ్ల అబ్బాయిని హీరోగా మంచి స్థాయిలో చూడాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమాతో ఆయన కోరిక తీరాలని కోరుకుంటున్నా. పండక్కి రిలీజైన మూడు సినిమాలు సక్సెస్ ఫుల్‌గా వెళ్తున్నాయి. ధూం ధాం కూడా ఆ లిస్టులో చేరాలని కోరుకుం టున్నా అన్నారు. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, నిర్మాత రామ్ కుమార్ మంచి మిత్రుడు. ఆయన వాళ్ల అబ్బాయిని తీసుకొచ్చి ఒకసారి పరిచయం చేశారు. చేతన్‌కు హీరో కావాలని ఉందని అన్నారు. మిగతా రంగాల్లో వారసులని ఎంకరేజ్ చేస్తాం గానీ సినిమా రంగంలో కొంత భయపడతాం. కానీ చేతన్ చాలా కాన్ఫిడెంట్‌గా మూవీ చేశాడు. ఈ సినిమా చేతన్‌కు, రామ్ కుమార్‌కు మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నా అన్నారు. దర్శకుడు వైవీఎస్ చౌదరి మాట్లాడుతూ, సాయికిశోర్ మచ్చ నాకు మంచి మిత్రుడు. శ్రీను వైట్ల దగ్గర వర్క్ చేసినప్పుడు చాలా విషయాలు నేర్చుకున్నాడు. దర్శకత్వ శాఖలో ఎక్స్‌పీరియన్స్ తెచ్చుకున్నాడు. గతంలో జేమ్స్ బాండ్ అనే మూవీ చేశాడు. అది ఆశించిన విజయాన్ని ఇవ్వలేదు. ఈ సినిమాతో సాయి కిషోర్‌కు మంచి సక్సెస్ దక్కాలి. అలాగే గోపీ సుందర్ ఇప్పుడు మనకున్న గొప్ప సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన ఈ మూవీకిహిట్ సాంగ్స్ చేశాడు. నేను కొన్ని సాంగ్స్ విన్నాను. ధూంధాం సినిమా చేతన్‌కు సెకండ్‌మూవీ. ఆయనకు ఈ సినిమా పెద్ద విజయాన్ని అందించాలి. ఈ మూవీకి మీ సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు సాయిరాజేశ్ మాట్లాడుతూ ధూం ధాం సినిమా స్టోరీ నాకు తెలుసు. పాటలు విన్నాను. చేతన్ ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చేశారు. ఈ సినిమాకు సక్సెస్ ఇస్తుందని కోరుకుంటున్నా. అలాగే మంచి టీమ్‌అంతా కలిసి వర్క్‌చేసిన చిత్రమిది. గోపీ మోహన్ నా మిత్రులు. ఆయన నాకు కొన్నేళ్లుగా బ్యాక్ బోన్ లా ఉన్నారు. కొబ్బరిమట్ట సినిమా ఫైనాన్షియల్‌గా ఆగిపోయినప్పుడు సపోర్ట్ చేశారు. ఈ వేదిక నుంచి గోపీ మోహన్‌కి థ్యాంక్స్ చెబుతున్నా. హెబ్బా పటేల్ 2.ఓ అనిపించేలా ధూం ధాం సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.



# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘రోటి కపడా’

హుషారు, సినిమాచూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్‌కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణు గోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. నవంబరు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈచిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకు ఈ సినిమాను సెలెక్ట్‌గా కొంత మందికి చూపించాం. అందులో స్టూడెంట్స్, ఫ్యామిలీస్, యూత్ అందరూ వున్నారు. అందరికి సినిమా బాగా నచ్చింది. మా సినిమా నచ్చి డిస్ట్రిబ్యూటర్స్ కూడా మంచి రేట్లు ఇచ్చి తీసుకున్నారు. ముందు నుంచి గుడ్ కంటెంట్ ఈటీవీ సపోర్ట్ వుంటుంది. ఈ సినిమాతో అది మరో సారి ప్రూవ్ అయ్యింది. గుడ్ కంటెంట్‌తో రూపొందిన మా సినిమా అన్ని హక్కులు అమ్ముడుపోయాయి. ఈ మధ్య కాలంలో విడుదల ముందు ఓ చిన్న సినిమా అన్ని హక్కులు సేల్ అవ్వడం రికార్డే అని చెప్పాలి. ఈ నెల 21న ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం అందరికి మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇదొక సరికొత్త యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్. ఇదొక ఎమోషనల్ రైడ్, ఈచిత్రంలో ప్రతి సన్నివేశంలో ఓ ఎమోషన్ వుంటుంది. ఆడియన్స్ ఈ నెల 22న ఓ సరికొత్త కథను, కొత్త విజువల్స్‌ను, కొత్త మేకింగ్‌ను, కొత్త పాయింట్‌ను చూడబోతున్నారు. ముఖ్యంగా పతాక సన్నివేశాలు, సినిమాలో లాస్ట్ 20నిమిషాలు అందరి హృదయాలను హత్తుకుంటుంది. సినిమా చూసిన వెళ్లిన తరువాత కూడా ఆ పాత్రలు మిమ్ములను వెంటాడుతాయి అన్నారు.



# ఆసక్తి, అభిరుచి ఉంటే చాలు..



శిరీష

ఆసక్తి అభిరుచి ఉంటే చాలు.. చేసే పని ఏదైనా అద్భుతాలు సృష్టించొచ్చు అంటోంది హైదరాబాద్‌కి చెందిన శిరీష గణప. ఫ్యాషన్ డిజైనింగ్ చేశారు. చదువయ్యాక సొంతంగా ఓ క్లాత్ స్టూడియో పెట్టాలనుకున్నారు. అయితే, అందరిలా తానూ చేస్తే ప్రయోజనం ఏంటని ఆలోచించి కాస్త వైవిధ్యంగా ఆలోచించారు. మహిళల వస్త్రాలు డిజైన్ చేయడానికి బదులుగా, కస్టమైజ్డ్ మెన్స్‌వేర్‌ని రూపొందించడం మొదలుపెట్టారు. మరోపక్క పెయింటింగ్‌పై ఇష్టంతో ఫ్యాబ్రిక్, కాన్వాస్‌లపై చిత్రాలనూ వేయడం ఆరంభించారు. అయితే, ఆర్ట్‌లో వస్తోన్న ట్రెండ్స్ ఇంటీరియర్, ఫర్నిచర్‌లో భాగమవుతోన్న విధానం తనని ఆకట్టుకోవడంతో దానికి మరింత సాన పెట్టుకోవాలన్ను న్నారు. ఆ మెలకువలు తెలుసుకునేందుకే నగరంలోని ఓ యాంటిక్ ఫర్నిచర్ స్టోర్‌లో చేరారు. మెలకువలు తెలుసుకున్నారు. ఆపై తను ఇన్నోవేటివ్ మోడర్న్, ట్రెడిషనల్ వాల్ ఆర్ట్ పెయింటింగ్‌లు చేయడం చూసి.. తెలిసివారొకరు.. తమ ఇంట్లో ఆ పనిచేయమని అడిగారు. అలా మొదటి ప్రాజెక్ట్ చెన్నైలో పూర్తిచేశారు. దాన్ని వీడియో తీసి 'మిథునం' పేరుగల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. అది మొదలు ఫాలోవర్లు పెరిగారు.





అవకాశాలూ వరుస ప్రముఖ సంస్థల ప్రాజెక్టులెన్నో అందివచ్చాయి. ఓ హోటల్‌లోనైతే గోడపై మాస్‌లుక్‌లో ఉన్న అల్లు అర్జున్ చిత్రం వేశా. దానికి ఎంతో గుర్తింపు వచ్చింది. తరవాత ఓ ప్రముఖ నగల దుకాణం గోడపై వేసిన లిప్పన్ ఆర్ట్ మరెంతో మందిని ఆకట్టుకుంది. ఇలాంటివి చాలానే ఉన్నాయి. ఇష్టంగా చేసే పనులేవీ కష్టం అనిపించవు అనడానికి నేనే ఓ ఉదాహరణ. ఒక పక్క బొటిక్ నిర్వహణ, మరో పక్క చిత్రకళ.. ఇలా రెండు పడవలమీద ప్రయాణిస్తూ మానసికంగా ఎంతో సంతృప్తినిస్తాయి అంటారు శిరీష.

# అమ్మాయిలకు ఆత్మ రక్షణ విద్యలు..

సామాజిక మాధ్యమాలను కొందరు ఆటవిడుపుగా ఉపయోగించుకుంటుంటే. మరికొంతమంది మాత్రం తమ ప్రతిభను చాటుకునే వేదికలుగా మార్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారి తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. లక్షల కొద్దీ ఫ్యాన్ ఫాలోయింగ్‌నూ సొంతం చేసుకుంటున్నారు. ఢిల్లీకి చెందిన కవితా మఖిజా ఇదే కోవకు చెందుతుంది. ఒకప్పుడు అధిక జరుపుతో బాధపడిన ఆమె ఇప్పుడు ఫిట్‌నెస్ ఐకాన్‌గా మారింది. ఆపై ఫిట్‌నెస్ మోడల్‌నే పెళ్లాడింది. ప్రస్తుతం వారిద్దరూ కలిసి చేసే జిమ్ వీడియోలు నెట్టింట వైరలవుతున్నాయి. అంతేకాకుండా అమ్మాయిలకు 'ఆత్మ రక్షణ విద్యలూ' నేర్పుతూ మహిళా సాధికారతను చాటుతోన్న కవిత ఫిట్‌నెస్ జర్నీ మీకోసం..!

**'ఇంత లావుంటే ఎలా?' అనేవారు! ...**

కవితా మఖిజా ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో జన్మించింది. ఇప్పుడు చూస్తున్న కవితకు చిన్నప్పటి కవితకు ఎంతో వ్యత్యాసం ఉంది. ఎందుకంటే ఆమె చిన్నప్పుడు అధిక బరువుతో ఇబ్బంది పడింది. దీంతో స్నేహితులు, బంధువులు ఇంత లావుంటే ఎలా? నిన్నెవరు పెళ్లి చేసుకుంటారు? అంటూ ఏడిపించేవారు. వారి మాటల్ని సీరియస్‌గా తీసుకున్న కవిత. ఫ్యామిలీ ఫంక్షన్లకు కూడా వెళ్లేది కాదట. ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా అధిక బరువును దాచేసేలా వదులుగా ఉండే దుస్తులు ధరించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాల్ని అనుసరించేదట! ఒకానొక సమయంలో 70 కిలోలకు పైగా పెరిగిన ఆమె.పలు ఆరోగ్య సమస్యల్నీ ఎదుర్కొంది. అయితే ఆ సమస్యలను దూరం చేసుకోవాలంటే కచ్చితంగా బరువు తగ్గాల్సిందేనని వైద్యులు సూచించారు. దాంతో బరువు తగ్గడం కోసం మొదటగా తీసుకునే ఆహారంలో పలు మార్పులు చేసుకుంది. అనారోగ్యకరమైన ఆహార పదార్థాల్ని పక్కన పెట్టి..ప్రొటీన్లు అధికంగా నెలల్లోనే రెండు కిలోల బరువు తగ్గింది కవిత. దీంతో ఆమెలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఇదే తనలో ఫిట్‌నెస్ ఫ్రీక్‌గా మారాలన్న ఆలోచనను రేకెత్తించిందని చెబుతోందామె.

**'సోషల్ స్టార్‌గా!** బరువు తగ్గి ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలనుకున్న కవిత. ఈ క్రమంలో జిమ్‌లో చేరింది. అక్కడి నిపుణుల సహాయంతో కఠినమైన వ్యాయామాలూ చేసింది. ఇలా తన కష్టానికి ప్రతిఫలంగా కొంతకాలానికే నాజూకైన శరీరాకృతిని, శారీరక దృఢత్వాన్ని సొంతం చేసుకుందామె. అయితే ఇదే సమయంలో అధిక బరువు వల్ల తానెదుర్కొన్న ఇబ్బందులు మరొకరికి రాకూడదని భావించిన ఈ ఫిట్‌నెస్ బ్యూటీ.. ఈ క్రమంలో తాను పాటించిన డైట్ సీక్రెట్స్, వర్కవుట్ టిప్స్‌ని ఇతరులతో పంచుకోవాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోవాలని భావించింది. అలా తన వర్కవుట్ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేయడంతోపాటు.. వివిధ రకాల ఫిట్‌నెస్ ఛాలెంజ్‌లు నిర్వహిస్తూ అభిమానులకు మరింత దగ్గరైంది కవిత. ప్రస్తుతం ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 27 లక్షల మంది ఫాలోవర్లు, యూట్యూబ్‌లో కోటికి పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.




**ఆత్మ రక్షణ విద్యలూ !....** కవిత రెండేళ్ల క్రితం ఫిట్‌నెస్ మోడల్ ఉమాంగ్ కత్యాల్‌ను పెళ్లాడింది. ఇద్దరూ జిమ్ ప్రియులు కావడంతో వారు చేసే కపుల్ వర్కవుట్స్‌కు



ఎంతోమంది అభిమానులు ఉన్నారు. కవిత తన భర్తతో పోటీ పడి మరీ వ్యాయామాలు చేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఇటీవలే టన్నుకు పైగా బరువున్న ట్రెర్లను ఎత్తిన వీడియోను పోస్ట్ చేసిందామె. ఈ ఫీట్‌కి దాదాపు 1.76 కోట్ల వీక్షణలు వచ్చాయి. కవిత కేవలం ఫిట్‌నెస్ వీడియోలకే పరిమితమవకుండా.. అమ్మాయిలు, మహిళలకు ఆత్మ రక్షణ విద్యలు కూడా నేర్పుతోంది. వీటికి సంబంధించిన చిట్కాల్నీ పోస్టులు, వీడియోల రూపంలో పంచుకుంటుందామె. ఈ క్రమంలోనే.. అపరిచిత వ్యక్తులు వెనక నుంచి బలవంతంగా పట్టుకుంటే.. ఆ ఉడుం పట్టు నుంచి ఎలా బయటపడాలో తెలిపే టెక్నిక్‌ను వీడియో రూపంలో పోస్ట్ చేసింది. కవిత. దీనికి ఏకంగా 14 కోట్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇలా ఫిట్‌నెస్ ఫ్రీక్‌గా, ఫిట్‌నెస్ క్వీన్‌గా నెటిజన్ల మన్ననలందుకుంటోన్న కవిత ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అని చెప్పడంలో సందేహం లేదు.

# చమక్కుమనే అందం..

## ఫ్యాషన్ ఫ్యాషన్





చేతికి ఫ్యాషన్ అంటే దుస్తులే కాదు.. జ్యూయెలరీ ట్రెండ్ అనుసరించడం కూడా అంటారు. ఈ తరం అమ్మాయిలు. అందుకే వారి మనసు తెలుసుకున్న తయారీదారులు ఎప్పటికప్పుడు నయా డిజైన్లలో నగలను తీసుకొస్తున్నారు. పాత నగలకి కొత్త హంగులద్దీ ఆకట్టుకుంటున్నారు. అలాంటి వాటిల్లో హాత్ఫూల్ నగలు కూడా ఒకటి. ఉత్తరాదిన ఈ డిజైన్లనుతాజాపూలతో తయారు చేస్తారు. నవవధువులు మెహిందీ. హల్దీ వేడుకల్లో అలంకరించుకుని మెరిసిపోతారు. వీటి స్ఫూర్తిగానే బ్రేస్‌లెట్, ఉంగరం కలుపుతూ బంగారంతో చేసిన హాత్ఫూల్స్ ప్రాచుర్యంలోకి వచ్చాయి. సంప్రదాయంగా ఉండటమే కాదు చేతికి నిండుదనాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఒకప్పుడు సారదాగా కనిపించిన వీటిలో ఇప్పుడు డైమండ్లు, ముత్యాలు, పచ్చలు, పసిడిపూసలు, టెంపుల్ డిజైన్లు చేరి అడంబరంగా మెరిసిపోతూ రాచరికపు హంగుల్ని తెచ్చిపెడుతున్నాయి. తాజాగా ఈ ట్రెండ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కొత్త పెళ్లికూతుళ్లను కట్టి పారేస్తున్నాయి. వాటిని ఓసారి చూడండి. మీకూ నచ్చేస్తాయి.











# హాఫ్ మూన్ పీ

**కావలసినవి:** ప్రజాసింది. 2 కప్పులు, వెన్న, 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు: సరిపడ, మరిగించిన నీళ్ల కప్పు, కూరకోసం చికెన్ అరకిలో, ఆది, వెల్లుల్లి, చెప్పులు నాలుగు ఎండుమిర్చి రెండు, ఉల్లిపాయ: ఒకటి, స్వీటీకార్న్ కాపు జీలక్క టీస్పూను, కొత్తిమీరతుడు: సరిపడ, స్పోకోసు మూడు కప్పులు, పురాపిండి: 2 కప్పులు , సాలు:



**తయారుచేసే విధానం**

పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్దల నూరాలి

❖. పాన్‌లో వెన్న వేసి కరిగిన తరవాత మైదాపిండి వేసి కలపాలి. తరవాత కొంచెంకొంచెంగా పాలు కూడా పోసి కలుపుతూ ఉడికించాలి. పాలు మరిగి, చిక్కని పేస్టులా తయారయ్యాక స్టవ్ ఆఫ్ చేసి మిరియాలపొడి, ఉప్పు చల్లి ఉంచాలి. ❖ నాన్‌స్టిక్ పాన్‌లో నూనె వేసి కాగాక ఉల్లిపాయలు వేయించాలి. సన్నగా తరిగిన చికెన్ ముక్కలు కూడ ఆవేసి, అందులోనే జీలకర్ర, ఉప్పు, పచ్చిమిర్చి మిశ్రమం వేసి ఉడికించాలి. కూర దగ్గరగా ఉడికిన తరవాత వైట్ సాస్ వేసి కలిపి పక్కన ఉంచాలి.

❖ పిండిలో వెన్న వేసి కలపాలి. తరవాత ఉప్పు, వేడినీళ్లు వేసి ఉండల్లా చేయాలి. ఉండనీ చపాతీలా చేసి, గుండ్రని మూతతో కత్తిరించి అందులో కాస్త కూర పెట్టి అర్థచంద్రాకృతి వచ్చేలా అంటే కజ్జికాయల్లా మడిచి అంచులు విడిపోకుండా మైదా పేస్టుతో అంటించాలి. ఇలాగే అన్నీ చేసుకుని కాగిన నూనెలో వేయించి తీయాలి.

## చెలి చిట్కా

★ వంటగది కిటికీలను కర్టెన్స్ వుండకూడదు.

★. గ్యాస్‌స్టవ్ పిల్లలకు అందకుండా ఎత్తుప్రదేశంలో అమర్చుకోవాలి. కర్టెన్స్‌కు చెక్కవస్తువులకు దగ్గరగా ఉండకూడదు.

★గ్యాస్ సిలిండర్ పిల్లలు వెళ్ళనిచోట వుంచాలి.

# అవి మానసిక లోపాలు కావచ్చు !

## వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి

సైకాలజిస్టు

ప్రశ్న : మాకు ఇద్దరు కూతుళ్ళు. ఇద్దరిని కొడుకుల్లా భావించి బాగా చదివిస్తున్నాము. పెద్దమ్మాయి బి.టెక్ ఆఖరు సంవత్సరం రెండవ అమ్మాయి మొదటి సంవత్సరం చదువుతున్నారు. మాది మధ్య తరగతి కుటుంబం అయినప్పటికి వారిని పేరున్న స్కూలు, కాలేజీల్లో చదివించాము. చదువులో రాణిస్తున్నారు తప్ప, శారీరకంగా పూర్తి స్థాయిలో ఎదగలేక పోయారు. పెద్దమ్మాయి 152 సెంటిమీటర్లు ఎత్తు, 35 కిలోల బరువు ఉంది. శారీరక సౌష్టవం బాగాలేదు. రోజు వీపు, మెడ, భుజాలు నొప్పి ఉంటుంది. రెండు ఇడ్లీల కంటే తినలేను అంటుంది. రెండేళ్ళ నుంచి రుతుక్రమంలో చాల తేడాలు ఉన్నాయి. బాత్‌రూం కెళితే అర్థగంటపైనే ఉంటుంది. ఏ పని చెప్పినా బద్దకంగా చేస్తుంది. ఈ స్థితిలో ఆమెకు ఉద్యోగం రావడం, పెళ్ళి జరగడం కష్టం అనిపిస్తుంది. రెండవ అమ్మాయి 155 సెంటి మీటర్లు 38 కిలోల బరువు ఉంటుంది. అందరితో సరదాగా తిరుగుతుంది. మగ ఆడ తేడా లేకుండా స్నేహం చేస్తుంది. అబ్బాయిలతో చనువుగా ఉంటుంది. మేము ఏది చెప్పినా చేయదు. మందలిస్తే తిరగబడుతుంది. కొద్దిగా గటిగా చెపితే కన్నీళ్ళు పెట్టుకుని చస్తాను అంటూ బెదిరిస్తుంది. తరచు తలనొప్పి, ఎదలో బాధ అంటుంది. పది రోజుల క్రితం ఇద్దరినీ గైనకాలజిస్టు వద్దకు తీసుకుని వెళ్లాను. ఆమె అన్ని పరీక్షలు చేసి ఆకలి. వేయడానికి బరువు పెరగడానికి మందులు రాసిచ్చారు. ఆ మందులు వాడుతున్నప్పటికి పెద్దగా మార్పు కనిపించడం లేదు. దీనితో వారం తరువాత మళ్ళీ డాక్టరును కలిశాము. ఆమె మరొక వారం చూసి హార్మోన్ల పరీక్షలు చేద్దాం అన్నారు. ఎందుకైనా మంచిది సైకాలజిస్టుకు చూపండి అంటూ సలహా ఇచ్చారు. శారీరక లోపాలకు మానసిక సమస్యలకు సంబంధం ఏమిటో అర్థం కావడం లేదు ఈ పరిస్థితులలో మా అమ్మాయి పూర్తి ఆరోగ్యవంతులుగా చేయడానికి తగిన మార్గం చూపండి.

**- ఒక సోదరి, ఒంగోలు**



**జవాబు:** అమ్మా ఆరోగ్యం అంటే శారీరక, మానసిక సామాజిక సమతుల్య స్థితి అని అర్థం. మానసిక రుగ్మతల ప్రభావం శరీరం మీద, శారీరక సమస్య ప్రభావం మనసుమీద ఉంటుంది. బాల్యం నుంచే పిల్లల శారీరక మానసిక ఆరోగ్యం, సామాజిక సంబంధాల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి. ఇక మీ కూతుళ్ళు విషయా నికి వస్తే ఇద్దరి లోను హార్మోన్లు లోపం, మాన సిక సమస్యలు ఉన్నట్లు భావిం చాలి. ఇద్దరు, వయస్సు, ఎత్తుకు తగిన బరువులు లేరు. కనీసం 45,50 కిలోల బరువు ఉండాలి. తక్కువ బరువు ఉన్నవారిలో హార్మోన్ల సమస్యలు తలెత్తుతాయి. పెద్దమ్మాయి రెండు ఇడ్లీలు తింటుందని, బాత్‌రూంలో అర్థగంట గడుపుతుందని తెలిపారు. అలాగే కొన్ని శారీరక సమస్యలు ఉన్నాయన్నారు. ఈ లక్షణాలను బట్టి ఆమె అనొరెక్సి యానర్వోసా, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్‌తో బాధపడుతున్నట్టు భావించక తప్పదు. ఇలాంటి వారికి కౌన్సెలింగ్‌తో పాటు మందులు వాడటం ఆహార నియమాలు పాటించాలి. ఇక రెండవ అమ్మయిలో హార్మోన్ల సమస్యతో పాటు, ప్రవర్తనా లోపాలు ఉన్నాయని భావించాలి. అబ్బాయిలతో చనువు ఎక్కువ అయిన వారు వ్యామోహానికి గురై ప్రేమలో పడే ప్రమాదం ఉంది. ఆమెకు కూడా కౌన్సెలింగ్ అవసరం. వ్యక్తిగత, సామాజిక పరిస్థితులు, పరిణామాల పట్ల అవగాహన కల్పించాలి. అలాగే డాక్టరు సలహామేరకు మందులు వాడండి.

# కుండీలో కూరగాయలు!

**తినే కూరగాయలు, ఆకుకూరల్లో రసాయనాల అవశేషాలు** ఎక్కువేనంటున్నాయి పలు అధ్యయనాలు. ఎక్కువ దిగుబడి కోసమో, కాయలూ పండ్లూ ఆకర్షణీయంగా కనిపించేందుకో ఈ తరహా మందుల్నీ, మందులనీ ఈ మధ్య కాలంలో విరివిగా వాడేస్తున్నారట. దీనితో అనేక అనారోగ్యాల బారిన పడతాం. అందుకే, వీటికి బదులు సేంద్రియ ఉత్పత్తులను ఎంచుకోమని సూచిస్తున్నారు వైద్యులు. అలాగైతే మనమే ఇంట్లో ఆకుకూరల్నీ, కాయగూరల్నీ పెంచుకోవచ్చు కదా! కానీ, అందుకు సరిపడా స్థలమే ఉండదనే బాధ చాలామందిది. ఏం ఫరవాలేదు. వీటిని సాగు చేయడానికి పెద్ద పేరడే అక్కర్లేదు. వెడల్పు తొట్టెల్లోనే నాటేయొచ్చు. బాల్కనీ గ్రిల్కి తీగల్నీ అల్లించేయొచ్చు. మీ బాల్కనీలోకి ఎండ రాకపోయినా ఏ పర్వాలేదు. ఎందుకంటే.. అన్ని రకాలకూ నేరుగా తగిలే ఎండే అవసరం లేదు. పాక్షికంగా నీడున్నా సరిపోతుంది. పాలకూర, మెంతికూర, పుదీన, కొత్తిమీర, గోంగూర, తోట కూర, బచ్చలికూర... తగినంత కాంతి ఉంటే చాలు మొలకెత్తుతాయి. మూడో మూడొంతుల ఎర్రమట్టి, ఒకవంతు వర్మీ కంపోస్ట్ కలిపి కుండీల్లో నింపాలి. తరవాత రాత్రంతా నాననిచ్చిన ఈ విత్తనాలను వరుసగా నాటుకుంటే సరి. అయితే, అదనపు నీళ్ల నిలబడితే... ఆకుకూరలు త్వరగా కుళ్లిపోతాయి. అలాకాకుండా బయటకి పోయేందుకు తొట్టెకు చిన్న చిన్న రంధ్రాలు చేయాలి. కూరగాయలకూ మట్టిని ఇదే తరహాలో ఎంచుకోవాలి. అయితే, మొక్క నిలబడేందుకు అందులో మాస్ స్టిక్ లేదా ఒక కర్రను ఏర్పాటు చేయాలి. టొమాటోలు, పచ్చిమిర్చి, క్యాప్సికం, దోసకాయలు, ముల్లంగి, వంగ, బెండ... వంటివీ కుండీల్లో సులువుగా పెరుగుతాయి. మట్టిలో వేప పిండి కలిపితే శిలీంధ్రాలు, పురుగులు ఆశించవు. 2025 రోజుల్లో ఆకుకూరలు తెంచుకోవచ్చు. ఆకులను మాత్రమే కత్తిరించి వెంటనే ద్రవరూపాన్ని మొక్కకి అందిస్తే మరో వారంలో తెంచుకునేందుకు ఆకులు ఎదుగుతాయి. కుండీల్లోని మట్టి పై పొర పొడిబారితే నీళ్ల పోయాలి. తడి ఎక్కువైతే ఫంగల్ ఇన్ఫెక్షన్లు దాడిచేస్తాయన్న సంగతి మరిచిపోవద్దు. గొంగళి పురుగులు, తెల్లదోమ వంటి చీడపీడలు మొక్కకు సోకుతాయి. ఇలాంటప్పుడు లీటరు నీటిలో రెండు చెంచాల వేపనూనె కలిపి పిచికారీ చేయాలి.



# సచ్చరిత్ర పారాయణ ఫలం

## ఆధ్యాత్మికం



షిరిడీ ప్రవేశమే సర్వ దుఃఖ పరిహారాము అంటుంది ఏకాదశ సూత్రములలో మొదటిది. అమర్‌నాథ్ బరేరియా సాయిబాబా భక్తుడనని తెలుపుకోవటానికి కూడ అంగీకరించడు. సాయి దివ్యత్వాన్ని గ్రహించేది. అమర్‌నాథ్ బరేలియా లోగడ షరిడీ యాత్ర చేసాడు. కేవలం అవన్నీ యాంత్రికంగానే అయినట్టు లెక్క. జూన్ 13, 1985లో ఆయన కష్ట నష్టములను అనుభవించాడు. అప్పుడు షిరిడీ చేరాడు. సాయిదర్శనం చేసుకున్నాడు. సమయం చాలా ఉన్నది. లైబ్రరీకి వెళ్ళాడు. అకనకడ ఒంక దక్షిణ భారత దేశస్థుడు రచించిన ఆంగ్ల సాయి సచ్చరిత్రను చదివాడు. కష్ట సాగరానుననండి బయటపడవేసేది శ్రీ సాయి సచ్చరినరత పారాయణ అని చదివాడు. అది ఆరం రోజులపాటుచేయాలని ఉన్నది. ఆ పారాయణ గ్రంథం కొందామని బజారుకు వెళ్ళాడు. హిందీ ప్రతి తక్కువ ధరలో ఉన్నది. ఆ సాయినాథుని సచ్చరిత్రను ఆర్తితో మూడంటే మూడు రోజులలో పారాయణ చేసాడు. ఏడు రోజులపాటు షిరిడీలో ఉండటానికి తన వద్ద అంత ధనము కూడా లేదు. మూడే మూడు రోజులలో పారాయణను సాయి బాబా చేయించుకున్నది. తనవద్ద ఉన్న డబ్బుతో ధునిమాతకు నారికేళము సమర్పించి, పటిక బెల్లం సాయికినివేదించి, తన ఊరికి బయలుదేరాడు. మనసు తేలికపడ్డది. సమస్యలు తీరకుండా అంత ప్రశాంతత ఎలా కలిగిందా అని ఆశ్చర్యపోయాడు. ఇది సాయి సచ్చరిత్ర పారాయణ మహిమ అని గ్రహించాడు. ఇక 18 తేదీన ఇంటికి రాగానే అమెరికా నుండి వచ్చిన తన మిత్రుడు తన ఇంటికి వచ్చి, తాను లేకుండ , ఫలానా హోటల్‌లో కలవమని చెప్పి వెళ్ళిపోయాడు. వెంటనే ఆ మిత్రుడుండే హోటల్‌కు వెళ్లాడు అమర్‌నాథ్. అతను అమర్‌నాథ్ కష్టాలను తెలుసుకొని బాధపడ్డాడు. అమర్‌నాథ్‌కు ఒక ఉద్యోగము చూపాడు. అప్పటి వరకు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న అమర్‌నాథ్ వెంటనే ఉద్యోగంలో చేరాడు. కుటుంబం అంతా సుఖంగా జీవించసాగారు. అదంతా సాయి సచ్చరిత పారాయణ ప్రభావముగా గుర్తించాడు అమర్‌నాథ్.



**- యం.పి.సాయినాథ్**



## టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్ 20 నుండి కోహ్లీ ఔట్

**ఢిల్లీ:** ఐసీసీఐ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-20 నుండి స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ నిష్క్రమించాడు. ఇప్పటి వరకూ ఉన్న ర్యాంకింగ్స్‌లో తాజాగా విడుదల చేసిన జాబితాలో 8 స్థానాలకు దిగజారిన అతడు ప్రస్తుతం 22వ స్థానానికి పరిమితమయ్యాడు. ఇదే సమయంలో టాప్-10లోకి టీమిండియా మరో స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ దూసుకొచ్చాడు. గతంలో ఉన్నవాటి కంటే 5 స్థానాలు ఎగబాకి 6వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 2 స్థానాలు దిగజారి 26వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ మాత్రం ఒక స్థానం కోల్పోయి 4వ పొజిషన్‌లో ఉన్నాడు. యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ ఈ ర్యాంకింగ్స్‌లో 4 స్థానాలను మెరుగుపరచుకుని 16వ పొజిషన్‌కు చేరుకున్నాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ ప్లేయర్లు టాప్-10 పొజిషన్‌లో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం దిగజారి 5వ స్థానానికి పడిపోగా, రవీంద్ర జడేజా 2 స్థానాలు మెరుగుపరచుకుని 6వ స్థానంలోను, జస్‌ప్రీత్ బుమ్రా 3వ స్థానంలో కొనసాగుతున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ మాత్రం 7 స్థానాలు మెరుగుపరచుకుని 46వ స్థానానికి చేరుకున్నాడు.



ఆట

## వరల్డ్ టైటిల్ మన్‌దీప్ కైవసం

**ఢిల్లీ:** భారత్ ప్రొఫెషనల్ బాక్సర్ మన్‌దీప్ జాంగ్రా అంతర్జాతీయ బాక్సింగ్ వేదికపై అపూర్వ విజయం సాధించాడు. ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య (డబ్ల్యూయబీఎఫ్) సూపర్ ఫెదర్ వెయిట్‌లో మన్‌దీప్ ప్రపంచ ఛాంపియన్‌గా ఆవిర్భవించాడు. కేమన్ ఐలాండ్స్‌లో జరిగిన ఈ ఈవెంట్ టైటిల్ పోరులో బ్రిటన్ బాక్సర్ కొనొర్ మెకింటోష్‌ను మన్‌దీప్ కంగుతినిపించాడు. 31 ఏళ్ల ఈ హరియాణా స్టార్ పంచ్ పవర్ ముందు బ్రిటన్ ప్రత్యర్థి నిలువలేకపోయాడు. ఆరంభ రౌండ్ నుండి ప్రత్యర్థిపై ముష్టిఘాతాలు కురిపించిన భారత్ బాక్సర్ మొత్తం 10 రౌండ్ల పాటు మెకింటోష్‌కు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగాడు. రౌండ్ రౌండ్‌కు తన పంచ్‌కు పదును పెరిగిపోవడంతో ప్రత్యర్థికి ఎటూ పాలుపోలేదు. అమెచ్యూర్ సర్క్యూట్స్‌లో 12 సార్లు రింగ్‌లోకి దిగితే కేవలం ఒకే ఒక్కసారి ఓడిన మన్‌దీప్ 11 సార్లు ఘన విజయం సాధించాడు. కాగా 2014 గ్లాస్కో కామన్వెల్త్ క్రీడల్లో జాంగ్రా రజత పతకం గెలిచాడు. మాజీ ఒలిపింక్ రజత పతక విజేత రాయ్ జోన్స్ జూనియర్ మన్‌దీప్‌ను ఛాంపియన్‌గా మలిచాడు.

# గంభీర్ X రోహిత్

## కోచ్, కెప్టెన్ మధ్య వార్

## భిన్నాభిప్రాయాలతో ఓటమి పరంపర

### రెండుగా చీలిన టీమిండియా



**ఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కెప్టెన్ రోహిత్ శర్మకు మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇద్దరూ వేర్వేరే అభిప్రాయాలతో ముందుకు వెళ్లడంతో దాని ప్రభావం జట్టుపై తీవ్రంగా చూపుతోంది. ఫలితంగా టీమిం డి యాలోని ఆటగాళ్లు రెండు వర్గాలుగా చీలిపోయినట్లు చర్చ జరుగుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు ఈ విధమైన పరిణామాలు చోటు చేసుకోవడంతో దాని ప్రభావం జట్టుపై చూపే ఛాన్స్ ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కు చేరాలంటే భారత్ జట్టు ఆస్ట్రేలియాను తప్పని సరి పరిస్థితుల్లో 4 మ్యాచ్‌ల్లో ఓడించాల్సి ఉంటుంది. ఇందు కోసం టీమిండియా కోచ్, కెప్టెన్‌లు ఒకే మాటపై ఉండటం అత్యంత ముఖ్యం. బలమైన జట్టుగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాను, పైగా తన స్వదేశంలో జరిగే మ్యాచ్‌లోను టీమిండియా ఓడించడం అంత సులభం కాదు. ఆస్ట్రేలియాను ఓడించడం భారత్ జట్టుకు కఠిన పరీక్షేఅవుతుంది. ప్రతీ పరుగులోనూ, షాట్‌లోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే గంభీర్, రోహిత్‌ల మధ్య ఏర్పడిన మనస్పర్థలు జట్టును గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఘోర పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ఓటమి తర్వాత ఇప్పుడు భారత్ జట్టుపై అనేక ప్రశ్నలు తలెత్తు తున్నాయి. జట్టు ఎంపిక నుండి కోచ్, కెప్టెన్ల వ్యూహం వరకూ లోపాలు చోటుచేసుకుంటున్నాయి.ఇప్పుడు ఈ ఓటమికి సంబంధిం చి ఓ నివేదికలో కొత్త వాదన వినిపిస్తోంది. దీని ప్రకారం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతం గంభీర్ మధ్య చెడినట్లు తెలుస్తోంది. వీరి అభిప్రాయాల్లో చాలా తేడా ఉంది. రోహిత్ శర్మ ఏదో భిన్నంగా ఆలోచిస్తాడు. గంభీర్ వేరే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు ప్లేయర్ల మధ్య చర్చ జరుగుతోంది. వాస్తవానికి గంభీర్ కోచ్ అయినప్పటి నుండి భారత్ జట్టు ఎన్నో ఘోర పరాజయాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత్ జట్టు పరాజయం పాలైంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌పై ఘోర పరాజయాన్ని చవిచూసింది. స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో తొలిసారిగా 3-0 తేడాతో టీమిండియా వైట్‌వాష్ అయింది. గంభీర్ కోచింగ్‌లో టీమిండియా ఎన్నో అవమానకరమైన పరాజయాలను ఎదుర్కోవాల్సిన వస్తోందనే అభిప్రాయం జట్టు సభ్యుల్లో సైతం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్ జట్టు ఆస్ట్రేలియాతో తదుపరి టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ సిరీస్‌కు ముందు తెరపైకి గంభీర్, రోహిత్‌ల మధ్య విబేధాలు బయటపడటం విశేషం. రోహిత్, గంభీర్ హోమ్ టెస్టు మ్యాచ్‌లకు వివిధ రకాల పిచ్‌లను కోరుకుంటున్నారు. గంభీర్ ర్యాంక్ టర్నర్ పిచ్ కావాలని అంటున్నాడు. ఇది కాకుండా జట్టు ఎంపిక విషయంలో కూడా భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. డిఫెన్సివ్‌గా ఆడాలని గంభీర్. అటాకింగ్ క్రికెట్ ఆడాలని రోహిత్ వేర్వేరు ఆలోచనలతో ఉన్నారు. రావడంతో దాని ప్రభావం జట్టుపై చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.





## మహిళల వన్డే ర్యాంకుల్లో..

# టాప్ 10లోకి హర్మన్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా ప్లేయర్లు అదరగొట్టారు. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ టాప్ 10లోకి దూసుకెళ్లింది. ఈ మేరకు ఐసీసీ మహిళల వన్డే ర్యాంకులను విడుదల చేసింది. భారత్ క్రికెటర్లతో పాటు, న్యూజిలాండ్ ప్లేయర్లు తమ స్థానాలు, పాయింట్లను మెరుగుపర్చుకున్నారు. టీమిండియా కెప్టెన్ హర్మన్ 654 పాయింట్లతో మూడు స్థానాలు ఎగబాకి పాయింట్ల పట్టికలో 9వ ర్యాంక్‌కు దూసుకెళ్లింది. న్యూజిలాండ్‌పై వన్డే శతకం బాదిన స్మృతి మంధాన ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం మంధాన 728 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. గతంలో పోలిస్తే 703 పాయింట్ల నుండి 728 పాయింట్క్లు చేరింది. దీంతో టాప్-3 ర్యాంకుకు చేరువగా వచ్చింది. లారా వాల్వార్డ్ట్ 756 పాయింట్లు, నాట్ స్కివెర్ బ్రంట్ 760 పాయింట్లు, చమరి ఆటపట్టు 733 పాయింట్లుతో మూడు స్థానాల్లోన నిలిచారు. ఆల్ రౌండర్ దీప్తి శర్మ 538 పాయింట్లతో భారత్ తరపున టాప్-20లో నిలిచిన మూడో ప్లేయర్ కావడం విశేషం. ప్రస్తుతం ఆమె ఒక ర్యాంక్‌ను మెరుగు పర్చుకుని 19వ ప్లేస్‌లో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో దీప్తి శర్మ 2వ ర్యాంక్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం 703 పాయింట్లు సాధించినా ర్యాంక్ విషయంలో మాత్రం మార్పు లేదు. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ 770 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. భారత్ యువ బౌలర్ ప్రియా మిశ్ర ఏకంగా 77 స్థానాలను మెరుగుపర్చుకోవడం విశేషం. ఫలితంగా మొదటి సారి టాప్-100 ర్యాంకుల్లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 271 పాయింట్లతో 83వ స్థానాన్ని దక్కించుకుంది. రేణుకా సింగ్ 424 పాయింట్లతో నాలుగు స్థానాలకు ఎగబాకి 32వ ర్యాంకు చేరింది. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ ఒక్క ప్లేయరే భారత్ నుండి టాప్-10లో నిలిచింది. దీప్తి 378 పాయింట్లతో 4వ స్థానంలో కొనసాగుతోంది. ఈ విభాగంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ మరిజ్నె కాప్ 404 పాయింట్లతో మొదటి స్థానాంలో ఉంది. అలాగే ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్‌లో 25 పాయింట్లతో భారత్ 3వ స్థానంలో నిలిచింది. 21 పాయింట్ల నుండి 20 పాయింట్లకు పడిపోయిన న్యూజిలాండ్ 6వ స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ 28 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాయి.

## మలేసియాతో పోరుకు.. భారత్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

**ఢిల్లీ:** మలేషియా జట్టుతో హైదరాబాద్ వేదికగా జరిగే ఫిఫా ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ టోర్నమెంట్ కోసం అచల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) జట్టును ప్రకటించింది. 26 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 18వ తేదీన మలేషియాతో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. గత జనవరి నుండి మోకాలి గాయంతో బాధపడుతున్న డిఫెండర్ సందేశ్ జింగాన్ తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నాడు.

ఈ భారత్ ఫుట్‌బాల్ జట్టులో గోల్ కీపర్లుగా అమ్రీందర్ సింగ్, గురుప్రీత్ సింగ్ సంధు, విశాల్ కైత్, డిఫెండర్లుగా ఆకాశ్ సంగ్వాన్, అన్వర్ అలీ, ఆశిష్ రాయ్, చింగ్లెన్సనా సింగ్ కోన్షమ్, హ్మింగ్థన్మానియా రాల్టే, మెహతాబ్ సింగ్, రాహుల్ భేకే, రోషన్ సింగ్ నౌరెమ్, సందేశ్ జింగాన్, మిడ్‌ఫీల్డర్లుగా అనిరుధ్ థాపా, బ్రాండన్ ఫెర్నాండెజ్, జీక్సన్ సింగ్ తౌనోజామ్, జతిన్ ఎంఎస్, లాలెంగ్మానియా రాల్టే, లిస్టన్ కొలాకో, సురేష్ సింగ్ వాంగ్జామ్, విబిన్ మోహనన్, ఫార్వర్డ్‌లుగా ఎడ్మండ్ లాల్రిండికా, ఇర్ఫాన్ యాదవ్, ఫరూఖ్ చౌదరి, లాలియన్ జులా చాంగ్టే, మన్వీర్ సింగ్, విక్రమ్ పర్తాప్ సింగ్ ఉన్నారు.



## మహిళల గ్రాండ్‌లో హంపి ఓటమి

**ఢిల్లీ:** ఫిడే మహిళల గ్రాండ్ ప్రీ రెండో అంచె ఆ రో రౌండ్లో భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఓటమి పాలైంది. కజికిస్థాన్‌లోని షైంకెంట్‌లో జరిగిన ఈ రౌండ్‌లో తెల్ల పావులతో బరిలోకి దిగిన హంపిని గ్రీస్‌కు చెందిన స్టావ్‌రౌలా సోలకిడా 41వ ఎత్తులో ఓటమిపాల్చేసింది. మరో భారత్ జీఎం దివ్యాదేశ్‌ముఖ్ తన గేమ్‌ను డ్రా చేసుకుంది. ఈ పోటీల్లో ఓటమి లేకుండా దూసుకెళుతున్న రష్యా జీఎం అలెక్సాండ్రా గోరియాచ్కినా ఆరో రౌండ్లో జర్మనీకి చెందిన ఎలిజబెత్‌పై నెగ్గి మొత్తం 5 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతోంది.

# స్టాక్ సూచీలకు అమెరికా ఎన్నికల జోష్

వాణిజ్యం

**ముంబై, నవంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం దాదాపు ఖరారైన వేళ, అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ 24,500 పాయింట్లకు కాస్త దూరంలో నిలిచింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులోనే రూ.8 లక్షల కోట్లు పెరిగి రూ.452 లక్షల కోట్లకు పెరిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ పైచేయి సాధించడంతో ముఖ్యంగా ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.



ఇన్ఫోసిస్, టిసిఎస్, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ఐటి సూచి దాదాపు 4శాతం మేర లాభపడింది. మరోవైపు ట్రంప్ వస్తే చైనాపై సుంకాల మోత మోగుతుందన్న కారణంలో హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. చివరికిసెన్సెక్స్ 901.50 పాయింట్లు పెరిగి 80,378.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 270.75 పాయింట్లు పెరిగి 24,484 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.30గా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## మార్కెట్‌కు స్కోడా 'కైలాక్'

**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశీయ విఫణిలో అత్యంత ప్రజాదరణ పొందిన చెక్ రిపబ్లిక్ కార్ల తయారీ సంస్థ స్కోడా మరో కాంపాక్ట్ ఎస్‌యువిని కైలాక్ పేరుతో లాంచ్ చేసింది. ప్రత్యేకంగా భారతీయ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.7.89 లక్షలతో ప్రారంభమవుతుంది. ఈ కారు కోసం 2024 డిసెంబర్ 2 నుంచి బుకింగ్స్ స్వీకరించబడం ప్రారంభమవుతుంది. ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఇతర స్కోడా కార్ల కంటే కైలాక్ కొంత భిన్నంగా ఉండడం చూడవచ్చు. 17 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ పొందిన ఈ ఎస్‌యువి డ్యూయల్ డిజిటల్ స్క్రీన్‌లు, పవర్డ్ సీట్, లెథెరెట్ అప్హోల్స్టరీ, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, యాంబియంట్ లైటింగ్, సిక్స్-స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ పొందుతుంది. స్కోడా కైలాక్ 1.0 లీటర్ టిఎస్ఐ పెట్రోల్ ఇంజిన్ పొందుతుంది. ఇది 114 బిహెచ్‌పి పవర్,




178 ఎన్ఎం టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ మాన్యువల్, లేదా ఆటోమాటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్స్ పొందుతుంది. ఈ కొత్త కారు మార్కెట్లో హ్యుండాయ్ వెన్యూ, కియా సోనెట్, మహీంద్రా ఎక్స్‌యువి 3 ఎక్స్ఒ, మారుతి ఫ్రాంక్స్, బ్రెజ్జా, టయోటా టైసర్ వంటి వాటిని ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుంది.

## పసిడిపై యుఎస్ ఎన్నికల ఎఫెక్ట్

**ముంబై, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోంది. ఈక్విటీ మార్కెట్ల నుంచి గోల్డ్, బాండ్స్, క్రిప్టో కరెన్సీల వరకు ఉంది. ప్రస్తుతం హోరాహోరీగా సాగుతున్న ఎన్నికల సమరంలో ట్రంప్ విజయానికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్న వేళ పసిడి ధరలు సైతం స్వల్ప పెరుగుదలను చూశాయి. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లు సైతం లాభాలతో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1000 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7365, ముంబైలో రూ.7365, దిల్లీలో రూ.7380, కోల్‌కత్తాలో రూ.7365, బెంగళూరులో రూ.7365, కేరళలో రూ.7365, వడోదరలో రూ.7370, అహ్మదాబాదులో రూ.7370, జైపూరులో రూ.7380, కోయంబత్తూరులో రూ.7365, మంగళూరులో రూ.7365, నాశిక్‌లో రూ.7368, మైసూరులో రూ.7365, అయోధ్యలో రూ.7380, బళ్లారిలో రూ.7365, గురుగ్రాములో రూ.7380, నోయిడాలో రూ.7380 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములతో పోల్చితే నేడు 1100 రూపాయల పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.8035, ముంబైలో రూ.8035, దిల్లీలో రూ.8050, కోల్‌కత్తాలో రూ.8035, బెంగళూరులో రూ.8035, కేరళలో రూ.8035, వడోదరలో రూ.8040, అహ్మదాబాదులో రూ.8040, జైపూరులో రూ.8050, కోయంబత్తూరులో రూ.8035, మంగళూరులో రూ.8035, నాశిక్ లో రూ.8038, మైసూరులో రూ.8035, అయోధ్యలో రూ.8050, బళ్లారిలో రూ.8035, గురుగ్రాములో రూ.8050, నోయిడాలో రూ.8050గా ఉన్నాయి. ఏపీతెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖలో గ్రాము ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద కొనసాగింది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి బుధవారం రూ.1,05,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.




## లక్ష కోట్ల కంపెనీగా 'వారీ ఎనర్జీస్'




**ముంబై, నవంబరు 6:** సోలార్ ప్యానెళ్ల తయారీ సంస్థ 'వారీ ఎనర్జీస్' షేర్లు సరికొత్త గరిష్టాలకు చేరింది. గతవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన షేర్లు బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో దూసుకెళ్తున్నాయి. దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయిన వారంలోనే 49శాతం షేర్లు రాణించాయి. దీంతో లక్ష కోట్ల కంపెనీగా వారీ ఎనర్జీస్ అవతరించింది. వారీ ఎనర్జీస్ పబ్లిక్ఇష్యూ (ఐపిఒ) అక్టోబర్ 28న దాదాపు 70శాతం ప్రీమియంతో లిస్టయింది. కంపెనీ ఇష్యూ ధర రూ.1,503 కాగా, బిఎస్ఇలో 69.66శాతం ప్రీమియంతో రూ.2,550 వద్ద నమోదైంది. ఎన్ఎస్ఇలోనూ 66.33శాతం లాభంతో రూ.2500 వద్ద నమోదైంది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 67,866 కోట్లకు చేరింది. మార్కెట్ లిస్టింగ్ తర్వాత నుంచి ఏడు ట్రేడింగ్ సెషన్లలో కంపెనీ షేర్లు వరుసగా పుంజుకుంది. దీంతో ఇప్పటి వరకు వారీ ఎనర్జీస్ షేర్లు 49.72శాతం లాభపడ్డాయి. బుధవారం మొత్తం 7.53 లక్షలషేర్లు చేతులు మారాయి. దీని విలువ రూ.271.59 కోట్లు. బిఎస్ఇలో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,03,779.62 కోట్లకు చేరింది.

## ట్రంప్ గెలుపు.. ఆన్‌సైట్ టెక్కీల పరిస్థితి ఏమిటి!

**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ ప్రభంజనం కొనసాగుతున్న వేళ.. భారతీయ ఐటీ పరిశ్రమ భవిష్యత్తు ఎలా ఉండనుందనే ప్రశ్నలు చాలా మందిలో ఉన్నాయి. దీనికి తోడు టెక్ జాబ్ కొట్టాలి అమెరికాలో గ్రీన్ కార్డ్ పట్టాలి అని ఆశల్లో ఉన్న భారతీయ ఐటీ నిపుణుల పరిస్థితిపై కూడా అనేక అనుమానాలు వినిపిస్తున్నాయి. ట్రంప్ గెలుపు దాదాపుగా ఫిక్స్ అయిన వేళ భారతీయ స్టాక్ మార్కెట్లలోని లిస్టెడ్ ఐటీ కంపెనీల షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఎగబడుతున్నారు. ట్రంప్ రాకతో అమెరికా ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకోవటం వల్ల చాలాకాలంగా మందగించిన ఐటీ పరిశ్రమ వ్యాపారం వేగంగా పెరుగుతుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఫలితాలపై మాట్లాడుతూ అమెరికాలో తిరిగి స్వర్ణయుగం తన పరిపాలనలో వస్తుందని చెప్పారు. మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్ అంటూ నినదించారు. అయితే ట్రంప్ ఎన్నికతో భారతీయ ఐటీ సంస్థలు భారీ ప్రభావాన్ని చూడనున్నాయని విశ్లేషకులు ఇప్పటికే వెల్లడించారు. హెచ్1బి వీసా పాలసీల నుండి అవుట్‌సోర్సింగ్ నిబంధనల వరకు భారతీయ టెక్ దిగ్గజాలను ప్రభావితం చేసే అనేక నిర్ణయాలను రానున్న రోజుల్లో కనిపించనున్నాయి. ప్రతిభావంతులైన వర్కర్లు, భారతీయ ఐటీ సంస్థలపై ఊహించిన స్థాయిలో ప్రభావం కనిపించకపోవచ్చని కొందరుభావిస్తున్నారు. వాస్తవానికి ట్రంప్ అమెరికన్లకు స్థానిక ఉద్యోగాలను అందిస్తారని చాలా మంది భావిస్తున్నారు. ఇప్పుడు అందరి చూపు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, ఐటీ వంటి రంగాల్లో పనిచేయటానికి వచ్చే విదేశీ వ్యక్తులకు అందించే హెచ్1బి వీసాలపైనే ఉంది. ఐటీ దిగ్గజాలైన టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్ సంస్థలు తమ అమెరికన్ క్లయింట్ల అయితే దీనిపై ఇటీవలి కాలంలో అధ్యక్ష



అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు భారతీయ ఐటీ నిపుణులపై ప్రభావం గురించి ఆందోళనలను రేకెత్తించాయి. నిపుణులు దీనిపై ఏమంటున్నారనే విషయాన్ని పరిశీలిస్తే.. ట్రంప్ గెలిచిన తర్వాత కూడా హెచ్1 బీ వీసాల విషయంలో పెద్దగా ఎలాంటి మార్పులు చేయకపోవచ్చని భావిస్తున్నట్లు యూఎస్ ఆధారిత కొట్చెన్‌లో ఎల్ఎల్పీ తెలిపింది.

## సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ చైర్మన్‌గా ఇండిగో కో-ఫౌండర్

**ముంబై, నవంబరు 6:** ఇండిగో కో-ఫౌండర్ 'రాకేష్ గంగ్వాల్' అమెరికాలోని ప్రధాన విమానాశ్రయాల్లో ఒకటైన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ చైర్మన్‌గా నియమితులయ్యారు. జులైలో బోర్డులో మెంబర్ షిప్‌గా చేసిన గంగ్వాల్, ఇటీవల 108 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలుచేశారు. కొత్త బోర్డుకమిటీ అధ్యక్షుల పేర్లతో పాటుగా గంగ్వాల్ స్వతంత్ర బోర్డు చైర్మన్‌గా వ్యవహరిస్తారని ప్రకటించింది. సౌత్‌వెస్ట్ ఎయిర్ లైన్స్ తిరిగి బలమైన ఆర్థిక పనితీరును మార్గ నిర్దేశం చేసేందుకు ప్రెసిడెంట్, సిఇఒ బాబ్ జోర్డాన్ సహకారం కూడా ఉంటుందని గంగ్వాల్ పేర్కొన్నారు. సెప్టెంబరు 30, అక్టోబరు ప్రారంభంలో గంగ్వాల్ 3.6 మిలియన్ షేర్లను సౌత్‌వెస్ట్‌లో కొనుగోలు చేశారు. ఒక్కో షేరుకు 29 డాలర్ల నుంచి 30 డాలర్ల మధ్యలో ఉన్నాయి. మొత్తం పెట్టుబడి 108 మిలియన్ డాలర్లు. గంగ్వాల్ వరల్డ్‌స్పాన్ టెక్నాలజీస్‌కు చైర్మన్ అండ్ సిఇఒగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి. 2022లో స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీని స్థాపించారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.